# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా


RNI-APTEL/2012/46499

GST No:-37ACDFM5465G1Z1





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 258 | ఆదివారం 14 -09 -2025 | పేజీలు : 12 | వెల-3


## ముందుకెలా..

పలు ప్రతిపాదనలు సీఎం దృష్టికి తీసుకెళ్లిన మంత్రి డాక్టర్ స్వామి

మరో మంత్రి గొట్టిపాటితోనూ విస్తృత చర్చ

చంద్రబాబు దృష్టికి విడిగా తీసుకెళ్లిన దామచర్ల

అసెంబ్లీ సమావేశాల సమయంలో మరోసారి సీఎంను కలిసే అవకాశం

ఆస్తులు, అప్పులపై నివేదికలు సిద్ధం చేస్తున్న అధికారులు

వివరాలు 2లో

## రేయింబవళ్లు.. రైతుల క్యూ!



యూరియా కోసం తప్పని తిప్పలు

ఆగ్రహంలో రోడ్డెక్కుతున్న అన్నదాతలు

ధర్నాలు, రాస్తారోకోలు, బైఠాయింపులు

వివరాలు 2లో

## 19న డీఎస్సీ నియామక పత్రాలు



సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేశ్ చేతుల మీదుగా..

2లో

వెలగపూడిలో సచివాలయం సమీపాన అభినందన సభ

ఉత్తరాంధ్రలోని 2,660 మంది అభ్యర్థుల కోసం 118 బస్సుల ఏర్పాటు

కార్యక్రమం ముగిసిన తర్వాత అభ్యర్థులకు పది రోజులపాటు శిక్షణ



# శాంతి భద్రతలకు ప్రాధాన్యం... పెట్టుబడులకు అదే కీలకం

వివరాలు 11లో

రాజకీయ ముసుగులో నేరాలను ఉపేక్షించకండి

వివేకా హత్య, సింగయ్య మృతి కేస్ స్టడీలుగా చూడండి

ఇన్వెస్టిగేషన్‌లో టెక్నాలజీతో బెస్ట్ రిజల్ట్

రియాక్ట్, రీచ్, రెస్పాండ్, రిజల్ట్ విధానం పాటించండి

ప్రజలతో ఫ్రెండ్లీగా... అసాంఘిక శక్తులు భయపడేలా పని చేయండి

సోషల్ మీడియా సైకోలను కట్టడి చేయండి...

జిల్లా ఎస్పీలతో సమావేశంలో సీఎం చంద్రబాబు దిశా నిర్దేశం

## కేటీఆర్‌పై 100 కోట్ల పరువు నష్టం దావా



2లో

ప్రభుత్వ ప్రతిష్ఠకు భంగం కలిగించేలా వ్యాఖ్యలు చేశారు

ఓయూ పీఎస్‌లో కాంగ్రెస్ నేత చనగాని ఫిర్యాదు

## ప్రైవేటీకరణపై ఉద్యమించాలి



విద్యా, వైద్య రంగాలను ప్రైవేటు సంస్థలకు అప్పజెప్పే ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కే రామక ృష్ణ పిలుపునిచ్చారు. గుంటూరు ఏసీ కళాశాలలో శనివారం జరిగిన ఏఐఎసఎఫ్ రాష్ట్రస్థాయి సదస్సులో ఆయన పాల్గొని ప్రసంగించారు.



## పవన్ కల్యాణ్ పై మరోసారి విరుచుకుపడ్డ రోజా

ఎన్డీయే ప్రభుత్వం ఒక్క హామీని కూడా అమలు చేయలేదన్న రోజా

సూపర్ సిక్స్ పథకాలు సూపర్ ఫ్లాప్ అయ్యాయని విమర్శ

పవన్ కల్యాణ్‌కు ఓటేసినందుకు ప్రజలు బాధపడుతున్నారని వ్యాఖ్య

మంత్రులు చూపిస్తున్న మెడికల్ కాలేజీల వీడియోలు నకిలీవన్న రోజా

ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు పెడుతున్నారని మండిపాటు

## తెల్లవారక ముందే పల్లె లేస్తోంది..

2లో



తెల్లవారకముందే పల్లెలేస్తోంది. రైతులందరిని తట్టి లేపుతోంది. వ్యవసాయ పనులకు పరుగులు తీయాల్సిన రైతులు ఎరువుల కోసం వ్యవసాయ సహకార పరపతి సంఘాలు, గ్రోమోర్ కేంద్రాలు, రైతు వేదికలు, ప్రైవేట్ ఎరువుల దుకాణాల ముందు బారులు తీరుతున్నారు. నిలబడే సత్తువలేక ఆధార్ కార్డులు, పాసుబుక్కులు, చెప్పులు, పాలడబ్బాలను వరుసలో పెడుతున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో యూరియా కోసం రైతులు పడుతున్న అవస్థలు కొనసాగుతూనే ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా యూరియా కొరత ఇబ్బందులు ఉన్నా జిల్లా రైతులకు




యూరియా కష్టాలు ఎక్కువగానే ఉన్నాయి. నిరంతరం వ్యవసాయ అధికారులు పర్యవేక్షిస్తున్నారు. స్వయంగా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా ఎరువుల విక్రయ కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి సక్రమంగా సరఫరా అయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. యూరియా కొరత ఎప్పుడు తీరుతుందో తెలియక రైతులు ఆందోళన చెందుతున్నారు.

## అయోధ్య, వారాణసీలకు ఆర్టీసీ ప్యాకేజీలు!

10లో



## ‘ఆపరేషన్ సిందూర్’లో మన ఆయుధాలే మనల్ని కాపాడాయి: నరేంద్ర మోదీ

ఉగ్రవాదాన్ని ప్రోత్సహించేవారికి మన సైన్యం గుణపాఠం చెప్పిందన్న ప్రధాని

దేశ రక్షణకు తయారీ రంగం చాలా ముఖ్యమన్న మోదీ



మూతపడనున్న ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాలలు

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకపోవడంతో..

భవనాల అద్దె, వేతనాలు చెల్లించలేకపోతున్నామంటున్న యాజమాన్యాలు

గతంలో 40 రోజులు సమ్మె నాడు మూడు రోజుల్లో చెల్లిస్తామని చెప్పిన ప్రభుత్వం

2లో




## 16 నుంచి కళాశాలలు బంద్

# ముందుకెలా..

చొరవ చూపి ఆరుమాసాలుగా వివిధ స్థాయిల్లో కదలించారు. ఒకవైపు సంబంధిత శాఖ ఉన్నతాధికారులు, జిల్లా కీలక అధికారులతో తరచూ ఈ అంశంపై మాట్లాడుతూ తగు నివేదికలు, సూచనలు ఇస్తున్నారు. ఆయన తాజాగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ద ృష్టికి పలు ప్రతిపాదనలు తీసుకెళ్లినట్లు సమాచారం. పాడిపరిశ్రమ, డెయిరీ నిర్వహణపై విశేష అవగాహన ఉన్న ఆయన తన ద ృష్టికి తెచ్చిన పలు ప్రతిపాదనలను సావదానంగా వింటూనే సాధ్యాసాధ్యాలపై పలు అనుమానాలను వ్యక్తం చేసినట్లు సమాచారం. మరోసారి వివరంగా మాట్లాడాలని ఆయన మంత్రి స్వామికి సూచించినట్లు తెలుస్తుండగా ఈ అంశాలపై ఉమ్మడి జిల్లాకు చెందిన ప్రస్తుత ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరిస్తున్న మరో మంత్రి గొట్టిపాటి రవికుమార్‌తో కూడా మంత్రి స్వామి చర్చించినట్లు సమాచారం.

**నివేదికల రూపకల్పన** ప్రధానంగా ఒంగోలు డెయిరీ ప్రాధాన్యత, సంస్థ ఏర్పాటు, అనంతరం ఆ సంస్థ అభివ ృద్ధి తీరు, ఉమ్మడి జిల్లాలో పాడిపరిశ్రమ అభివ ృద్ధి, రైతులకు డెయిరీ వల్ల జరిగిన మేలు, సుదీర్ఘకాలం టీడీపీ చేతిలో పాలకమండలి సాగడం తెలిసిందే. డెయిరీ అభివ ృద్ధికి పలు సందరాలేలో ఒకప్పుడు ఎన్టీఆర్ తర్వాత చంద్రబాబులు సీఎంలుగా సహకారం అందించారు. ఉద్దేశపూర్వకంగా వైసీపీ ప్రభుత్వం డెయిరీని ముంచేసింది. అటువంటి అంశాలతోపాటు ప్రస్తుత డెయిరీకి ఒంగోలుతోపాటు వివిధ ప్రాంతాల్లో ఉన్న భూములు, భవనాలు, మిషనరీ వంటి ఆస్తులు, వాటి విలువ, సంస్థకు ఉన్న అప్పులు తదితర అంశాలపై ఇప్పటికే జిల్లా, రాష్ట్ర అధికారులతో చర్చించి నివేదికల రూపకల్పనకు మంత్రి స్వామి ఆదేశించారు. అదేసమయంలో ఆ రంగంపై అవగాహన, అనుభవం ఉన్న వివిధ వర్గాల వారితోనూ కొంతకాలంగా మంత్రి స్వామి సంప్రదింపులు జరుపుతున్నారు. మరోవైపు ఆయన ఆదేశంతో గతనెలలో కొందరు అధికారులు అలాగే గతంలో డెయిరీ నిర్వహణలో భాగస్వాములైన కొందరు పాలకసంస్థల ప్రతినిధులతోనూ జేసీ గోపాలక ృష? సమీక్షలు చేశారు.

**అందరూ కలిసి ముందుకు** ప్రస్తుతం ఆ రంగంలో ఉన్న తీవ్రమైన పోటీలో డెయిరీ ఏ మేరకు సంత ృప్తికరంగా నడపగలం, అందుకు ఉన్న ప్రతికూల, సానుకూల పరిస్థితులు ఏమిటి అనే అనుమానాలను సీఎం వ్యక్తం చేస్తూ మరోసారి మాట్లాడదామని చెప్పినట్లు సమాచారం. ఇదే అంశాలపై ఇరువురు మంత్రులు డాక్టర్ స్వామి, గొట్టిపాటి రవికుమార్ మధ్య చర్చ సాగగా అసెంబ్లీ సమావేశాల సమయంలో ఉమ్మడి జిల్లా ప్రజాప్రతినిధులందరూ చర్చించుకొని సీఎం ద ృష్టికి తీసుకెళ్లడం మంచిదన్న అభిప్రాయానికి వచ్చినట్లు తెలిసింది. ఇదిలా ఉండగా జిల్లా అధికారులు మాత్రం ప్రస్తుతం డెయిరీ ఆస్తులు, వాటి విలువ, భవనాలు, మిషనరీ స్థితిగతులు అలాగే సంస్థ అప్పులు తదితర అంశాలపై ద ృష్టిసారించారు. ఆయా అంశాలపై నివేదికలు సిద్ధం చేస్తున్నారు.

**మూడు ప్రతిపాదనలు చర్చకు....** పూర్వ కలెక్టర్ తమీమ్ అన్సారియా రెండుసార్లు కలెక్టర్ల సమావేశాల సందర్భంగా కూడా డెయిరీ అంశాన్ని సీఎం ద ృష్టికి తీసుకెళ్లి పునరుద్ధరణకు పలు చర్యలను వివరించారు. తాజాగా పదిరోజుల క్రితం ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ కూడా పలు అంశాలపై సీఎంను కలిసిన సందర్భంగా డెయిరీ అంశాన్ని ప్రత్యేకంగా ఆయన ద ృష్టికి తీసుకెళ్లారు. ఇలా పలు సందరాలేలో చర్చలు సందర్భంగా డెయిరీ పునరుద్ధరణకు సంబంధించి మూడు ప్రధాన ప్రతిపాదనలు చర్చకు వచ్చాయి. అందులో పూర్తిగా ప్రభుత్వపరంగా నిధులు ఇచ్చి అటు అధికారులు, ఇటు కొందరు పాలసంఘం ప్రతినిధులతో కమిటీ ద్వారా నిర్వహణ ఒక అంశం కాగా నిర్వహణ బాధ్యతను కొంతకాలం పీపీపీ విధానంలో ముందుకు వచ్చే ప్రైవేటు సంస్థలకు అప్పగించడం మరొక అంశంగా ఉంది. ఇక గతంలో నేషనల్ డెయిరీ డెవల్‌పమెంట్(ఎన్‌డీడీబీ)తో ఒప్పందం చేసుకొని అభివ ృద్ధి చేయడం మూడో అంశంగా ప్రతిపాదనలు వచ్చాయి. అందులో ఎన్‌డీడీబీతో కలిసి నిర్వహించడం మంచిదన్న అభిప్రాయం ఎక్కువమంది నుంచి వినిపిస్తుంది. ఇదే విషయాన్ని మంత్రి స్వామి సీఎం ముందు ఉంచినట్లు సమాచారం.

# తెల్లవారక ముందే పల్లె లేస్తోంది..

**నిరసనలు.. ఆందోళనలు.. వాగ్వాదాలు..** యూరియా కోసం పడిగాపులు పడుతున్న రైతులు నిరసనలు, ఆందోళనకు దిగుతున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు, గ్రోమోర్ కేంద్రాల వద్ద ఎరువుల కోసం బారులు తీరుతున్న రైతులు సహనం నశించి రాస్తారోకోలు, ధర్నాలు, నిరసనలకు దిగుతున్నారు. సిబ్బందితో వాగ్వాదం పెట్టుకుంటున్న సందరాలు ఉన్నాయి. దీంతో ఎరువులు పోలీస్ బందోబస్తు మధ్య పంపిణీ చేయాల్సిన పరిస్థితి నెలకొంది. ఎరువులు వస్తున్నాయని తెలియడంతోనే రైతులు తెల్లవారుజాము నుంచే క్యూలు కడుతున్నారు. పొద్దంతా యూరియా కోసం క్యూలు కట్టిన ఒక బస్తా మాత్రమే దొరుకుతోంది. దానికి కూడా గ్యారెంటీ లేని పరిస్థితిలో రైతులు ఆందోళన చేస్తున్నారు. శనివారం జిట్లాలోని చందుర్తి మండలం మూడపల్లిలో అధికారులతో రైతులు వాగ్వాదానికి దిగారు. మండల కేంద్రంలో టోకెన్ల కోసం రైతులు బారులు తీరి ఇబ్బందులు పడ్డారు. గంభీరావుపేట మండల కేంద్రంలో రైతులు ఒక్క బస్తా యూరియా కోసం ఉదయం నుంచి సాయంత్రం వరకు ఇబ్బంది పడడం కనిపించింది. తంగళ్ళపల్లి మండలం జిల్లెళ్ల వద్ద సింగిల్ విండో, గ్రోమోర్ కేంద్రాల వద్ద టోకెన్ల కోసం తెల్లవారుజాము మూడు గంటల నుంచి రైతులు క్యూ కట్టారు. ఇల్లంతకుంటలో ప్రైవేటు డీలర్లు యూరియా బస్తాలు కావాలంటే సేంద్రియ ఎరువులు కొనాలని రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ముస్తాబాద్‌లో గ్రోమోర్ కేంద్రం వద్ద రైతులు బారులు తీరారు. కోనరావుపేట, వీర్నపల్లి, ఎల్లారెడ్డిపేట మండలాల్లోనూ ఇదే పరిస్థితి ఉంది. జిల్లాలో యూరియా కోసం రైతులు ఆందోళన పడుతున్న తీరు రోజురోజుకు పెరుగుతుండటంతో వ్యవసాయ శాఖ టోకెన్ల విధానం అమలుచేస్తున్నా యూరియా సరఫరా లేకపోవడంతో ఇబ్బందికరంగానే ఉంది.

**ఇప్పటివరకు 16,897 మెట్రిక్ టన్నులు సరఫరా** రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఖరీఫ్ సీజన్ సంబంధించి వ్యవసాయశాఖ యాక్షన్ ప్లాన్ ప్రకారం యూరియా 25370 మెట్రిక్ టన్ను అవసరం అవుతుందని అంచనా వేశారు. కానీ జిల్లాకు ఇప్పటివరకు 16897 మెట్రిక్ యూరియా సరఫరా చేశారు. ప్రస్తుతం సాగు పనులు పూర్తి కావడంతో 21 వేల టన్నుల యూరియా వస్తే రైతులకు సరిపోతుందని చెబుతున్నారు.

**పంటలకు శ్వాస.. రైతుల ప్రయాస..** వానాకాలం సీజన్‌లో రైతులకు యూరియా కొరత కన్నీళ్లను తెప్పిస్తోంది. పంటకాలం అదను దాటిపోతుందని ఆందోళన చెబుతున్నారు. ఎన్నో ఆశలతో సాగు చేసుకున్న పంట యూరియా లేక దెబ్బతింటుందని ఆవేదన చెందుతున్నారు. ఒకవైపు కురుస్తున్న వర్షాల వల్ల కలుపు, చీడపీడల సమస్యలతో పత్తి రైతులు ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు వరి ఎదుగుదల లోపిస్తోందని ఆందోళన చెందుతున్నారు. కీలకమైన దశలో యూరియా లేక రైతులు అవస్థలు పడుతున్నారు. జిల్లాలో 241227 ఎకరాల్లో వివిధ పంటలు చేశారు. ఇందులో వరిసాగు 185420 ఎకరాలు, పత్తి 46385 ఎకరాలు, మొక్కజొన్న 3758 ఎకరాలు, కందులు 668 ఎకరాలు, పెసర 30 ఎకరాలు, పచ్చి రొట్టె 4500 ఎకరాల్లో సాగు చేశారు.

# 16 నుంచి కళాశాలలు బంద్

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాలల యాజమాన్యాలు ఈ నెల 16 నుంచి బంద్ నిర్వహించనున్నాయి. గతంలో 40 రోజులు సమ్మె నిర్వహించగా, ప్రభుత్వం మూడు రోజుల్లో బకాయిలు చెల్లిస్తామని నాడు హామీ ఇచ్చింది. ఈ హామీ నెరవేరకపోవడంతో మళ్లీ బంద్ పాటించాలని యాజమాన్యాలు నిర?యించాయి.పట్టభద్రులైన నిరుద్యోగులు కొందరు పలువురు విద్యార్థులకు విద్య అందించడంతోపాటు స్వయం ఉపాధి, మరికొందరికి ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో ఉమ్మడి జిల్లాలో ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాలలు ఏర్పాటుచేశారు. విద్యార్థులు ఇచ్చే ఫీజులపై ఆధారపడి ఇవి నడిచేవి. అయితే దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని ప్రవేశపెట్టడంతో నాటి నుంచి ప్రైవేట్ కళాశాలలు విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై ఆధారపడి నడుస్తున్నాయి. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక ఏడాది, ప్రస్తుత కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటి వరకు ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయలేదు. దీంతో ప్రైవేటు డిగ్రీ, పీజీ కళాశాలల యాజమాన్యాలు ఆందోళన బాటపట్టాయి. ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వందే కళాశాలలు నడపలేమంటూ ఈ నెల 16 నుంచి నిరవధిక బంద్‌కు వెళ్లనున్నట్టు ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాలక ృషా?రెడ్డికి ఇటీవల కళాశాలల యాజమాన్యాలు సమ్మె నోటీసు అందజేశాయి.ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 62 ప్రైవేట్ డిగ్రీ, 15 పీజీ కళాశాలలు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మహాత్మాగాంధీ యూనివర్సిటీ పరిధిలో 62 ప్రైవేట్ డిగ్రీ కళాశాలలు, 15 ప్రైవేట్ పీజీ కళాశాలలు ఉన్నాయి. ప్రైవేట్ డిగ్రీ కళాశాలల్లో సుమారు 16వేల మం ది విద్యార్థులు, పీజీ కళాశాలల్లో సుమారు 2వేల మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. అందులో అత్యధిక భాగం నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యార్థులే ఉన్నారు.

**మూడేళ్లుగా బకాయిలు** ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాలలకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక ఏడాది, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్లు ఫీజు రీయింబర్స్‌మెంట్, విద్యార్థుల ఉపకార వేతనాలు విడుదల చేయలే దు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ప్రైవేట్ కశాశాలలకు 2022–23, 2023–24, 2024–25 విద్యా సం వత్సరాలకు సంబంధించి ఫీజు రీయింబర్స్‌మెం ట్ రూ.250కోట్ల మేర బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయి. అందులో టోకెన్ ఇచ్చిన మొత్తం రూ.100కోట్లు ఉండగా, బిల్లు చేయని మొత్తం రూ.150కోట్లు పెండింగ్‌లో ఉన్నాయి.

**కళాశాలల నిర్వహణకు డబ్బు లేక** ప్రైవేటు డిగ్రీ, పీజీ కళాశాలలు ఎక్కువగా అద్దె భవనాల్లో నడుస్తున్నాయి. ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేస్తున్నందున విద్యార్థుల నుంచి ఫీజు వసూలు చేయకూడదు. అయితే ప్రభుత్వం మూడేళ్లుగా ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించకపోవడంతో భవనాల అద్దె, సిబ్బంది వేతనాలు చెల్లించలేకపోతున్నామని కళాశాలల యజమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే అప్పు చేసి కొంత కాలం అద్దె, సిబ్బంది వేతనాలు చెల్లించామని, ఇక అప్పు కూడా దొరికే పరిస్థితి లేదంటున్నారు. గత ఏప్రిల్, మే మాసాల్లో పరీక్షలు బహిష్కరించి 40 రోజులు సమ్మె నిర్వహించగా, ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలక ృషా?రెడ్డి యాజమాన్యాలను సీఎం రేవంత్‌రెడ్డి సలహాదారు వద్దకు తీసుకెళ్లారు. ప్రభుత్వం మూడు రోజుల్లో కొంత బకాయి చెల్లిస్తుందని ఆయన హామీ ఇవ్వగా, అది నేటికీ అమలుకాలేదు. పరీక్షలు నిర్వహించకుంటే విద్యార్థుల భవిష్యత్ అంధకారమవుతుందనే మానవతా ద ృక్పథంతో నాడు సమ్మె విరమిస్తే, నేటికీ ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించకుంటే ఎలా అని యాజమాన్యాలు ప్రశ్నిస్తున్నాయి. వెంటనే ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయాలని, లేదంటే ఈ నెల 16 నుంచి కళాశాలలు మూసి నిరవధిక బంద్ పాటిస్తామన్నారు. దీంతో ఈ విద్యా సంవత్సరంలో ఇబ్బందులు ఎదురవుతాయని విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు.


**వెంటనే నిధులు విడుదల చేయాలి : చొగోని సత్యంగౌడ్, ప్రైవేట్ కళాశాలల యాజమాన్య సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు, నల్లగొండ** ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయాలని ఏప్రిల్, మే మాసాల్లో 40 రోజులు సమ్మె చేశాం. మూడు రోజుల్లో కొంత బకాయి చెల్లిస్తామని హామీ ఇచ్చి అమలు చేయలేదు. ఇప్పటికే పలుమార్లు డిప్యూటీ సీఎంతో పాటు పలువురు మంత్రులను కలిసి వినతిపత్రాలు అందజేశాం. ఉన్నత విద్యాశాఖ అధికారులను కలిశాం. అయినా ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయడం లేదు. భవనాలకు అద్దె, సిబ్బందికి వేతనాలు ఇవ్వలేకపోతున్నాం. గత్యంతరం లే ని పరిస్థితుల్లో ఈ నెల 16 నుంచి నిరవధిక బంద్‌కు వెళ్తున్నాం. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి నిధులు విడుదల చేసి కళాశాల యాజమాన్యాలకు, విద్యార్థులకు నష్టం జరగకుండా చూడాలి.

## ‘ఆపరేషన్ సిందూర్’లో మన ఆయుధాలే మనల్ని కాపాడాయి: నరేంద్ర మోదీ

దేశంలో తయారైన ఆయుధాలే ‘ఆపరేషన్ సిందూర్’ సమయంలో దేశాన్ని కాపాడాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. ఈ ఆపరేషన్‌లో భారత సైన్యం కనబరిచిన ధైర్యసాహసాలను, నైపుణ్యాన్ని ఆయన ప్రశంసించారు. శనివారం మిజోరం రాజధాని ఐజ్వాల్, మణిపూర్ రాజధాని ఇంఫాల్‌లో జరిగిన సభల్లో ప్రధాని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ‘ఆపరేషన్ సిందూర్’ ద్వారా మన సైనికులు ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే వారికి గట్టి గుణపాఠం చెప్పారని అన్నారు. ఈ ఆపరేషన్‌లో మన సైన్యం ప్రదర్శించిన శక్తిని, పరాక్రమాన్ని యావత్ ప్రపంచం చూసిందని తెలిపారు. “ఈ విజయంలో ‘మేడ్ ఇన్ ఇండియా’ ఆయుధాలు అత్యంత కీలక పాత్ర పోషించాయి. దేశ భద్రతకు మన ఆర్థిక వ్యవస్థ, తయారీ రంగం బలోపేతం కావడం చాలా ముఖ్యం” అని మోదీ వివరించారు. దేశం గర్వపడేలా మన సైనికులు పాకిస్థాన్ సైన్యంపై నిర?యాత్మక దెబ్బ తీశారని ఆయన పేర్కొన్నారు. ఇంఫాల్‌లోని చారిత్రక కాంగ్లా కోటలో జరిగిన సభలో ప్రధాని మాట్లాడుతూ, మణిపూర్‌కు చెందిన ఎందరో బిడ్డలు దేశ రక్షణలో భాగంగా సరిహద్దుల్లో సేవలు అందిస్తున్నారని కొనియాడారు. ‘ఆపరేషన్ సిందూర్’లో మణిపూర్ వీరుల పాత్ర ఎంతో గొప్పదని అన్నారు. ఈ ఆపరేషన్‌లో ప్రాణత్యాగం చేసిన అమర జవాన్ దీపక్ చింగ్‌ఖామ్ ధైర్యసాహసాలకు సెల్యూట్ చేస్తున్నట్లు తెలిపారు. దీపక్ చింగ్‌ఖామ్ త్యాగాన్ని దేశం ఎప్పటికీ గుర్తుంచుకుంటుందని మోదీ ఉద్ఘాటించారు. 7వ బెటాలియన్ కు చెందిన 25 ఏళ్ల దీపక్ చింగ్‌ఖామ్, జమ్ములోని ఆర్ఎస్ పురా సెక్టార్‌లో అంతర్జాతీయ సరిహద్దు వద్ద మే 10న జరిగిన కాల్పుల్లో తీవ్రంగా గాయపడి మరుసటి రోజు అసువులు బాసినట్లు ప్రభుత్వం గతంలో వెల్లడించింది. ఆయనతో పాటు మణిపూర్‌కే చెందిన స్క్వాడ్రన్ లీడర్ రిజ్వాన్ మాలిక్‌కు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ‘వీర్ చక్ర’ పురస్కారాన్ని ప్రకటించారు. ఈ ఇద్దరు వీరులకు మణిపూర్ ప్రభుత్వం రూ. 10 లక్షల చొప్పున బహుమతిని కూడా ప్రకటించింది.

## ప్రైవేటీకరణపై ఉద్యమించాలి

‘పీపీపీ విధానంలో రాష్ట్రంలో మెడికల్ కళాశాలలను ప్రైవేటుపరం చేయాలనే ప్రభుత్వ నిర?యాన్ని వ్యతిరేకిస్తున్నాం. ఈ విధానంతో పేద విద్యార్థులకు ఉన్నత విద్య దూరమవుతుంది’ అని రామక ృష? అన్నారు. ఏపీ విద్యా పరిరక్షణ కమిటీ నాయకుడు రమేశ్ పట్నాయక్ మాట్లాడుతూ... దేశవ్యాప్తంగా బీజేపీ, ఆర్ఎస్ఎస్ పాఠశాల నుంచి విశ్వవిద్యాలయాల వరకు విద్యను కాషాయీకరణ చేసే విధంగా అడుగులు వేస్తుందని అన్నారు. ప్రముఖ వైద్యుడు ఆలా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... ప్రభుత్వ మెడికల్ కళాశాలు ఏర్పడితే ప్రభుత్వ ఆస్పత్రులు కూడా వస్తాయని, పేదలకు ఉచిత వైద్యం అందుతుందని అన్నారు. ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యదర్శి శివారెడ్డి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం జీవో నంబరు 77 రద్దు చేసి ప్రైవేట్ పీజీ, ఎయిడెడ్ పీజీ కళాశాలల్లో సీట్లు పొందిన విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ వర్తింపచేయాలన్నారు. సమస్యలపై 19న రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ సమావేశానికి ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వలరాజు అధ్యక్షత వహించారు.



# రేయింబవళ్లు.. రైతుల క్యూ!

రాష్ట్ర వ్యాప్తంగా యూరియా కోసం రైతులకు అగచాట్లు తప్పడం లేదు. పంపిణీ కేంద్రాలు, దుకాణాల ముందు రేయింబవళ్లు బారులు తీరి పడిగాపులు కాస్తున్నారు. అయినా దొరక్కపోవడంతో ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహిస్తున్నారు. మహబూబ్‌నగర్ కోయిల్‌కొండలో రైతులు రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. నాగర్ కర్నూల్‌లో ప్రధాన రహదారిపై రైతులు రాస్తారోకో నిర్వహించడంతో రాకపోకలు నిలిచిపోయాయి. కామారెడ్డి జిల్లా బీబీపేటలోని పంపిణీ కేంద్రానికి యూరియా లోడ్‌తో లారీ రాగా రైతులు భారీ సంఖ్యలో ఎగబడ్డారు. దీంతో అక్కడ తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ఈ తరుణంలో పోలీసులు పోలీస్ స్టేషన్‌లో రైతులకు టోకెట్లు పంపిణీ చేశారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో అనేక చోట్ల రైతులు గంటల తరబడి బారులు తీరారు. మంచిర్యాల జిల్లా చెన్నూరు మండలం ఆస్నాద, నాగాపూర్ గ్రామాల్లో యూరియా కోసం రైతులు ఆందోళనకు దిగారు. కాగా, యూరియా దొరకకపోవడంతో పంట ఎండిపోతోందన్న మనస్తాపంతో మహబూబాబాద్ జిల్లా కొత్తగూడలో శనివారం రైతు నర్సయ్య ఆత్మహత్యాయత్నం చేశాడు. ఆయనను కుటుంబ సభ్యులు వెంటనే ఆస్పత్రికి తరలించారు.

**రైతులను నేరస్తులుగా మార్చిన ప్రభుత్వం: హరీశ్** బస్తా యూరియా కోసం పొలాలు వదిలి పోలీసు స్టేషన్లకు వెళ్లి పడిగాపులు కాసే దుస్థితికి తెచ్చిందని మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. కామారెడ్డి జిల్లాలో యూరియా కోసం ఎదురుచూస్తున్న రైతులను పోలీసు స్టేషన్‌కు తరలించారని శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. అన్నం పెట్టే రైతులు కాంగ్రెస్ ప్రభుత్వానికి నేరస్తులా అని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో రైతుల అవసరాలకు సరిపడా యూరియాను కేంద్రం విడుదల చేసినా ఎందుకు కొరత ఏర్పడిందో రాష్ట్ర ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని బీజేపీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి ఎన్వీ సుభాష్ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ నాయకులే యూరియాను బ్లాక్‌మార్కెట్‌కు తరలించడం ద్వారా క ృత్రిమ కొరత స ృష్టించారని ఆరోపించారు.

**కొరతతో అల్లాడుతున్న రైతులు** నెల రోజులుగా రాష్ట్రంలో యూరియా సమస్య తీవ్రంగా ఉన్నదని, రైతులు యూరి యా కోసం అల్లాడిపోతున్న పరిస్థితి నెలకొందని తెలంగాణ వికాస సమితి పేర్కొంది. తమ బ ృందం క్షేత్రస్థాయిలో చేసిన అధ్యయనం వివరాలను సమితి శనివారం విడుదల చేసింది. ఈ బ ృందం వర్గల్, గజ్వేల్, రాయపోల్, ములుగు మండలాల్లోని యూరియా విక్రయ కేంద్రాలు, గ్రామాల్లో రైతుల అభిప్రాయాల్ను సకరించింది.

## కేటీఆర్‌పై 100 కోట్ల పరువు నష్టం దావా

గ్రూప్–1పై ప్రభుత్వ ప్రతిష‘కు తీవ్ర భంగం కలిగించేలా వ్యాఖ్యలు చేసిన మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోకుంటే ఆయనపై రూ.100 కోట్ల పరువు నష్టం దావా వేస్తామని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చనగాని దయాకర్ హెచ్చరించారు. కేటీఆర్ వ్యాఖ్యలపై శనివారం ఉస్మానియా యూనివర్సిటీ పోలీసు స్టేషన్‌లో ఆయన ఫిర్యాదు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ గ్రూప్–1 పోస్టులను రూ.3 కోట్లకు అమ్ముకున్నారని నిరాధార ఆరోపణలు చేసిన కేటీఆర్.. 24 గంటల్లో ప్రభుత్వానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## పవన్ కల్యాణ్ పై మరోసారి విరుచుకుపడ్డ రోజా

ఆంధ్రప్రదేశ్‌లోని కూటమి ప్రభుత్వంపై వైసీపీ నాయకురాలు, మాజీ మంత్రి ఆర్కే రోజా తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ‘సూపర్ సిక్స్’ హామీలు సూపర్ ఫ్లాప్ అయ్యాయని, అబద్ధాలు చెప్పి చంద్రబాబు అధికారంలోకి వచ్చారని ఆమె ఆరోపించారు. కూటమి ప్రభుత్వం ఇప్పటివరకు ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని విమర్శించారు. ముఖ్యంగా మెడికల్ కాలేజీల విషయంలో మంత్రులు చేస్తున్న ప్రచారాన్ని రోజా తప్పుబట్టారు. మంత్రులు చూపిస్తున్న వీడియోలు నిజమైనవి కావని, అవన్నీ ఫేక్ అని ఆరోపించారు. హోంమంత్రి అనిత మెడికల్ కాలేజీలపై చూపించింది ప్రజెంటేషన్ కాదని, అది ఆమె ఫ్రస్టేషన్ అని ఎద్దేవా చేశారు. “చంద్రబాబు ఇచ్చిన ఫేక్ వీడియోలతో మంత్రులు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. వారికి దమ్ముంటే నాతో పాటు వస్తే నిజమైన మెడికల్ కాలేజీలను చూపిస్తాను” అని సవాల్ విసిరారు. చంద్రబాబు తన సుదీర్ఘ పాలనలో ఒక్క మెడికల్ కాలేజీ కూడా కట్టలేదని ఆమె గుర్తుచేశారు.జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌పై రోజా ఘాటు వ్యాఖ్యలు చేశారు. ప్రజలు సమస్యలు పరిష్కరిస్తారని ఓట్లు వేస్తే, పవన్ మాత్రం సినిమా షూటింగులు చేసుకుంటూ, ప్రభుత్వ ధనంతో ప్రత్యేక విమానాల్లో తిరుగుతున్నారని విమర్శించారు. రాష్ట్ర సమస్యలను గాలికొదిలి, ప్యాకేజీల కోసం పనిచేస్తున్నారని ఆరోపించారు. “ఆయనకు ఓటు వేసినందుకు ప్రజలు ఇప్పుడు సిగ్గుపడుతున్నారు” అని అన్నారు. ప్రభుత్వాన్ని ఎవరైనా ప్రశ్నిస్తే వారిపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని రోజా మండిపడ్డారు. చంద్రబాబు. లోకేశ్ మెప్పు పొందడం కోసమే మంత్రులు సిగ్గులేకుండా అబద్ధాలు చెబుతున్నారని విమర్శించారు. జగన్ బెంగళూరులో ఉన్నారని విమర్శిస్తున్న టీడీపీ, జనసేన నేతలు.. గతంలో వారు ఓడిపోయినప్పుడు ఎక్కడ ఉన్నారో చెప్పాలని ఆమె ప్రశ్నించారు.

## 19న డీఎస్సీ నియామక పత్రాలు

మెగా డీఎస్సీలో ఉపాధ్యాయులుగా ఎంపికైన అభ్యర్థులకు ఈనెల 19వ తేదీన అమరావతిలో నియామక పత్రాలు అందజేస్తారు. ఇందుకోసం వెలగపూడిలో సచివాలయం వెనుక అభినందన సభ ఏర్పాటుకు విద్యా శాఖ సన్నాహాలు చేస్తోంది. ఉత్తరాంధ్రలో 2,660 మందికి నియామక పత్రాలు అందజేస్తారు. ఉమ్మడి శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ జిల్లాల్లో స్కూల్ అసిస్టెంట్లు, ఎస్జీటీ, గురుకులాలు/మోడల్ పాఠశాలల ప్రిన్సిపాళ్లు, టీజీటీ, పీజీటీ పోస్టులకు ఎంపికైన అభ్యర్థులకు తోడుగా కుటుంబ సభ్యుల్లో ఒకరిని అభినందన సభకు అనుమతిస్తారు. ఉత్తరాంధ్ర నుంచి అభ్యర్థులు, వారి కుటుంబ సభ్యులను తీసుకువెళ్లడానికి సుమారు 120 బస్సులు ఏర్పాటుచేస్తున్నారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం నుంచి ఈనెల 18వ తేదీ ఉదయం బస్సులు బయలుదేరతాయి. ఆరోజు రాత్రికి విజయవాడ సమీపంలో వారికి వసతి ఏర్పాటుచేస్తారు. 19వ తేదీ ఉదయం అభినందన సభలో జిల్లాల నుంచి ఎంపిక చేసిన కొద్దిమందికి సీఎం నారా చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేశ్, ఇతర ప్రముఖులు నియామక పత్రాలు అందజేస్తారు. మిగిలిన వారికి అదే ప్రాంగణంలో ఏర్పాటుచేసే కౌంటర్ల ద్వారా పత్రాలు ఇవ్వనున్నారు. అభినందన సభ ముగిసిన తరువాత తిరిగి అవే బస్సుల్లో జిల్లాలకు తీసుకువస్తారు. ఆ తరువాత ఎంపికైన అభ్యర్థులకు పాఠశాలల నిర్వహణ, బోధన, పరిపాలన, ఇతర అంశాలపై జిల్లాల వారీగా పది రోజులపాటు శిక్షణ ఇస్తారు. ఇప్పటివరకూ డీఎస్సీ ద్వారా ఎంపికైన టీచర్లను కౌన్సెలింగ్‌లోనే పాఠశాలలు కేటాయించేసేవారు. ఈ పర్యాయం పది రోజుల శిక్షణ ఇచ్చిన తరువాత పాఠశాలలకు పంపాలని ప్రభుత్వం నిర?యించింది. ప్రతి ఉద్యోగికి శిక్షణ అవసరమని విద్యా శాఖ అధికారి ఒకరు తెలిపారు. దసరా సెలవులు తరువాత కొత్త టీచర్లకు పాఠశాలలు కేటాయించనున్నట్టు పేర్కొన్నారు. **జిల్లాకు ఉపాధ్యాయుల ఎంపిక జాబితా** జిల్లాలో ఉపాధ్యాయుల నియామక ప్రక్రియ దాదాపు పూర్తయింది. ఇటీవల డీఎస్సీ మెరిట్ జాబితాలో అర్హులైన అభ్యర్థుల ధ్రువీకరణ పత్రాలను మూడు విడతల్లో పరిశీలన చేపట్టారు. అనంతరం రాష్ట్ర విద్యాశాఖ అధికారులు కొత్త ఉపాధ్యాయుల ఎంపిక జాబితాను చేపట్టి జిల్లా కమిటీ ఆమోదం మేరకు జిల్లా విద్యాశాఖాధికారికి శనివారం పంపించినట్లు సమాచారం. కలెక్టర్ నేత ృత్వంలో కమిటీ ఈ జాబితాలోని అభ్యర్థుల ఎంపిక ప్రక్రియను మరోసారి క్షుణ?ంగా పరిశీలించి, ఆమోదించిన తరువాత అభ్యర్థులకు కాల్ లెటర్స్ పంపేందుకు ఏర్పాట్లు చేశారు. ఈ ఏడాది ఏప్రిల్‌లో పరీక్షలను నిర్వహించి, ఆగస్టు 13న ప్రభుత్వం ఫలితాలను ప్రకటించింది. గత నెలలో మెరిట్ జాబితాను ప్రకటించి రోస్టర్ ప్రాతిపదికన అభ్యర్థుల ఎంపిక నిర్వహించారు. జిల్లాలో మొత్తం 543 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయనున్నారు. జిల్లాపరిషత్ ఆధ్వర్యంలో 407, మునిసిపాలిటీ ఆధ్వర్యంలో 51, గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో 85 మంది ఉపాధ్యాయులను నియమించనున్నారు. సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులను 113మంది, ఇంగ్లీషులో 65 మంది, తెలుగు - 37, బయాలజీ -34, గణితం-33, ఫిజికల్ సైన్సు-14, సోషల్ స్టడీస్-70, ఫిజికల్ ఎడ్యుకేషన్-81 పోస్టులకు అభ్యర్థులను తుది జాబితాలో ఎంపిక చేయనున్నారు. కొంతమంది డీఎస్సీ అభ్యర్థులు మూడు లేదా నాలుగు పోస్టులకు ఎంపికయ్యారు. వారి నిర?యం మేరకు కావాల్సిన పోస్టుకు ఎంపిక చేసి.. మిగతా వాటిని మెరిట్ జాబితాలో తదుపరి అభ్యర్థులకు అవకాశం కల్పించారు. ఎంపికైన ఉపాధ్యాయులకు దసరా సెలవుల్లో పదిరోజులపాటు శిక్షణ ఇచ్చి, పోస్టింగు ఇవ్వనున్నారు. ఈ మేరకు జిల్లా అధికారులు ముమ్మర చర్యలు చేపట్టారు. ఈ విషయంపై ఇన్‌చార్జి డీఈవో రవిబాబు వద్ద ప్రస్తావించగా ‘డీఎస్సీ ఎంపిక జాబితాను జిల్లా కమిటీ ఆమోదించాక రాష్ట్ర అధికారులకు పంపిస్తాం. అభ్యర్థులకు రాష్ట్ర ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఉత్తర్వులు అందజేస్తామ’ని తెలిపారు.

# హిందీ భాషకు అంకితభావంతో సేవలందించిన నిజమైన హీరో

## శేఖ్ హుస్సేన్ బాషా

**పల్లెవెలుగు మేనేజింగ్ ఎడిటర్ (సెప్టెంబర్ 13):-** సెప్టెంబర్ 14న మన దేశం హిందీ దివస్ జరుపుకుంటున్న సందర్భంలో, హిందీ భాషను ప్రజలకు దగ్గర చేసిన ఒక నిజమైన శ్రద్ధావంతుడిని స్మరించుకోవాలి. ఆయనే శేఖ్ హుస్సేన్ బాషా .హుస్సేన్ బాషా కేవలం ఉపాధ్యాయుడే కాదు %--% ఆయన ఒక గురువు స్వరూపం, ఒక మార్గదర్శకుడు, ఒక మిత్రుడు. హిందీ ఉపాధ్యాయుడిగా తన ప్రయాణాన్ని ప్రారంభించి, అనేక పాఠశాలల్లో కష్టపడి పనిచేశారు. విద్యార్థులకు హిందీ భాషను పూర్తిగా బోధించడమే ఆయన ప్రధాన లక్ష్యం. కేవలం బోధనే కాకుండా, విద్యార్థులు అర్థం చేసుకునే వరకు ఓర్పుతో నేర్పించేవారు.తనకు ఎటువంటి పెద్ద సహాయం లేకపోయినా, అదుతేమైన కష్టపడి పనిచేసే తత్వం ఆయనను ప్రత్యేకంగా నిలబెట్టింది. చిన్నప్పటినుంచి ఆయనకు హిందీపై ఆసక్తి పెంచిన గురువు సయ్యద్ ఇస్మాయిల్ . ఆయన ప్రేరణతో హుస్సేన్ బాషా జీవితమంతా హిందీ భాషకు సేవ అంకితం చేశారు. విద్యార్థులు మాత్రమే కాదు, ఆయనను కలిసిన ప్రతి ఒక్కరూ ఆయనను కుటుంబసభ్యుడిలా, స్నేహితుడిలా భావించారు. సమాజంలో గౌరవం పొందిన వ్యక్తిగా, తన కృషి వల్ల అందరికి ఆదర్శంగా నిలిచారు.



**శేఖ్ హుస్సేన్ బాషా నిజమైన కష్టపడే హీరో.**

# రజకులపై దాడులను ఆపాలని మంత్రి ఫరూక్ కు వినతిపత్రం ఇచ్చిన రజక సంఘం నాయకులు.



**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాల స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం (రాజ్ టాకీస్ ) నందు ఆల్ ఇండియా ధోబి మహాసంగ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు మరియు టీడీపీ రాష్ట్ర కార్యదర్శి జిల్లెల్ల శ్రీరాములు ఆధ్వర్యంలో రజక సంఘం నాయకులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ని మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది .ఈ సందర్భంగా జిల్లెల్ల శ్రీరాములు మాట్లాడుతూ రజకులపై జరుగుతున్న దాడులను ఆపాలని, రజకులకు రక్షణ చట్టం ఏర్పాటు చేయాలని , దోబీ ఘాట్లను ఏర్పాటు చేయాలని, రజకుల ఇంటికి 300 యూనిట్స్ కరెంటు ఉచితంగా ఇవ్వాలని, రజకులకు అవసరమైన పనిముట్లను కార్పొరేషన్ ద్వారా అర్హులైన వారికి అందించాలని, అలాగే దేవాలయాలలో డివిటిలు (లాంతర్లు పట్టేవాళ్ళు) రజకులకు దేవస్థానం కమిటీ మెంబర్ గా అవకాశం ఇవ్వాలని వినతి పత్రంలో కోరారు.. ఈ విషయాలపై మంత్రి ఫరూక్ సానుకూలంగా స్పందిస్తూ పై విషయాలన్నీ సంబంధిత శాఖ అధికారులకు తెలియజేస్తానని అదేవిధంగా మంత్రి నారా లోకేష్ ద ృష్టికి కూడా తీసుకొని వెళ్తానని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్, సొసైటీ అధ్యక్షుడు యాలూరు వెంకట్ రెడ్డి, నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు, వీర సింహారెడ్డి, అఖిల భారత రజక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సుబ్రహ్మణ్యం, గోస్పాడు మండలాధ్యక్షుడు గుండు బాపుల మద్దిలేటి, జిల్లా కార్యదర్శి జూటూరు వెంకటేశ్వర్లు, నాగయ్య, లక్ష్మయ్య, రమణ, శివ,గుర్రప్ప తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాలు పాలకులు మారిన తీరని డ్రైనేజీ సమస్యలు.







**మెట్ట వద్ద డ్రైనేజీ సమస్య తీరేది ఎప్పుడో..?**

**దోమలకు ఆవాసంగా డ్రైనేజీ కాలువలు..**

**ప్రబలుతున్న వ్యాధులు.. భయాందళనలో ప్రజలు.**

**పీజీఆర్ఎస్లో ఫిర్యాదు చేసిన చర్యలు శూన్యం..**

**మహానంది, పల్లె వెలుగు** మహానంది మండలం గాజులపల్లి గ్రామంలోని పలు విధుల్లో డ్రైనేజీ కాలువలు మురుగు పారుదల లేకపోవడంతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. వర్షాలు కురిసినప్పుడు ప్రజల అవస్థలు వరా?తీతం. అదేవిధంగా మెట్ట యందు డ్రైనేజీ సమస్యతో ప్రతిరోజు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. డ్రైనేజీ మురుగు కాల్వ ముందుకు సాగే విధంగా లేకపోవడంతో మురుగునీరు రోడ్డుపై ప్రవహించడంతో ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. వర్షాలు కురిసినప్పుడు డ్రైనేజీ మురుగు నీరు ముందుకు సాగే విధంగా లేకపోవడంతో ఇళ్లల్లోకి వచ్చి తీవ్ర అవస్థలు పడుతున్నారు. ప్రభుత్వాలు పాలకులు మారిన డ్రైనేజీ సమస్య గురించి పట్టించుకునే నాధుడే కరువయ్యారని వాపోతున్నారు. డ్రైనేజీ కాలువ లేక సీజన్తో సంబంధం లేకుండా మురికినీరు రోడ్డుపై నిత్యం ప్రవహిస్తూ ఉంటుంది.దీంతో నిత్యం ప్రజలు దుర్వా సనతో, రోగాలతో ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను పరిష్కరించేవారు లేరా అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లేక పారే మురికి నీటిలో దోమలకు ఈగలకు ఆవాసాలుగా మారి దుర్వాసనతో ప్రజలు రోగాల బారిన పడుతూ ఇబ్బందులు పడుతున్నారు.ఈ అస్తవ్యస్త డ్రైనేజీ కారణంగా స్థానికులు ప్రతి రోజూ మురుగు నీటి మధ్య సహజీవనం సాగిస్తున్నారు. దీంతో రోగాలకు గురవుతున్న పరిస్థితులు దాపరిస్తున్నాయి. అధికారులు మాత్రం ఇలాంటి వాటిపై ఏమాత్రం ద ృష్టి పెట్టడం లేదని ఆరోపణలు వస్తున్నాయి. ఎవరైనా ప్రజలు విషయాన్ని అధికారుల ద ృష్టికి తీసుకెళ్లినా వారి నుంచి ఎలాంటి స్పందన కనిపించడం లేదు. ప్రజల సమస్యలు పరిష్కరించడంలో అధికారులు పూర్తిగా వైఫల్యం చెందడానికి ఈ ఘటనే నిదర్శనం. ఇప్పటికైనా అధికారులు మురుగు నీరు నిల్వ ఉండకుండా వెళ్లే మార్గం దిశగా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.డ్రైన్లు అసంపూర్తిగా ఉండటంతో డ్రైనేజీ మురుగునీరు పారుదల ముందుకు సాగే విధంగా లేకపోవడంతో, ఎక్కడి నీరు అక్కడే నిలబడి దుర్గంధం వెదజల్లుతుందన్నారు. వర్షాలు కురిసినప్పుడు డ్రైనేజీ లోని మురుగునీరు ఇళ్లల్లోకి చేరి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. దీంతో దోమల దోమల విజ ృంభన ఎక్కువైంది. ఈ డ్రైనేజీ మురుగునీరు నిలబడిపోవడంతో, దోమలు బాగా వ ృద్ధి చెంది, రోగాల బారిన పడుతున్నారని తెలిపారు.గ్రామాల పరిశుభ్రత లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన స్వఛభారత్, స్వఛ్ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమానికి అత్యధిక ప్రాధాన్యత కల్పిస్తున్న జిల్లా యంత్రాంగం మాత్రం ఆ దిశగా ద ృష్టి సారించడం లేదు అని చర్చించుకుంటున్నారు. నంద్యాల- గాజులపల్లె రహదారిలోని ఆర్ అండ్ బి అధికారులు నిర్మించిన డ్రైన్లు అసంపూర్తిగా నిర్మించడంతో, మురుగునీరు నిలబడి పోవడంతో స్థానికులు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఎటు చూసినా చెత్త చెదారంతో పేరుకో పోయి దోమలకు ఆవాసంగా మారి మలేరియా, డెంగ్యూ ఇతర సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయని వాపోతున్నారు. ఈ విషయాన్ని ప్రజా ప్రతినిధులు, అధికారుల ద ృష్టికి తీసుకెళ్లినా చలనం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా ఉన్నత అధికారులు ప్రజల ఆరోగ్యాన్ని ద ృష్టిలో ఉంచుకుని డ్రైనేజీ మురుగునీరు పారుదల ముందుకు సాగే విధంగా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

# నంద్యాల లో పశువుల సంతలో వసూళ్ల దందా.

## నంద్యాల నూనెపల్లె మార్కెట్ యార్డ్ లో వసూల్ రాజాలు.



**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాల పట్టణంలోని స్థానిక నూనెపల్లి మార్కెట్ యార్డులో పశువుల సంతలో వసూళ్ల దందా జోరుకు సాగుతుందని పశువుల క్రయ, విక్రయదారులు వాపోతున్నారు. వివరాల్లోకి వెళితే నంద్యాల పట్టణంలోని నూనెపల్లె మార్కెట్ యార్డ్ లో ప్రతి శనివారం నిర్వహించే పశువుల సంతకు నంద్యాల పరిసర ప్రాంతాల నుండే కాక ఇతర జిల్లాల నుండి రైతులు ప్రజలు అధిక సంఖ్యలో వచ్చి పశువుల క్రయ విక్రయాలు సాగిస్తూ ఉంటారు. ఈ సందర్భంగా వచ్చిన రైతులకు కనీస సౌకర్యాలు కల్పించాల్సిన అధికారులు వసూళ్లకు తెరలేపారు.పశువులు కొనుగోలు చేసిన ప్రజలకు తీసుకువెళ్లేటప్పుడు గేట్ దగ్గర వందరూపాయలు చెల్లించి రశీదు తీసుకోవాలి. కానీ ఇక్కడ పనిచేస్తున్న సిబ్బంది సగానికి పైగా రసీదు ఇవ్వకుండా 100 రూపాయలు వసూలు చేసి జేబులు నింపుకుంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి . ప్రశ్నించిన వారిపై దురుసుగా ప్రవర్తిస్తున్న మార్కెట్ యార్డ్ సిబ్బంది ఇప్పటికైనా మార్కెట్ యార్డ్ చైర్మన్ స్పందించి ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్న వ్యక్తులపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.



# విద్యుత్ ప్రమాదాలతో అప్రమత్తతే రక్ష.!

## -విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి..



**మహానంది, పల్లె వెలుగు** అల్పపీడనం ప్రభావంతో వర్షాలు కురుస్తున్నాయని విద్యుత్ ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని, రైతులు, విద్యుత్ వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి అన్నారు. శనివారం అయన మాట్లాడుతూ.. మహానంది మండలంలో కురుస్తున్న వర్షాల కారణంగా మీ దగ్గరలో కాని,మీ ఇంటిలో కాని ఎలాంటి విద్యుత్ పరికరాలను ఆరుబయట కరెంటు స్తంభాలను, తడి చేతితో తాకవద్దని తెలిపారు. విద్యుత్ స్తంభాలు కూలడం, విద్యుత్ తీగలు తెగి పడడం వంటివి జరిగితే వెంటనే విద్యుత్ సిబ్బందికి సమాచారం అందజేయాలన్నారు.రైతులు వర్షాల వల్ల పంటపొలాల్లో విద్యుత్ మోటార్లు నీటిలో మునిగి ఉంటాయని, స్టార్టర్ బాక్సులు తడిసి ఉంటాయని, రైతులు వాటిని ముట్టుకునే ప్రయత్నం చేయరాదన్నారు. పశువులను మేపేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని,విద్యుత్ స్తంభాలకు కట్టరాదని, ఇంట్లో బట్టలను అరేసుకోవడానికి విద్యుత్తు తీగలను వాడరాదని తెలిపారు. ఉరుములు, పిడుగులు సంభవించినప్పుడు విద్యుత్ లైన్స్ క్రింద ఉండరాదని,మీ కనుచూపు మేర ఎక్కడైనా విద్యుత్ తీగలు తెగిపడిన వెంటనే మీ ఏరియా కరెంటు ఆఫీసుకి కాని,మీ యొక్క లైన్ మెన్ కు సమాచారం అందించి ప్రమాదాలను నివారించేందుకు సహకరించాలని తెలిపారు. పశువులు విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లు, తీగల వద్దకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని, ప్రతి ఇంట్లో వైరింగ్ కోసం నాణ్యమైన ఉత్పత్తులను వినియోగించాలన్నారు. విద్యుత్ స్తంభాలు కూలడం, విద్యుత్ తీగలు తెగి పడడం వంటివి జరిగితే వెంటనే విద్యుత్ ఇబ్బందికి సమాచారం అందించాలన్నారు. అతుకులు గల పాత వైర్లకు బదులుగా కొత్త వైర్లను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉంటూ ప్రమాదాల బారిన పడకుండా అవగాహనతో జాగ్రత్తలు పాటించాలన్నారు. అప్రమత్తంగా లేకపోతే విద్యుదాఘాతానికి గురయ్యే ప్రమాదం ఉందని, విద్యుత్తు సమస్యలుంటే వెంటనే సంబంధిత సిబ్బంది ద ృష్టికి తీసుకురావాలని విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి కోరారు.

# ఉచిత మెగా వైద్య శిబిరంలో - పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య

**ప్రొద్దుటూరు సెప్టెంబర్ 13 పల్లె వెలుగు** నియోజకవర్గ పరిధిలోని గోపవరం గ్రామం నందు శ్రీశ్రీ హొలిస్టిక్, అభిలాష్ నేత్ర వైదశాలల ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా వైద్యశిబిరన్ని ప్రారంభించి, ఈమెగా వైద్య శిబిరంలో వైద్య పరీక్షలు చేయడంతోపాటు ఉచితంగా మందులను ఇస్తారని గ్రామ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలియజేసిన మాజీ ఎమ్మెల్సీ, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ బచ్చల పుల్లయ్య యువనాయకుడు బచ్చల వీరప్రతాప్ కార్యక్రమంలో ప్రొద్దుటూరు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పట్నం లక్ష్మణ్, స్థానిక నాయకులు అంజి,బాలయ్య,సుబ్బరాయుడు,డీలర్భాస్కర్,బాషా,సుబ్బరావు,పుల్లయ్య,నాగరాజు,రాము,గంగాధర్ యాదవ్,నల్లంసుబ్బ,వెంకటరాముడు,కొండయ్య,రమేష్,తదితరులు పాల్గొన్నారు



# విద్యార్థినిని దారుణంగా దూశించిన శ్రీ విజయదుర్గ నర్సింగ్ కాలేజీ కరెస్పాండంట్ రమణ రెడ్డి పై కేసులు పెట్టి జైలుకు పంపాలి...

**విద్యార్థిని సరస్వతి సర్టిఫికెట్స్ వెంటనే ఇవ్వాలి**

**విజయదుర్గ నర్సింగ్ కళాశాల గుర్తింపు రద్దు చేయాలి...**

**కడప ప్రెస్ క్లబ్ విద్యార్థి, ప్రజాసంఘాల డిమాండ్...**



**కడప ఇన్చార్జ్ సెప్టెంబర్ 13 పల్లె వెలుగు** కడపలోని శ్రీ విజయదుర్గ నర్సింగ్ కాలేజీ కరెస్పాండంట్ రమణారెడ్డి సరస్వతి విద్యార్థినిని అధిక ఫీజులు భయం చూపి, సర్టిఫికెట్స్ ఇవ్వకుండా, కాలేజీ కి వెళ్తే మనిషి వాడని మాట్లాడలేని బండ బూతులు తో విద్యార్థిని తిట్టడం సరైంది కాదని ఆయన పై వెంటనే కేసులు నమోదు చేసి జైలుకు పంపాలని డిమాండ్ ఆర్ ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి. యం. ఓబులేసు యాదవ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి సత్తార్, లోకసత్తా పార్టీ నాయకులు దేవర క ృష?, అల్ ఇండియా బంజారా సంఘం జిల్లా అధ్యక్షులు జగన్ నాయక్, ఎరుకల హక్కుల పోరాట సంఘం రాష్ట్ర నాయకులు మధు లు డిమాండ్ చేశారు. శనివారం ప్రెస్ క్లబ్ లో ఆర్ఎస్ఎఫ్ విలేకరుల సమావేశం నిర్వహించారు...ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బత్తల సరస్వతి అనే విద్యార్థిని శ్రీ విజయదుర్గా నర్సింగ్ కళాశాలలో ఈ సంవత్సరం జనవరి లో కౌన్సిలింగ్ ద్వారా కరెస్పాండంట్ రమణారెడ్డి 15 వేలు రు. సం. ఫీజు అని చెప్పి జాయిన్ చేసుకొని, తరువాత సం. నికి 53 వేలు రు. చెల్లించాలని యాజమాన్యం డిమాండ్ చేశారు. అంత ఫీజు చెల్లించలేనని, సర్టిఫికెట్స్ ఇవ్వాలని విద్యార్థిని అడగగా, ఇవ్వమని మూడు నెలలనుండి వేధించారు. అయినా కూడా 35 వేలు ఫీజు చెల్లిస్తానని విద్యార్థిని చెప్పిన, వేడుకున్న వినకుండా వేధింపులకు దిగారు. గత గురువారం విద్యార్థిని సరస్వతి, ఆమె అక్క విజయదుర్గ కళాశాలకు వెళ్లగా సర్టిఫికెట్స్ వివ్వమని, అడక్కతినే మీకు చదువులు ఎందుకు లంజ అని, ఇంకా మాట్లాడలేని విదంగా దాదాపు అర్థ గంటసేపు బండ బూతులు తిట్టాడు. కళాశాల కరెస్పాండంట్ గా వుండి ఈ విధంగా విద్యార్థిని వేధించడం, ఇంకా భౌతికంగా దాడులకు పాల్పాడ్డడాన్నారు. ఆఫీస్ డోర్ వేసి బండ బూతులు తిడుతూ దాడి చేసాదన్నారు, మహిళా వేధింపుల చట్టం ప్రకారం కేసులు నమోదు చేయాలనీ డిమాండ్ చేశారు. అదేవిధంగా తక్షణమే ఆయనపైన క్రిమినల్ కేసులు నమోదు చేసి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు... ఒకే బిల్డింగ్ లో నాలుగు కళాశాలలు పర్మిషన్ తెచ్చుకొని, ఇతర రాష్ట్రల నుండి విద్యార్థులను తక్కువ ఫీజు అంటూ చేర్చుకొని, తరువాత అధిక ఫీజులు అంటూ వేధింపులకు విద్యార్తిలను గురిచేసిన సంఘటనాలు అనేకం అన్నారు. ఈ కళాశాలపై జిల్లా కలెక్టర్ గారు జోక్యం చేసుకొని విచారణ జరిపి కళాశాల కరెస్పాండంట్ రామణ రెడ్డి పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, అదేవిధంగా కళాశాలా గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు.... కరెస్పాండంట్ రమణారెడ్డి ని కేసులు పెట్టి అరెస్ట్ చేయకపోతే సోమవారం జిల్లా కలెక్టరేట్ వద్ద ఆందోళన నిర్వహిస్తామని అన్నారు...

# శాంతిరామ్ ఇంజినీరింగ్ కళాశాల మెంటర్లీ కంపెనీతో ప్రైవేట్ లిమిటెడ్ ఒప్పందం



**పాణ్యం,సెప్టెంబర్ 13, పల్లె వెలుగు:** మండలం పరిధిలోని శాంతిరామ్ ఇంజినీరింగ్ కళాశాల మెంటర్లీ కంపెనీతో ప్రైవేట్ లిమిటెడ్ ఒప్పందం కుదుర్చుకున్నారు.ఇది విద్యార్థుల భవిష్యత్తు కేరీర్ అభివ ృద్ధికి ఎంతగానో తోడ్పడుతుంది.ఈ ఒప్పందం ప్రకారం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి. సుబ్రహ్మణ్యం మెంటర్లీ కంపెనీ కో%--%ఫౌండర్ జె.విఖాష్ కుమార్ కుదుర్చుకున్నారు.ఈ ఒప్పందం ద్వారా విద్యార్థులకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు, వర్క్ షాపులు,ఆన్ లైన్ ట్రైనింగ్ కార్యక్రమాలు విద్యార్థులు నిర్వహిస్తారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎం.వి.సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఈ భాగస్వామ్య ఒప్పందంతో శాంతిరామ్ కళాశాల విద్యార్థులు తమకు అవసరమైన ఇండస్ట్రియల్ నైపుణ్యాలు,ప్రాక్టికల్స్, సెమినార్లు,వర్క్ షాప్స్, డెవలప్మెంట్ మీద ప్రాజెక్టలతో సహకారం పొందగలుగుతారు అని తెలిపారు.కో%--%ఫౌండర్ జె.విఖాష్ కుమార్ మాట్లాడుతూ యువత ప్రస్తుత పోటీ ప్రపంచంలోకి ముందుకు వెళ్లి ఉద్యోగాలను సాధించేందుకు ప్రత్యేకమైన సాఫ్ట్ స్కిల్స్ అభివ ృద్ధి చేసుకోవాలి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డా. ఎస్.ఎం.డి. ఫరూక్, కోఆర్డినేటర్ వీ.లక్ష్మీ చైతన్య మరియు ఇతర అధ్యాపక బ ృందం పాల్గొన్నారు.

## అల్వాల్లో సెంట్రింగ్ డబ్బాల దొంగతనాలు కాంట్రాక్టర్ల ఆవేదన.

అల్వాల్ జిహెచ్ఎంసి సర్కిల్ పరిధిలో ఇటీవల సెంట్రింగ్ కాంట్రాక్టర్లను లక్ష్యంగా చేసుకుని దొంగతనాలు విస్తరించాయి. దీంతో కాంట్రాక్టర్లు తీవ్ర ఆర్థిక నష్టాలు ఎదుర్కొంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సెంట్రింగ్ కాంట్రాక్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు జి.వై. కృష? మాట్లాడుతూ, గత రెండు నెలలుగా అల్వాల్ పరిధిలో వరుసగా సెంట్రింగ్ డబ్బాలు దొంగలించబడుతున్నాయని తెలిపారు. “మా అసోసియేషన్కు చెందిన కాంట్రాక్టర్ల వద్ద నుండి ఇప్పటివరకు సుమారు రూ.20 లక్షల విలువ చేసే సెంట్రింగ్ డబ్బాలు దొంగతనాలకు గురయ్యాయి. ఇలాగే కొనసాగితే మాకు ఆత్మహత్య తప్ప మరొక మార్గం ఉండదని చెప్పక తప్పట్లేదు” అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.అల్వాల్ పరిధిలో దాదాపు ప్రతిరోజూ ఏదో ఒకచోట దొంగతనాలు జరుగుతున్నాయని వాపోయారు. ముఖ్యంగా జిహెచ్ఎంసి చెత్త సేకరణ ఆటోల పైన వచ్చి దొంగతనాలకు పాల్పడు తున్నారని తెలిపారు. మహిళలు కూడా ఉంటూ, చేతి సంచుల్లో సెంట్రింగ్ కోలం బాక్సలు నింపుకొని తీసుకెళ్తున్నారు అని జి వై. క ృష? ఆరోపించారు.గతంలో అల్వాల్, బొల్లారం, పేట్ బషీర్బాగ్ పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదులు ఇచ్చామని, సెప్టెంబర్ 4న అల్వాల్ పోలీస్ స్టేషన్లో అధికారిక ఫిర్యాదు కూడా నమోదు చేశామని ఆయన వెల్లడించారు. సీసీ కెమెరా ఫుటేజీలు దగ్గర ఉన్నాయి. వాటిని పోలీసులకు అందించాం.

# ప్రజా ప్రతినిధులు, జిల్లా ప్రజల సహకారంతో కర్నూలు జిల్లాను అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తా

## కర్నూలు జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన డా.ఏ.సిరి

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** ప్రజా ప్రతినిధులు, జిల్లా ప్రజల సహకారంతో కర్నూలు జిల్లాను అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు క ృషి చేస్తానని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి పేర్కొన్నారు.సెకండరీ హెల్త్ డైరెక్టర్ గా పనిచేస్తూ కర్నూలు జిల్లా కలెక్టర్ గా నియమితులైన డా.ఏ.సిరి శనివారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో కర్నూలు జిల్లా కలెక్టర్ గా పదవీ బాధ్యతలను స్వీకరించారు. అనంతరం మత పెద్దలు సర్వమత ప్రార్ధనలు నిర్వహించి జిల్లా కలెక్టర్ కు ఆశీస్సులు అందచేశారు.. బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిల్లా కలెక్టర్ పాత్రికేయులతో మాట్లాడుతూ ప్రధానంగా ప్రభుత్వ ప్రాధాన్యతలపై ప్రత్యేక ద ృష్టి సారిస్తామని, అలాగే కర్నూలు నగరాన్ని స్మార్ట్ సిటీ గా తీర్చిదిద్దడం, జిల్లాలో త్రాగునీటి సమస్య ల పరిష్కారం, భూగర్ జలాల పెంపు అంశాలపై కూడా ద ృష్టి పెడతామన్నారు.. ఓర్వకల్లు ఇండస్ట్రియల్ నోడ్ ద్వారా జిల్లాలో పారిశ్రామికాభివ ృద్ధి చేసేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటామని, తద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన కు క ృషి చేస్తామని కలెక్టర్ తెలిపారు. అలాగే విద్యా రంగం అభివ ృద్ధి, ముఖ్యముగా గ్రామీణ ప్రాంతంలో విద్యా రంగాన్ని బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామాల్లో పారిశుధ్యం పై కూడా ద ృష్టి పెడతామని, ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో మరమ్మతు పనులు ఏమైనా ఉంటే, వాటిని చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు... పి జి ఆర్ ఎస్ కార్యక్రమంలో ప్రజల నుండి స్వీకరించిన అర్జీలను క్షుణ?ంగా పరిశీలించి నాణ్యతతో పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.. రెవెన్యూ కు సంబంధించిన భూ సమస్యలను కూడా త్వరితగతిన పరిష్కరించి ప్రజలకు మేలు జరిగేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.. తదనంతరం నూతన కలెక్టర్ కు జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, జిల్లా అధికారులు, తదితరులు పుష్పగుచ్చాలతో



జిల్లా కలెక్టర్ కు అభినందనలు తెలిపారు....

# ప్రజల్లో చైతన్యం కలిగేలా విస్తృత ప్రచారం చేయండి

**నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్**

**సామాజిక మాధ్యమాల ప్రభావితులతో సమావేశం**

**ప్రతిభ కనబరిచిన వారికి "రెస్పాన్సిబుల్ సిటిజన్" అవార్డు**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** నగరాన్ని క్లీన్ అండ్ గ్రీన్ సిటిగా మార్చేందుకు ప్రజల్లో చైతన్యం కలిగేలా సామాజిక మాధ్యమాల్లో విస్త ృత ప్రచారం చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ కోరారు. శనివారం నగరపాలక కార్యాలయంలో సామాజిక మాధ్యమాల ప్రభావితులతో ( సోషల్ మీడియా ఇన్ఫ్లూెన్సర్లు) సమావేశం నిర్వహించారు.ఈ సందరరేగా కమిషనర్ మాట్లాడుతూ.. నగర అభివ ృద్ధి, పరిశుభ్రత, పచ్చదనం, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం వంటి అంశాల్లో ప్రజల్లో చైతన్యం కలిగించడానికి విస్త ృత ప్రచారం అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని మరింత బలపరిచేందుకు "%ఔవ టశీతీ ఖబతీఅశీశీశ్రీ%" పేరుతో ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని చేపడుతున్నామని చెప్పారు. ప్రజల్లో చైతన్యం పెంచేలా సామాజిక మాధ్యమాల ప్రభావితులు వినూత్నమైన, ఆకర్షణీయమైన పోస్టులను సోషల్ మీడియాలో పోస్ట్ చేయాలని సూచించారు. రాబోయే 100



రోజుల్లో సరికొత్త ఆలోచనలతో ప్రజలను చైతన్యపరుస్తున్న ప్రభావితులను "రెస్పాన్సిబుల్ సిటిజన్" అవార్డును ప్రజా ప్రతినిధుల సమక్షంలో అందజేస్తామన్నారు. తర్వాత అలాంటి వారిని మరింత ప్రోత్సాహకాలు అందజేస్తామని తెలిపారు. నగరాన్ని శుభ్రంగా, హరితంగా మార్చేందుకు ఇన్ఫ్లూయెన్సర్ల పాత్ర కీలకమన్నారు. ఇన్ఫ్లూయెన్సర్లు గుర్తించే సమస్యలను సత్వరమే పరిష్కరిస్తామని అన్నారు. అలాగే నగరంలో రూ.88 కోట్ల విలువైన అభివ ృద్ధి పనులు కొనసాగుతున్నాయని, వాటిపై ప్రజల్లో మంచి అభిప్రాయం కలిగేలా విస్త ృత ప్రచారం చేయాలని కోరారు. బలమైన ప్రచారంతో యువతను ప్రేరేపించి, కొంత ఆలస్యమైనా లక్ష్యాలను చేరుకోగలమని చెప్పారు. కర్నూలును ఒక మోడల్ సిటీగా తీర్చిదిద్దడంలో అందరూ కలసి క ృషి చేయాలని కమిషనర్ పిలుపునిచ్చారు.ఇటీవల రెండు నెలల్లో అమలు చేసిన సంస్కరణల్లో ఓపెన్ ఫోరం, సి%డ%డి వేస్ట్ మేనేజ్మెంట్, నైట్ శానిటేషన్, ఓపి విభాగం ఏర్పాటు, ఫీల్డ్ లెవెల్ మానిటరింగ్ కోసం నోడల్ ఆఫీసర్ల నియామకం వంటి అంశాలు ఉన్నాయని చెప్పారు. నగరంలో దాదాపు రూ.124 కోట్ల పెండింగ్ రెవెన్యూ వసూళ్లు ఉన్నాయని, దీనిపై ప్రజల్లో విస్త ృత అవగాహన కలిగించేలా ప్రత్యేక ప్రచరం చేయాలని సూచించారు. కార్యక్రమంలో మేనేజర్ ఎన్.చిన్నరాముడు, ప్రభావితులు అఖిల్, అమీన్, కోమల్, నవీన్ రెడ్డి, రాఘవేంద్ర, సూర్యప్రకాష్, అక్బర్, సురేష్, నితిన్, సాయినాథ్, రషీద్, రాజేష్, అబ్దుల్లా, తదితరులు పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో జ్యోతి మనో వికాస కేంద్రంలో అన్నదాన కార్యక్రమం.







**తమ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం రోటరీ సెక్రటరీ ఈ సంజీవ రాయుడు అనాథ చిన్నారులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు.**

**సమాజంలో ఉన్న అనాథ వృద్ధులకు,అనాథ చిన్నారులకు, అభాగ్యులకు అండగా నిలబడి సేవలు అందించడమే రోటరీ సంస్థ లక్ష్యం అని తెలిపిన రోటరీ క్లబ్ అధ్యక్షుడు మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి**

**సమాజంలో ప్రార్థించే పెదవుల కన్నా - సాయం చేసే చేతులు మిన్న,**

**సమాజంలో ఉన్న అభాగ్యులు (అనాథ)లకు మనం చేసే సాయం చిన్నదే కావచ్చు అది వారికి కొండంత అండ ఆసరాగా ఉంటుంది అని ప్రతి ఒక్కరూ మానవత్వం తో ఆలోచన చేయాలి అన్న రోటరీ అధ్యక్షుడు.**

**జమ్మలమడుగు సెప్టెంబర్ 13పల్లె వెలుగు** జమ్మలమడుగు పట్టణం గుడం చెరువులోఉన్నటువంటి జ్యోతి మనో వికాస కేంద్రం (మానసిక వికలాంగుల కేంద్రం) లో ఉన్నటువంటి మానసిక అభాగ్య చిన్నారులకు రోటరీ క్లబ్ సెక్రటరీ అయినటువంటి ఈ సంజీవ రాయుడు గారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమంను రోటరీ క్లబ్ 3160 అసిస్టెంట్ గవర్నర్ కె.మురళి ధర్ రెడ్డి మరియు జోనల్ సెక్రటరీ కుండా భాస్కర్ సమక్షంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు రోటరీ క్లబ్ అధ్యక్షుడు మరియు ముద్దనూరు మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిషా?రెడ్డి తెలిపారు. ఈ సంధరరేగా రోటరీ క్లబ్ అధ్యక్షుడు యమ్.వెంకట క్రిషా?రెడ్డి మాట్లాడుతూ రోటరీ క్లబ్ సెక్రటరీ ఈ.సంజీవ రాయుడు తల్లిదండ్రుల జ్ఞాపకార్థం వారి గుర్తుగా అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేయడం చాలా సంతోషం అన్నారు.ప్రతి ఒక్కరు ఏదో ఒక సమయంలో ఏదో ఒక రకంగా సమయాన్ని కేటాయించి,సమాజంలో ఉన్నటువంటి అనాథ వ ృద్ధులకు, అనాథ చిన్నారులకు మానవతా విలువలతో హక్కున చేర్చుకొని,ప్రేమతో, దయా గుణంతో వారికి సహాయం చేసే వారు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఇందులోభాగంగా నే రోటరీ క్లబ్ కూడా ఎల్లప్పుడు అనాథ చిన్నారులను,అనాథ వృద్ధులను,అభాగ్యులను,గుర్తించి అటువంటి వారికి తమ వంతు సహాయ సహకారాలు అందించి రోటరీ సంస్థ ద్వారా సేవకు ప్రతి రూపముగా సహాయం చేయడమే తమ వంతు లక్ష్యం అన్నారు.అభాగ్యులకు అండగా నిలబడి వారికి మనోధైర్యం కల్పించడమే రోటరీ క్లబ్ ఆశయం అన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరు తమ పిల్లల జన్మదినము రోజున గానీ, తల్లిదండ్రుల జ్ఞాపకార్థం గా గాని,పెళ్లి రోజున గాని ఇలాంటి అనాథ అభాగ్యులకు ఆసరాగా,అండగా నిలబడి మానవతా విలువలతో వారికి సహాయం అందిస్తే తమ కుటుంబానికి,తమ పిల్లలకు దేవుని ఆశీస్సులు నిండుగా ఉండి భవిష్యత్తు లో మంచి జరుగుతుంది అలాగే పుణ్య ఫలాలు వరిస్తాయని తెలిపారు.ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అని తెలిపారు. జీవితంలో ఎన్నో సందరాల్లో ఎంతో వ ృధాగా డబ్బులు ఖర్చు చేస్తుంటారని అటువంటి వారు ఒక సారి ఇలాంటి అభాగ్యుల పట్ల మానవతావిలువలతో ఆలోచన చేస్తే ఇటువంటి వారికి ఎంతో మేలు జరుగుతుంది అన్నారు.మనం చేసే సహాయం గోరంత కావచ్చు కానీ వారికి కొండంత అండ(ఆసరాగా)ఉపయోగ పడుతుంది అన్నారు. మున్ముందు భవిష్యత్తులో మరెన్నో సేవా కార్యక్రమాలను రోటరీ క్లబ్ ద్వారా విస్త ృతంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ ఈ సంజీవ రాయుడు మాట్లాడుతూ తమ తల్లిదండ్రులు తీపి గుర్తుగా వివిధ రకాల వంటకాలు చేసి అనాథ చిన్నారులకు అన్నదానం చేయడం చాలా సంతోషంగా ఉంది అన్నారు.రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఈ సేవా కార్యక్రమం చేయడము చాలా సంతోషం అన్నారు. రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ కె మురళి ధర్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరు మానవతా విలువలతో ఆలోచన చేస్తే అభాగ్యులు అనాథలు కాకుండా కాపాడేవారం అవుతామని అన్నారు.రోటరీ జోనల్ సెక్రటరీ కుండా భాస్కర్ మాట్లాడుతూ రోటరీ సంస్థ ద్వారా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం చాలా మంచిది అన్నారు.మున్ముందు ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింతగా చేపడతామని అన్నారు.ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఉపాధ్యక్షుడు బేపారి మహమ్మద్ రఫీ, పాస్ట్ సెక్రటరీలు పార్థసారథి, బి.శ్రీనివాసులు, సభ్యులు తిరుపతయ్య, శ్రీనివాసులు, మరియు జ్యోతి మనో వికాస కేంద్రం నిర్వహకుడు సుధాకర్ మరియు చిన్నారులు పాల్గొన్నారు.

# 50వ ఉచిత హోమియో వైద్య శిబిరం



**హోమియో ఉచిత వైద్య శిబిరానికి ముఖ్య అతిథిగా ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్.**

**ఆదోని పల్లె వెలుగు సెప్టెంబర్ 13** ఎమ్మిగనూరు మండలం కోటేకల్ గ్రామం ప్రధానమైన రహదారిలో దయాల్బాగు రాధాస్వామి చారిటబుల్ హోమియో డిస్పెన్సరి ఆధ్వర్యంలో 50వ ఉచిత హోమియో వైద్య శిబిరం ఘనంగా ప్రారంభమైంది. డాక్టర్ కె. భాస్కర్ రెడ్డి. పర్యవేక్షణలో ఏర్పాటు చేసిన ఈ వైద్య శిబిరాని సబ్-కలెక్టర్ మౌర్య భరద్వాజ్ ఐఏఎస్ ఆదోని ప్రత్యేక అతిథిగా విచ్చేసి ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందరరేగా సబ్-కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత ప్రజలకు ఆరోగ్య సేవలు ఉచితంగా అందించడం ఒక గొప్ప సేవ అని అన్నారు. చిన్న చిన్న వ్యాధులను నిర్లక్ష్యం చేయకుండా హోమియో వైద్యం ద్వారా సమయానికి చికిత్స పొందితే పెద్ద సమస్యలు రాకుండా నిరోధించవచ్చని ఆయన సూచించారు.డాక్టర్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ, ఈ శిబిరాల ద్వారా ఇప్పటి వరకు వేలాది మంది రోగులు లాభం పొందారని తెలిపారు. 50వ శిబిరం సందరరేగా మరింత విస్త ృతంగా వైద్య సేవలు అందించే ఏర్పాట్లు చేశామని చెప్పారు. స్థానిక ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

కార్యక్రమంలో నిర్వాహకులు, వైద్యులు, సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. ప్రజలకు ఉచితంగా ఔషధాలను పంపిణీ చేశారు.



## పంటల మార్పిడి విధానంపై రైతులకు అవగాహన సదస్సు...





**ఆళ్లగడ్డ సెప్టెంబర్ 13 పల్లె వెలుగు** ఆళ్లగడ్డ మండలం కోట కందుకూరు గ్రామంలో శనివారం వినూత్న ఆగ్రోటెక్ ఎల్.ఎల్. పి సంస్థ అధికారుల ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో పంట మార్పిడి విధానంపై రైతులకు అవగాహన సదస్సును నిర్వహించారు. వినూత్న మార్కెట్ డెవలప్మెంట్ ఆఫీసర్ చిన్న ఓబయ్య మాట్లాడుతూ రైతులు ఒకే పంటను తిరిగి మళ్లీ మళ్లీ వేయడం ద్వారా పంటలు దిగుబడులు తగ్గిపోతాయన్నారు. పంట మార్పు విధానాన్ని రైతుల అవలంబించాలని ఓబయ సూచించారు. అలాగే సేంద్రియ ఎరువులు వాడడం వలన పొలాల్లో భూసారం పెరుగుతుందన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వాతావరణ సమతుల్యత, పర్యావరణ పరిరక్షణ కోసం రైతులకు సేంద్రియ ఎరువులనే వినియోగించాలని రైతులకు సూచనలు చేస్తున్నాయన్నారు. అన్ని రకాల పంటలలో అత్యధిక దిగుబడుల కోసం తమ కంపెనీ ద్వారా అన్ని రకాల ఉత్పత్తులను రైతులకు అందుబాటులో ఉంచుతున్నట్లు చిన్న ఓబయ్య వివరించారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు, ఏ ఎస్ ఎం పట్నం మోహన్ కుమార్, అభివ ృద్ధి అధికారి చిన్న ఓబయ్య, సిబ్బంది, గ్రామ పెద్దలు రైతులు పాల్గొన్నారు.

## రాయల్ పబ్లిక్ స్కూల్ లో ఘనంగా హిందీ దినోత్సవం



**(సెప్టెంబర్ 14) పల్లె వెలుగు మేనేజింగ్ ఎడిటర్:-** స్థానిక నబినగర్ లోని రాయల్ పబ్లిక్ స్కూల్లో ఘనంగా హిందీ దినోత్సవం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఇషాక్ వలి పాఠశాల డైరెక్టర్ యాకూబ్ ముఖ్య అతిథిగా హిందీ ఉపాధ్యాయురాలు శ్రీదేవి పాల్గొనడం జరిగింది పాఠశాల డైరెక్టర్ యాకుబ్ మాట్లాడుతూ హిందీ యొక్క ప్రాముఖ్యత గురించి వివరించడం జరిగింది హిందీ నేర్చుకోవడం వలన మన భారతదేశ సంస్క ృతి గురించి చాలా బాగా అర్థం చేసుకొవచ్చని చెప్పడం జరిగింది తన చిన్నతనంలో వాళ్ళ యొక్క గురువులు హిందీ పాఠాలను ఏ విధంగా చెప్పారొ వివరించడం జరిగింది పాఠశాల కరెస్పాండెంట్ ఇషాక్ వల్లి హిందీ భాష కేవలం మార్కుల కోసం కాకుండా హిందీ నేర్చుకోవడం వలన ఉద్యోగ వ్యాపార రంగంలో భారత దేశంలో ఎక్కడైనా మనము జీవించవచ్చని చెప్పడం జరిగింది ముఖ్యఅతిథి శ్రీదేవి మాట్లాడుతూ హిందీ భాష మన దేశ సంస్క ృతి సభ్యతకు చిహ్నం భావించడం జరిగింది సెప్టెంబర్ 14న జాతీయ భాషగా గుర్తించడం జరిగింది అప్పటి నుండి మనము సెప్టెంబర్ 14న హిందీ దినోత్సవం గా జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు పాఠశాల యాజమాన్యం ముఖ్యఅతిథిని సన్మానించడం జరిగింది అనంతరం విద్యార్థులకు పాఠశాలలో నిర్వహించిన టాలెంట్ టెస్ట్ వ్యాసరచన పోటీలలో ఉత్తీర?త సాధించిన విద్యార్థులకు బహుమతులు అందించడం జరిగింది . ఈ కార్యక్రమంలో పాఠశాల హిందీ ఉపాధ్యాయులైనటువంటి హుస్సేన్ భాష, చాందిని, మరియు రిజ్వానా రషీదా సుమతి పాల్గొనడం జరిగింది

# గుర్తుకొస్తున్నాయి.. గుర్తుకొస్తున్నాయి..

## 25 సంవత్సరాల తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు...







**ఆళ్లగడ్డ ప్రతినిధి సెప్టెంబర్13 పల్లె వెలుగు** ఆళ్లగడ్డ పట్టణంలోని శ్రీ రాఘవేంద్ర పబ్లిక్ స్కూల్లో 2000-2001 సంవత్సరం పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం శనివారం నిర్వహించారు. ఇక్కడ విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు వివిధ స్థాయిలో ఉన్నవారు అందరూ హాజరయ్యారు. పూర్వ విద్యార్థులు ఆనాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు. పాఠశాల కరస్పాండెంట్ ఎర్రం పాపిరెడ్డి, ప్రిన్సిపాల్ మాలతి ల ఆధ్వర్యంలో శ్రీ రాఘవేంద్ర స్వామి వారి చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందరరేగా పాఠశాల ప్రిన్సిపాల్ మాలతి మాట్లాడుతూ ... పూర్వ విద్యార్థులు తాము చదువుకున్న పాఠశాలను మరిచిపోకుండా ఇలా అందరూ కలిసి ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఆనాడు తమ పాఠశాలలో క్రమశిక్షణతో కూడుకున్న విద్యను అభ్యసించిన విద్యార్థులందరూ ఈరోజు ఉన్నత స్థానాలలో ఉండడం ఎంతో గర్వకారణం అన్నారు. అజ్ఞానాంధకారాన్ని తొలగించి విజ్ఞానాన్ని ప్రసాదించిన గురువులను ఈరోజు అందరూ కలిసి సత్కరించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని పూర్వ విద్యార్థులు ఎం. సౌజన్య, రజని, డాక్టర్ తనూజ, తదితర విద్యార్థులు గురువులను కొనియాడారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ మాలతి, వసంత లక్ష్మి,మహేశ్వర్ రెడ్డి, మునీర్ భాష, నరసింహారెడ్డి, లక్ష్మీపతి, వెంకటేశ్వర్లు, జనార్ధన్, భాస్కర్ లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ , బెంగళూరు, కర్నూల్, తదితర ప్రాంతాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు సౌజన్య, డా. తనూజ, రజని, జాకీర్ హుస్సేన్, హరిక ృష?, నరసింహ చక్రవర్తి, ఆదినారాయణ, మహబూబ్ పీరా, సుబ్రమణ్యం, సురేష్, రఘుకార్తీక్ పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## గాలికుంటు వ్యాధి టీకాలను వినియోగించుకోండి

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 13 :** జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకంలో భాగంగా పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలను వేయడం జరుగుతుందని బండిఆత్మకూరు పశువైద్యాధికారి అనూష శనివారం తెలియజేశారు. నాలుగు నెలలు పైబడిన ప్రతి పశువుకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేయడం జరుగుతుందని పాడి రైతులు పశు పోషకులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈనెల 15న బండి ఆత్మకూరు, సింగవరం, 16న ఎర్రగుంట్ల, రామాపురం,17న చిన్నదేవలాపురం, సోమయాజులపల్లి, 18న నారాయణపురం ఈర్నపాడు, 19న సంత జుటురు, పార్నపల్లి, 20న పెద్దదేవలాపురం, కాకనూరు, 22న పరమటూరు, వెంగలరె డ్డిపేట, 23న భోజనం, కడమల కాలువ, 24న జి లింగాపురం, బి కోడూరు, 25న జిసి పాలెం, ఏ కోడూరు, గ్రామాలలో వ్యాధి నిరోధక టీకాలను వేయడం జరుగుతుందని పశు వైద్యాధికారి అనూష తెలిపారు.

## వరద నీటితో కుందు ప్రవాహం

నంద్యాల ప్రాంతంలో కురిసిన వర్షాల కారణంగా కుందునదిలో ప్రవాహం ఎక్కువైంది శనివారం పుణ్యక్షేత్రమైన వెల్లాల సమీపంలోని కుందు నదిపై నిర్మించిన పాతవంతెనను ప్రొద్దుటూరు రూరల్ సిఐ నాగభూషణం రాజుపాలెం ఎస్సై వెంకటరమణ పరిశీలించారు నది సమీపానికి ఎవరు వెళ్లకుండా జాగ్రత్తలు తెలియజేయాలని సిఐ పోలీస్ సిబ్బందికి సూచించారు గత రెండు రోజులుగా కుందునదిలో నీటి ప్రవాహం ఎక్కువగా ప్రవహిస్తుంది పరివాక ప్రాంతంలో కుందు వరద నీరు పంట పొలాల్లోకి వచ్చాయని రైతులు తెలిపారు సాయంత్రానికి కుంద ఉన్నది వరద ప్రవాహం తగ్గుముఖం పట్టింది నంద్యాల జిల్లా పై తట్టు ప్రాంతాల్లో వర్షాలు తగ్గుముఖం పడితే కుందు ప్రవాహం సాధారణ స్థితికి చేరుకుంటుందని ఇరిగేషన్ అధికారులు తెలిపారు

# సమాజానికి మంచి చేసే వార్తలను అందించాలి






## రాష్ట్ర పరిశ్రమలు వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి టి.జి.భరత్

## మంచిని గుర్తించి చెడు జర్నలిజం కు స్వస్తి పలకాలి

## ఆంధ్రప్రదేశ్ సి ఆర్ మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** ..సమాజానికి మంచి చేసే వార్తలను అందించాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి టి.జి. భరత్ పేర్కొన్నారు.శనివారం మౌర్య హెూటల్ లోని పరిణయ సమావేశ మందిరంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సి ఆర్ ప్రెస్ అకాడమీ మరియు ఏపీడబ్ల్యూజే సంయుక్తంగా కర్నూలు జిల్లా విలేకరుల పునఃశ్చరణ తరగతులు నిర్వహించిన సందరరేగా ప్రారంభ సమావేశం లో మంత్రి టి.జి. భరత్ పాల్గొన్నారు... ఈ సందరరేగా మంత్రి మాట్లాడుతూ ప్రస్తుతం ఏ ఐ వంటి సాంకేతికత పరిజ్ఞానం అందుబాటు లోకి వచ్చిందని, దీనిని జర్నలిజం రంగంలో వినియోగించుకొని సమాజాభివ ృద్ధికి తోడ్పడేలా సమాచారాన్ని అందించాలని కోరారు. విలేకరులకు పునశ్చరణ తరగతులు నిర్వహించడం చాలా మంచి విషయం అని, యువ జర్నలిస్టులకు అనుభవం కలిగిన జర్నలిస్టులచే జర్నలిజం తరగతులు నిర్వహించడం వల్ల వ ృత్తిలో మెరుగుదల సాధించగలుతారని తెలిపారు..ప్రస్తుత కాలంలో సోషల్ మీడియా లో ఇబ్బడి ముబ్బడిగా సమాచారం ఉంటోందని, అందులో కొంత అవాస్తవాలు కూడా ఉంటాయన్నారు.. ఈ నేపథ్యంలో ప్రజలకు మంచి సమాచారాన్ని అందించాలని మంత్రి సూచించారు. ఆంధ్ర ప్రదేశ్ సిఆర్ మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్ మాట్లాడుతూ... 1996లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో మీడియా అకాడమీ ని అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు జర్నలిజంలో నాణ్యతను పెంచడానికి ఏర్పాటు చేశారని తెలిపారు. 2014 లో రాష్ట్రం రెండు గా విడిపోయిన తర్వాత రెండు రాష్ట్రాలకు మీడియా అకాడమీ లు ఏర్పడ్డాయని, విశాలాంధ్ర పత్రిక లో దాదాపు 30 సంవత్సరాలు పైగా జర్నలిస్ట్ గా పనిచేసి స్వర్గస్తులైన చక్రవర్తుల రాఘవాచారి పేరుతో సి ఆర్ మీడియా అకాడమీ గా పేరు మార్పు చేసి జర్నలిస్టులకు మెలకువలు అందించడం జరుగుతోందన్నారు. మనిషి ఎప్పటికీ నిత్య విద్యార్థి అని, ఎప్పటికప్పుడు వ ృత్తి నైపుణ్యాలు పెంచుకోవాల్సిన అవసరం చాలా ఉందన్నారు. ఇంటర్నెట్ వచ్చిన తర్వాత సోషల్ మీడియా విస్త ృతంగా అభివ ృద్ధి చెందిందని, తద్వారా ప్రజలందరూ జర్నలిస్టులుగా సమాచారాన్ని అందిస్తున్నారన్నారు. ఇందులో మంచి , చెడు రెండూ ఉన్నాయని తెలిపారు. సమాజంలో జరుగుతున్న మంచిని ప్రజలకు తెలియజేయడంతో పాటు చెడును సరిదిద్దే దిశగా వార్తలను రాయడం జర్నలిస్టుల కర్తవ్యమని స్పష్టం చేశారు. ఈ పునశ్చరణ తరగతులు జర్నలిస్టుల నైపుణ్యాలు పెంచడానికి, సమాజంలో పాజిటివ్ జర్నలిజం బలోపేతానికి ఉపయోగపడతాయని ఓ ఆంధ్రప్రదేశ్ సి ఆర్ మీడియా అకాడమీ చైర్మన్ తెలియజేశారు. షేక్ కరీముల్లా బ ృందం చిన్నారులు సాంస్క ృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. అనంతరం డెస్క్ కో ఆర్డినేషన్ అంశంపై కర్నూలు ఆంధ్ర జ్యోతి ఎడిషన్ ఇంచార్జి నవీన్ నాయుడు , ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ అంశంపై సీనియర్ జర్నలిస్ట్, ఏఐ ట్రైనర్ విజయ్ కుమార్ శిక్షణ ఇచ్చారు. సమావేశంలో సిఆర్ మీడియా అకాడమీ సెక్రటరీ మణిరామ్,ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు ఐవీ సుబ్బారావు, ఉపాధ్యక్షులు కొండప్ప, జాతీయ సభ్యులు వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్, కార్పొరేట్ కళాశాలలపై చర్యలు తీసుకోండి

**సెలవు దినాలల్లో కళాశాలను నడుపుతున్నటివంటి వాటిపై చర్యలు తీసుకోండి.**

**కార్పోరేట్,ప్రవేట్ కళాశాలల పై చర్యలు తీసుకోండి పిడిఎస్ఓ.**

**స్థానిక ఆదోని పట్టణంలో కార్పోరేట్, ప్రవేట్ కళాశాల ముందు ధర్నా కార్యక్రమం.**



**ఆదోని పల్లె వెలుగు సెప్టెంబర్ 13** ఆదోని పట్టణంలోని పలు కళాశాలలో ప్రభుత్వాన్ని నిబంధనలను ఉల్లంఘిస్తూ ఈరోజు విద్యార్థులకు తరగతులు నిర్వహించడంపై పి డి ఎస్ ఓ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించడం అయినది. కార్యక్రమాన్ని ఉద్దేశించి డివిజన్ కార్యదర్శి శివ పట్టణ కార్యదర్శి రాజేష్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ కళాశాలను నడుపుతున్న కూడా అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు ఇవాళ అనేక రకాలుగా సెలవు దినాల్లో కూడా చదువు చదువు అంటూ విద్యార్థులకు చదువుల పేరుతో ఒత్తిడి చేస్తూ సెలవు దినాల్లో కూడా కళాశాల ను కొనసాగించడం చాలా దారుణం కావున విద్యార్థులకు చదువు అనే ఒత్తిడి లేకుండా విద్యార్థులకు చదువుతోపాటు ఆరోగ్యం కూడా చాలా అవసరం విద్యార్థులకు ఒత్తిడి లేని చదువును అందించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంస్థగా కోరుతున్నాం అలాంటి ఒత్తిడి విద్యార్థులకు లేకుండా చూడాల్సిన అవసరం అధికారులకు ఎంతైనా ఉందని ఈ సందరరేగా గుర్తు చేస్తున్నాం లేనియెడల ఆధికారుల ఆఫీసుల ముందు ఆందోళనలు చేపడతామని తెలియజేస్తున్నాం ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరి స్వామి సమర్థ ,వసంత ,రాజు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యామ్నాయ స్మశాన రోడ్ కి కనీసం మట్టి నైన వేయండి

**కనేకల్ గ్రామ స్మశాన వాటిక రోడ్డును పరిశీలించిన సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు.**



**ఆదోని పల్లె వెలుగు సెప్టెంబర్ 13** ఈరోజు ఆదోని మండలం గణేకల్లు గ్రామంలో స్మశాన వాటిక రోడ్డు, డీలర్ పంపాపతి రేషన్ షాప్ దగ్గర రోడ్లను సిపిఎం పార్టీగా పరిశీలన చేయడం జరిగింది. ఈ సందరరేగా సిపిఎం పార్టీ మండల కార్యవర్గ సభ్యుడు బి.వీరారెడ్డి డివైఎఫ్ఐ మండల కమిటీ సభ్యుడు ఎం చిరంజీవి లు మాట్లాడుతూ గ్రామంలో రోడ్ల పరిస్థితి చాలా అధ్వానంగా ఉంది అదేవిధంగా స్మశానానికి వెళ్లే ప్రత్యామ్నాయ రోడ్డులో కూడా గుంతలు గుంతలుగా ఏర్పడి అంత్యక్రియలకు వెళ్లే సందరరేలో పూర్తిగా ఇబ్బందులు పడే పరిస్థితి చూస్తున్నాము.అంత్యక్రియలకు వచ్చిన బంధువులు, ఇతర గ్రామాల ప్రజలు వారు కూడా పాలకుల అధికారుల నిర్లక్ష్యాన్ని ఎండ కడుతున్నారు, అదేవిధంగా పంచాయతీ మోటార్ నుంచి నాలుగు సిస్టెన్స్ లకు నీళ్లు ఇవ్వండని అధికారుల, పాలకుల ద ృష్టికి సిపిఎం పార్టీగా అనేకసార్లు విజ్ఞప్తి చేసిన చెవిటి వాని ముందు శంఖం ఉదినట్టుగా ఉంది. స్థానిక ఎమ్మెల్యే అయితే గాలిలో మేడలు కడుతూ అబద్ధాలను నిజాలుగా చెబుతూ ప్రచారం చేసుకుంటున్నాడు, కనీసం గ్రామాల్లో ప్రజలు మౌలిక సదుపాయాలు కల్పించండి అని అడిగితే కూడా చేయని ఎమ్మెల్యే మనకు అవసరమా అని సిపిఎం పార్టీగా మేము అడుగుతున్నాం. ఈ యొక్క సమస్యలను పరిష్కరించకపోతే గ్రామంలో ప్రజలందరిని సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేయడానికి సిద్ధపడతామని సిపిఎం పార్టీగా డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో ఆ కాలనీవాసులు తిమ్మప్ప,ఉసేని, బీమా, రాజు, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## కీర్తిశేషులు టీచర్ కుర్రపాటి రామయ్య ఐదవ వర్ధంతి

## తుది శ్వాస వరకు కార్మికుల సమస్యలపై అలుపెరుగని పోరాటాలు చేసిన యోధుడు.



**ఆదోని పల్లె వెలుగు సెప్టెంబర్ 13** ఏఐటీయూసీ సీనియర్ నాయకులు కొదారి మిల్లు లో కార్మికుల సమస్యలపై అలుపెరుగని పోరాటాలు నిర్వహించిన కీర్తిశేషులు కొర్రపాటి టీచర్ రామయ్య ఐదవ వర్ధంతి సందరరేగా స్థానిక సిపిఐ కార్యాలయంలో ఏఐటీయూసీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా. నివాళులుఅర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఏఐటీయుసీ జిల్లా సహాయ కార్యదర్శి ఓబి నాగరాజు అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కే లక్ష్మి రెడ్డి ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు కే అజయ్ బాబు ఏఐటీయూసీ పట్టణ అధ్యక్షులు వైటి భీమేష్ ప్రధాన కార్యదర్శి బి వెంకన్న సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు సుదర్శన్ మండల కార్యదర్శి కల్లుబావి రాజు పార్టీ పట్టణ సహకార దర్శి లక్ష్మీనారాయణ ఏఐటీయూసీ జిల్లా సమితి సభ్యులు సి. హుసేని ఎస్. షేక్షావలి రైతు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మధిర ఎల్లప్ప కొత్తూరు గంగన్న తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం గురించి నాయకులు మాట్లాడుతూ 1956వ సంవత్సరం నుండి మరణ%శీ% వరకు పార్టీ కోసం సంఘటిత అసంఘటిత కార్మికుల సమస్యల కొరకు నిరంతరం పరితపిస్తూ పార్టీ నిర్మాణంలో భాగంగా తన జీవిత%శీ% అంకితం చేసిన టీచర్ రామయ్య సేవలు చిరస్మరణీయమని కొనియాడారు.

## మోడీ గారి పుట్టినరోజు సందర్భంగా సేవా కార్యక్రమాలు.

## బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఉట్టి శ్రీనివాసులు.

**కడప ఇంచార్జ్ సెప్టెంబర్ 13 పల్లె వెలుగు** భారత ప్రధాని నరేంద్ర మోడీ గారి పుట్టినరోజు సందరరేగా ఈనెల 17వ తారీకు నుండి అక్టోబర్ నెల రెండవ తారీకు వరకు ప్రతిరోజు సేవా కార్యక్రమాలు చేయాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ నిర?యించినది.బూత్ స్థాయి నుండి మండల స్థాయి వరకు జిల్లా స్థాయి వరకు రాష్ట్ర స్థాయి వరకు వివిధ సేవా కార్యక్రమాలు చేయాలని రాష్ట్ర శాఖ నిర?యం మేరకు కడప జిల్లాలో భారతీయ జనతా పార్టీ ఆఫీసు నందు బిజెపి శ్రేణులతో కలిసి సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ యొక్క సమావేశానికి బిజెపి కడప జిల్లా అధ్యక్షులు శ్రీ జంగిటి వెంకటసుబ్బారెడ్డి గారు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ పోతుగుంట రమేష్ నాయుడు గారు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. వీరు కార్యకర్తలకు సూచనలు చేస్తూ నరేంద్ర మోడీ గారి పుట్టినరోజు జరుపుకోవడం మన అందరి అద ృష్టమని చెబుతూ ఆసుపత్రి పరిసరాలలోనూ, పాఠశాల పరిసరాలలోనూ, దేశ నాయకుల విగ్రహాలు యందు, పార్కుల యందు మొదలగు బహిరంగ ప్రదేశాలలో స్వఛభారత్ కార్యక్రమం చేయాలని చెప్పారు. చెట్టు నాటి పర్యావరణాన్ని పెంచాలని, రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయాలని, మేధావుల చేత సమావేశాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఇతర పార్టీల నాయకుల పుట్టినరోజులకు చేసే కేకులు కట్ చేసుకోవడం,టపాసులు పేల్చడం వంటి కార్యక్రమాలు భారతీయ జనతా పార్టీలో ఉండవని చెప్పారు. భారతీయ జనతా పార్టీలో చేసే అన్ని కార్యక్రమాలు సమాజ హితం కోసం,పర్యావరణ రక్షణ కోసం, దేశ సౌభాగ్యం కోసమే ఉంటాయని చెప్పారు. ఈ యొక్క కార్యక్రమానికి జిల్లా కో కన్వీనర్లు అయినటువంటి బీరం సుబ్బారెడ్డి గారు, పాలెం సురేష్ కుమార్ రెడ్డి గారు, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు శ్రీ తిప్పలూరి రామ సుబ్బారెడ్డి గారు, జిల్లావ్యాప్తంగా నిర?యించినటువంటి మండల కమిటీలు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొత్తపల్లి లక్ష్మీనారాయణ రెడ్డి గారు, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు బొమ్మన విజయ్ గారు, బిజెపి రాష్ట్ర మాజీ కార్యదర్శి బాలక ృష? యాదవ్ గారు, సీనియర్ నాయకులు వి వి చలపతి గారు,బిజే వైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మనోహర్ రెడ్డి గారు,ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమనాచారి గారు, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.




## ఎత్తిపోతల పథకం పనులు ప్రారంభం భూమి పూజ చేసిన బద్వేల్ టిడిపి ఇన్చార్జ్ రితీష్ రెడ్డి



**కాశినాయన మండలంలో 13 సెప్టెంబర్ (పల్లె వెలుగు)** కాశినాయన మండలంలోని ఇటుకలపాడు , సావిశెట్టిపల్లె , కొండరాజు పల్లె ,వరికుంట్ల గ్రామాల చెరువులకు బ్రహ్మ సాగర్ ఎడమ కాలువ నుండి లిఫ్ట్ ద్వారా చెరువులకు నీరు నింపేందుకు ప్రారంభించిన బద్వేల్ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ రితీష్ రెడ్డి మరియు బద్వేల్ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జ రోషన్న, బద్వేల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ నరిశెట్టి సుప్రజ కాంట్రాక్టర్ పద్మనాభ రెడ్డి లు కలసి సావిశెట్టిపల్లె దగ్గర శంకుస్థాపన చేసి పనిని ప్రారంభించారు అనంతరం బద్వేల్ నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ రితీష్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ కాశినాయన మండలంలో తెలుగు గంగ కాలువకు ఎగువన ఉండే గ్రామాల ప్రజలకు ఐదువేల ఎకరాలకు నీరు అందించడమే లక్ష్యమని అంతేకాకుండా రైతులు ఎలాంటి ఇబ్బంది పడకుండా ఉండాలంటే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం రైతుల అద ృష్టమని కాశినాయన మండలంలో ఎమ్మెల్సీ సొంత మండలం అయినప్పటికీ ఆయన చేసింది ఏమీ లేదు అని ప్రజలను మభ్యపెట్టడం తప్పితే ఆయన ఏమి చేయలేదన్నారు ఈ లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు రైతులందరూ కాంట్రాక్టర్ కు సహకరించి పనులకు ఎటువంటి ఆటంకం కలగకుండా దగ్గర ఉండి ప్రభుత్వానికి చెడ్డ పేరు రాకుండా చూసుకోవాలని తెలుగు గంగ డి ఈ శ్రీకాంత్ రెడ్డి మరియు ఏఈ రమణారెడ్డిలకు సూచించారు రితీష్ రెడ్డిని విలేకరులు కత్తెరగండ్ల శివాలయం గురించి మీరేమంటారు అంటే నాకు డాక్యుమెంట్ ఇవ్వండి నేను ప్రెస్ మీట్ పెడతాను అని రితీష్ రెడ్డి చెప్పారు అంతేకాకుండా ఓబులాపురం నుండి వరికుంట్ల వరకు రోడ్డు చాలా అజ్ఞానమైన పరిస్థితుల్లో ఉన్నదని కంప చెట్టు తొలగించాలని అడగ్గానే వెంటనే తొలగిస్తామని ఆయన హామీ ఇచ్చినారు ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ జోగ్గారిపల్లె తిరుమలరెడ్డి , డిప్యూటీ తాసిల్దార్ రవిశంకర్, కాశినాయన మండలం ఎస్సై యోగేంద్ర, పోరుమామిళ్ల బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు నాగేంద్ర , కాశినాయన సొసైటీ చైర్మన్ బంగారు గురువిరెడ్డి , బసిరెడ్డి రవీంద్రారెడ్డి . మురుకుటి వేణుగోపాల్ రెడ్డి. డీలర్ జగదీశ్వర్ రెడ్డి సర్పంచ్ ఖాజావలి, మాజీ మార్కెట్ చైర్మన్ చెన్న రాయుడు, పోరుమామిళ్ల టిడిపి నాయకులు చిన్న వెంకటసుబ్బయ్య, క ృష?రెడ్డి, ఎంపిటిసి రమణ, ఇటుకులపాడు డీలర్ నాగేష్ , సుబ్బారెడ్డి, , పంగా రవీంద్రారెడ్డి, కోడిగుడ్లపాడు శ్రీనివాసులు రెడ్డి, దున్నెపు క ృష?రెడ్డి , విజయ్ రెడ్డి , వడ్డమాను విజయ కుమార్ రెడ్డి, రోహిత్ రెడ్డి పోలీస్ కానిస్టేబుల్ వెంకట సుబ్బయ్య ,సుబ్బరాయుడు మరియు టిడిపి నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## ఎమ్మెల్యేల ఫిరాయింపు అంశంపై స్పందించిన మహేశ్ కుమార్ గౌడ్

ఎమ్మెల్యేల ఫిరాయింపు అనేది స్పీకర్ పరిధిలోని అంశమని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేలుగా గెలిచి కాంగ్రెస్‌లో చేరిన పది మంది ఎమ్మెల్యేలు రాజీనామా చేయాలన్న బీఆర్ఎస్ డిమాండ్‌పై ఆయన స్పందిస్తూ, ఈ విషయాన్ని స్పీకర్ చూసుకుంటారని పేర్కొన్నారు.గాంధీ భవన్‌లో నిర్వహించిన యూత్ కాంగ్రెస్ స్థాయి విస్త ృత సమావేశంలో ఆయన మాట్లాడుతూ, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు మానసికంగా ఒక్కటయ్యాయని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై సీబీఐ విచారణ నుంచి తప్పించుకోవడానికి కేసీఆర్ బీజేపీ పెద్దల ముందు మోకరిల్లారని ఆరోపించారు. రాహుల్ గాంధీని ప్రధానిగా చేయడమే లక్ష్యంగా యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## శ్రీ రామకృష్ణ డిగ్రీ కళాశాల నందు ఈనెల 15వ తేదీ క్యాంపస్ ప్లేస్మెంట్ డ్రైవ్.

## కళాశాల చైర్మన్ ప్రొఫెసర్ జి రామకృష్ణారెడ్డి.

**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాల పట్టణంలోని శ్రీ రామక ృష? డిగ్రీ కళాశాల (ఎస్బిఐ) సోమవారం అనగా 15.09.2025 క్యాంపస్ నందు ప్లేస్మెంట్ డ్రైవ్ జరుగుతుందని కళాశాల చైర్మన్ ప్రొఫెసర్ జి. రామక ృషా?రెడ్డి తెలిపారు. ఈ సందరరేగా నిర్వహించిన పత్రిక సమావేశంలో ఆయన మాట్లాడుతూ బెంగళూరు పట్టణంలోని కె 12 టెక్నో సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థ శ్రీ రామక ృష? విద్యాసంస్థల విద్యార్థుల కోసం ప్లేస్మెంట్ డ్రైవ్ నిర్వహిస్తున్నారు. ఇందులో ఎంపికైన విద్యార్థులకు సంవత్సరానికి 3 లక్షల వేతనంతో పాటు 1.5 లక్ష రూపాయల వరకు ఇతర ప్రయోజకాలు ఉంటాయని విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచాలని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ కేబీవీ సుబ్బయ్య మాట్లాడుతూ ఈ క్యాంపస్ ప్లేస్మెంట్ కు 2025వ సంవత్సరం వరకు ఏదేని డిగ్రీ పూర్తి చేసిన ఈ కళాశాల విద్యార్థులతో పాటు 2026వ సంవత్సరంలో పూర్తి చేయబోతున్న విద్యార్థులు అనగా ఇప్పుడు తృతీయ సంవత్సరంలో ఉన్న విద్యార్థులు అర్హులు అని అటువంటి విద్యార్థులు అందరూ 15వ తేదీన జరగబోయే ఈ క్యాంపస్ ప్లేస్మెంట్ ని సద్వినియోగపరచుకోవాలని తెలిపారు. కళాశాల ప్లేస్మెంట్ ఆఫీసర్ ఎం. ఇంతియాజ్ అహ్మద్ మాట్లాడుతూ బెంగళూరు పట్టణంలోని కె 12 టెక్నో సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ అనే కంపెనీ బిజినెస్ డెవలప్మెంట్ అసోసియేట్ అనే ఉద్యోగం కొరకు శ్రీ రామక ృష? డిగ్రీ కళాశాల ఎస్బిఐ కాలనీ నందు 2025వ సంవత్సరానికి ముందు డిగ్రీ పూర్తి చేసిన వారితో పాటు ప్రస్తుత ఫైనల్ ఇయర్ లోని విద్యార్థులు కూడా పాల్గొనే అవకాశం కల్పిస్తుందని, ఇందులో ఎంపికైన విద్యార్థులు భారతదేశంలోని అన్ని బ్రాంచులలో పనిచేయడానికి సిద్ధంగా ఉండాలని, దానికోసం సంవత్సరానికి మూడు లక్షల జీతంతో పాటు 1.5 లక్షల అదనపు ప్రయోజనాలు పొందడానికి అవకాశం కల్పిస్తున్నారని, ఇందుకోసం విద్యార్థులు వారి విద్యార్హతలు తెలిపే రెజ్యూమ్ తీసుకుని హాజరు కావాలి అని తెలిపారు . ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ ప్రొఫెసర్ జి. రామక ృషా?రెడ్డి , ప్రిన్సిపల్ కేబీవి సుబ్బయ్య , సీనియర్ ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ యు వి ఎస్ కుమార్, కె. సంపత్ కుమార్ ఎం. ఇంతియాజ్ పాల్గొన్నారు.



# కాలువ నిండా నీళ్లు ఉన్నా రైతుల కంట్లో కన్నీళ్లు





## అధికారుల నిర్లక్ష్యంతో ఇరుపయోగంగా మారిన 17 కోట్ల లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్

**కలసపాడు మండలం సెప్టెంబర్ 13 (పల్లె వెలుగు)**– సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర మండిపాటుఅధికారుల నిర్లక్ష్యంతో నిరుపయోగంగా మారిన తెల్లపాడు ఎత్తిపోతల పథకంను మరమ్మత్తులు చేసి వారంలోగా చెరువులకు నీళ్లు అందించకపోతే సిపిఐ పక్షాన ఆందోళన ఉద ృతం చేస్తామని జిల్లా కార్యదర్శి గాలి చంద్ర హెచ్చరించారు. శనివారం స్థానిక సిపిఐ నాయకులు కార్యకర్తలు రైతులతో కలిసి కలసపాడు మండలంలోని తెల్లపాడు సమీపంలోని తెలుగు గంగ కాలువపై మరమ్మత్తులకు నోచుకోక నిరుపయోగంగా ఉన్న ఎత్తిపోతల పథకమును సందర్శించిన సందఠరేగా గాలి చంద్ర మాట్లాడుతూ, కడప జిల్లాలో మారుమూల ప్రాంతమైన కలసపాడు మండలంలోని తెల్లపాడు గ్రామపంచాయతీలోని తెల్లపాడు, ఎగువతంబళ్లపల్లె,ఎగువరామాపురం గ్రామపం చాయతీల పరిధిలోని తడుకు చెరువు,తిక్కమ్మ చెరువు, మేలకుంట చెరువు,రంపకుంట చెరువు, దూలవారిపల్లె చెరువు,కొండపేట కొత్తచెరువులకు నీటిని నింపడం కోసం సుమారు 17 కోట్ల రూపాయల ప్రజాధనంతో చేపట్టిన ఎత్తిపోతల పథకం అధికారుల నిర్లక్ష్యం కారణంగా రెండు నెలల నుంచి నుంచి పనిచేయక చేయక కాలువనిండా నీళ్లు పోతున్న చెరువులలో మాత్రం చుక్కనీరు లేక రైతులు లబోదిబోమని నెత్తినోరు కొట్టుకుంటుంటే, మరమ్మత్తులు చేసి వినియోగంలోకి తేవాల్సిన ఇరిగేషన్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సిగ్గుచేటు అన్నారు. సుమారు 15 గ్రామాలకు సంబంధించినటువంటి రైతులు,రైతు కూలీలకు సంబంధించిన అతి ముఖ్యమైన తాగునీరు,సాగునీరు సమస్యనే పట్టించుకోకపోవడమే కాక, లిఫ్ట్ ఇరిగేషన్ కి వెళ్లే దారిపై ఉన్న కంప చెట్లను కూడా తొలగించకపోవడం అధికారుల నిర్లక్ష్య వైఖరికి నిలువెత్తు నిదర్శనం అన్నారు. ఎత్తిపోతల పథకం నకు సంబంధించిన ట్రాన్స్ఫార్మర్ కాలిపోవడంతో పాటు, మోటారు మరమ్మత్తులకు గురై రెండు నెలలు కావస్తుంటే ఇరిగేషన్ అధికారులు కానీ,ఈ ప్రాంత ప్రజా ప్రతినిధులు కానీ ఏమాత్రం స్పందించకుండా తాత్సారం చేస్తే ఇక చెరువులకు నీళ్లు ఎప్పుడు అందిస్తారు?రైతులు ఎప్పుడు పైర్లు పెట్టుకుంటారు?ఈలోగా కాలువకు నీళ్లు నిలుపుదల చేస్తే ఈ సంవత్సరమంతా ఈ 15 గ్రామాల ప్రజలు కరువు కాటకాలతో తాగు, సాగునీటికి తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుంది. కావున ప్రజల అత్యవసరమైన ఈ సమస్యపై ద ృష్టి సారించి వెంటనే కాలిపోయిన ట్రాన్స్ఫార్మర్ స్థానంలో కొత్త ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయడంతో పాటు,మరమ్మతులకు గురైన మోటార్లను కూడా రిపేరు చేసి వెంటనే తడుకు చెరువు,తిక్కమ్మచెరువు,మేలకుంట చెరువు,రంపకుంట చెరువు, దూలంవారిపల్లె చెరువు, కొండపేట కొత్తచెరువు తదితర చెరువులకు నీరు నింపి రైతులను,రైతు కూలీలను, పశు సంపదను ఆదుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీగా మేము డిమాండ్ చేస్తా ఉన్నాం.అలా కాక ఈ విషయంపై ప్రభుత్వం,ఇరిగేషన్ అధికారులు స్పందించకుండా ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తే మాత్రం రైతుల పక్షాన ఈ ప్రాంత ప్రజల పక్షాన, రైతు కూలీల పక్షాన పెద్ద ఎత్తున ఉద్యమం చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బాలు,రైతు సంఘం జిల్లా కార్యదర్శి భాస్కర్,ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్,మండల కార్యదర్శి సునీల్,ఏరియా కార్యవర్గ సభ్యులు వెంకటరమణ,రవికుమార్, కేశవ,నాగరాజు, నాగేష్,జి.ఎల్. నరసింహ,రవి,జాకోబ్, మండల నాయకులు రామాపురం భాష, రమణారెడ్డి మరియు అధిక సంఖ్యలో పార్టీ కార్యకర్తలు రైతులు రైతు కూలీలు మహిళలు పాల్గొన్నారు.

## నాయి బ్రాహ్మణ వారి సమస్యలను శ్రేష్ఠ భారతి పత్రిక ద్వారా స్పందించిన అధికారులు



**పోరుమామిళ్ల మండలం సెప్టెంబర్ 13( పల్లె వెలుగు)** పోరుమామిళ్ల లో ఉన్న నాయి బ్రాహ్మణ వారు దరిదాపు 1000 కుటుంబాలు నివసిస్తూ ఉన్నారు అయితే ఈ మధ్య వచ్చిన వార్త పరంగా అధికారులు వెంటనే స్పందించి ఆయా కులవ ృత్తులు చేసుకునేవారికి న్యాయం చేయాలని మిగతావారు కూడా ఎవరు ఏ కులవ ృత్తి చేస్తున్నారు వారు ఆ కులవ ృత్తి పరంగా ఉండాలని తెలియపరచి ఈమధ్య వచ్చిన పత్రిక పరంగా మరియు మీడియా పరంగా వార్తలు వచ్చిన సందఠరేలో వెంటనే స్పందించి తగు న్యాయం చేశారని ఆయా కుల సంఘాల ప్రజాసంఘా నాయకులు తెలియజేశారు ఇందులో ముఖ్యంగాఆ కుల సంఘ నాయకులు మరియు వాళ్ళ స్నేహితులు అందరూ కలిసి పత్రిక విలేకరులకు మరియు నేషనల్ హ్యూమన్ రైట్స్ మానవ హక్కుల సంఘం అధ్యక్షులు వారికి అందరికీ కూడా క ృతజ్ఞతలు తెలియజేశారు

## దేవస్థానం అభివ ృద్ధి కోసం ఇచ్చాను

- కోటి రూపాయల విలువ చేస్తుంది
- ఆక్రమించడం బాధాకరం
- అప్పన సముద్రం గంగాధరా చారి



**పోరుమామిళ్ల, సెప్టెంబర్13 : (పల్లె వెలుగు)** మండలంలోని రంగ సముద్రం గ్రామపొలం సర్వే నెంబర్ 930/2లో 3.50 ఎకరాలు మా పూర్వీకుల నుండి వచ్చిందని, అందులోని కొంత భూమి ఆక్రమణలకు గురైందని న్యాయం జరగాలని అప్పన సముద్రం గంగాధరాచారి శనివారం మీడియా సమావేశంలో చెప్పడం జరిగింది. ఈ సందఠరేగా గంగాధరాచారి మాట్లాడుతూ...నా పూర్వీకుల నుండి సంక్రమించిన సర్వేనెంబర్ 930/2 లోని 3.50 ఎకరాల భూమిలో 2ఎకరాలు మా అన్న పిల్లలతో కలిసి 2002 లో అమ్ముకోవడం జరిగిందని, మరో 90 సెంట్ల భూమిని కూడా ఇండ్ల రామక ృషా?రెడ్డికి అమ్మగా ఆయన 2012 లో దాన్ని కల్లూరి రమణారెడ్డి ( కరెంటు రమణారెడ్డి)కి అమ్మడం జరిగిందని తెలిపారు. మిగిలిన స్థలంలో 35 సెంట్లు నా ఇష్టపూర్వకంగా కత్తెరగండ్లలోని శివాలయంకు ఇవ్వడం జరిగిందని, ఈ స్థలాన్ని అమ్మి శివాలయం అభివ ృద్ధికి వెచ్చించమని కోరానన్నారు. ఇంకా 25 సెంట్లు భూమి వుండాలని ఆచారి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శివాలయంకు ఇచ్చిన 35 సెంట్లు ఇంకా మిగిలివున్న 25 సెంట్లు మొత్తం 60 సెంట్ల భూమిని కల్లూరి రమణారెడ్డి (కరెంటు రమణారెడ్డి) ఆక్రమించుకొని వెంచర్ వేసుకున్నాడని ఆచారి బాధను వ్యక్తం చేస్తున్నాడు. భూమి లేకున్నా ఎక్కువగా చూపించి అమ్మి మోసం చేశావంటకదా అని విలేఖరులు అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఎక్సెస్ చూపించేందుకు నేను రాజకీయ నాయకుణి? కాదని, వ్యాపార దిగ్గజాన్ని కాదని సాధారణ పౌరుణి? అని సమాధానం ఇచ్చారు గంగాధరాచారి. నేను మోసం చేస్తే మోసపోయేంత అమాయకుడా రమణారెడ్డి అన్నారు. నాదగ్గర వున్న రికార్డుల ప్రకారమే దేవస్థానం అభివ ృద్ధి కోసం ఇచ్చానన్నారు. ఇండ్ల రామక ృషా?రెడ్డికి అమ్మిన డాక్యుమెంట్లు, ఇండ్ల రామక ృషా?రెడ్డి కరెంటు రమణారెడ్డికి అమ్మిన డాక్యుమెంట్లను మీడియాకు చూపించాడు. దేవస్థానం ఛైర్మెన్ భైరిశెట్టి శ్రీనివాసులు మాట్లాడుతూ...సమస్యను తహసీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి ద ృష్టికి తీసుకుపోతే ఆయన మాకు ఏమాత్రం సహకరించడం లేదని, ఒకసారి 3.50 ఎకరాలు, మరోసారి 2.50 ఎకరాలు చూపిస్తూ పూటకోమాట మాట్లాడుతున్నారని వాపోయారు. ఈ కార్యక్రమంలో కత్తెర గండ్ల దేవస్థానం చైర్మన్ బైరిశెట్టి శ్రీనివాసులు, కార్యదర్శి సూరపురెడ్డి వెంకటరమణారెడ్డి, రాఘవేంద్ర రెడ్డి, పోతుగంటి బాలయ్య, చెన్నవరం చెన్నారెడ్డి, రమణారెడ్డితదితరులు .

## కర్నూలు ముజఫర్ నగర్‌లో విస్తృత కార్డెన్ సెర్చ్ ఆపరేషన్

### చట్ట వ్యతిరేక కార్యకలాపాల జోలికి వెళ్లవద్దు: డీఎస్పీ బాబు ప్రసాద్



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కర్నూలు జిల్లాను నేర రహిత జిల్లాగా మార్చాలనే లక్ష్యంతో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు పోలీసులు ప్రత్యేక ద ృష్టి సారించారు. ఈ నేపథ్యంలో శనివారం ముజఫర్ నగర్‌లో పోలీసులు విస్త ృతంగా కార్డెన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు.నాలుగో పట్టణ డీఎస్పీ జె.బాబు ప్రసాద్ ఆధ్వర్యంలో ఈ తనిఖీలు జరిగాయి. నాలుగో పట్టణ సీఐ విక్రమసింహ, ఎస్ఐలు మోహన్ కిషోర్, గోపీనాథ్, రామ మునయ్యలతో పాటు పోలీసు సిబ్బంది ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నారు. ముజఫర్ నగర్‌లోని అనుమానితులు, పాత నేరస్తులు, రౌడీషీటర్లు, సమస్యాత్మక వ్యక్తుల ఇళ్ళల్లో పోలీసులు క్షుణ?ంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందఠరేగా సరైన పత్రాలు లేని నాలుగు బైక్‌లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం డీఎస్పీ జె.బాబు ప్రసాద్ మాట్లాడుతూ, ప్రజలు శాంతిభద్రతలకు సహకరించాలని కోరారు. ఎవరూ చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడవద్దని, నేరాలకు పాల్పడే వారి గురించి సమాచారాన్ని ఎప్పటికప్పుడు పోలీసులకు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. అల్లర్లు, గొడవల జోలికి వెళ్ళవద్దని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. అసాంఘిక శక్తులను అరికట్టడమే లక్ష్యంగా ఈ ఆపరేషన్ నిర్వహించినట్లు తెలిపారు.

## ప్రమాదాలు లేని కర్నూలు జిల్లా లక్ష్యం: డిఐజి కోయ ప్రవీణ్

### ప్రతి శనివారం రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమాలు



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించడమే లక్ష్యంగా కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపీఎస్, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ కీలక నిర?యం తీసుకున్నారు. ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ప్రతి శనివారం జిల్లా వ్యాప్తంగా రోడ్డు భద్రతపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని పోలీసు అధికారులను ఆదేశించారు.శనివారం జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై అధికారులు ప్రజలతో సమావేశాలు నిర్వహించారు. ఈ సందఠరేగా వాహనదారులు విధిగా హెల్మెట్లు ధరించాలని, అతివేగం, ఓవర్‌లోడ్ వంటి ప్రమాదకరమైన డ్రైవింగ్ శైలిని మానుకోవాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం (డ్రంకెన్ డ్రైవ్) వల్ల కలిగే తీవ్ర పరిణామాలను వివరించారు. మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని తల్లిదండ్రులకు ప్రత్యేకంగా సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం వల్ల కేవలం చట్టాన్ని గౌరవించడమే కాకుండా, తమ ప్రాణాలను, ఇతరుల ప్రాణాలను కాపాడినవారు అవుతారని అధికారులు ప్రజలకు స్పష్టం చేశారు. పోలీసుల ఈ ప్రయత్నానికి ప్రజలందరి సహకారం అవసరమని వారు కోరారు.

## పిడుగుపాటుకు వ్యక్తి మ ృతి



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు సెప్టెంబరు 13 :** మండల పరిధిలో ఉన్న సింగవరం గ్రామానికి చెందిన పుష్పరాజ్ (42) అనే వ్యక్తి పిడుగుపాటుతో మ ృతి చెందాడని గ్రామస్తులు తెలిపారు. శనివారం పుష్పరాజు పొలంలో కలుపు పనులు చేస్తూ ఉండగా మధ్యాహ్నం మూడు గంటల ప్రాంతంలో పిడుగుపాటు కారణంగా పొలంలో అక్కడికక్కడే మ ృతి చెందాడు. పుష్ప రాజుకు ఒక కూతురు కుమార్తె ఉన్నారు. పుష్పరాజు పిడుగుపాటుతో మ ృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి. మ ృతుడి శవాన్ని చికిత్స నిమిత్తము నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పుష్ప రాజ్ తెలుగుదేశం పార్టీకి చెందిన కార్యకర్త కావడంతో అతని కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తూ ఉన్నారు

## సీఎంఆర్ఎఫ్ చెక్కును బాధితులకు అందజేసిన ఎమ్మెల్యే



**సి బెళగల్ పల్లెవెలుగు సెప్టెంబర్ 13** సి బెళగల్ మండలం కొత్తకోట గ్రామం చాకలి బజారి అనారోగ్య కారణాల వల్ల హాస్పటల్లో చికిత్స చేయించుకున్నారు అనంతరం ఆర్థిక పరిస్థితులు బాగా లేనందున కోడుమూరు ఎమ్మెల్యేని సహాయం కోరగా స్పందించిన ఎమ్మెల్యే సీఎంఆర్ఎఫ్ పథకం కింద 65,278 రూపాయల చెక్కును ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి బాధిత కుటుంబానికి అందజేశారు సీఎంఆర్ఎఫ్ ఆర్థిక సహాయం పొందిన బాధిత కుటుంబం సీఎం నారా చంద్రబాబు నాయుడుకి కేడిసిసి చైర్మన్ విషు?వర్ధన్ రెడ్డికి కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరికి క ృతజ్ఞతలు తెలియజేశారు

## పేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి

**గూడూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 13** ముఖ్యమంత్రి సహాయ నిధి పేదల పాలిట వరమని, పేద ప్రజలకు ఆర్థిక అండగా సీఎం రిలీఫ్ ఫండ్ నిలుస్తుందని కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి పేర్కొన్నారు. గూడూరు మండలం బూడిదపాడు గ్రామానికి చెందిన వంగూరు నాగేష్ కు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును శనివారం ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి అందజేశారు. ఆపదలో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న సామాన్యులకు ముఖ్యమంత్రి సహాయ నిధి సంజీవిని లాంటిదని అన్నారు. చెక్కును తీసుకున్న బాధితులు సీఎం చంద్రబాబు నాయుడుకి డి విషు?వర్ధన్ రెడ్డికి కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరికి క ృతజ్ఞతలు తెలిపారు



## సాంస్కృతిక కార్యక్రమాలు

దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా) ఈ రోజు (13.09.2025) శ్రీ న ృత్యకళానిలయం, విజయవాడ వారిచే సంప్రదాయ న ృత్యప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది.ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ సంప్రదాయ న ృత్యకార్యక్రమం ఏర్పాటు చేయబడింది.ఈ కార్యక్రమములో వినాయకకౌత్వం, దుర్గాస్తుతి, శివశంభో శివ తాండవ స్తోత్రం తదితర గీతాలకు సత్యానందని, భావన, సుజయరాఘవి, లావణ్య, సంజన తదితరులు న ృత్యప్రదర్శన చేయనున్నారు.కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ న ృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర?ంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా నిర్వహించబడుతున్నాయి. నిత్యకళారాధన కార్యక్రమాలు

## ప్రజా సమస్యలపై ద ృష్టి పెట్టాలి కానీ రాజకీయ మాటలు వద్దు కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ ఇర్ఫాన్ భాష



**ప్రొద్దుటూరు, సెప్టెంబర్ 13: పల్లె వెలుగు** ప్రొద్దుటూరులో ఇటీవల జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశంపై కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ ఎస్. ఇరానే భాష శనివారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందఠరేగా మాట్లాడుతూ కౌన్సిల్ సమావేశంలో చైర్మన్ హాజరై ఉన్నప్పటికీ కమిషనర్ అనూహ్యంగా సభ వదిలి వెళ్లిపోవడాన్ని తీవ్రంగా ఖండించారు. క్వారమ్ సభ్యులు ఉన్న సందఠరేలో సభను నడిపే హక్కు పూర్తిగా చైర్మన్‌దేనని స్పష్టం చేశారు.అయితే ఆ సమావేశంపై ఎమ్మెల్యే వరదరాజు రెడ్డి చేసిన వ్యాఖ్యలు అసంబద్ధమని ఆగ్రహం వ్యక్తం చేశారు. చట్టబద్ధమైన సమావేశానికి చట్టబద్ధత లేదని చెప్పడం ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నమే అని విమర్శించారు. సభ చట్టబద్ధమా కాదా అన్నది ఎమ్మెల్యే మాట్లాడే విషయం కాదని తేల్చిచెప్పారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన సమావేశాన్ని కమిషనర్ వదిలి వెళ్లిపోవడంతో పై అధికారులకు ఫిర్యాదు చేయాల్సి వచ్చిందని, చివరికి గత్యంతరం లేక సభను కొనసాగించాల్సి వచ్చిందని ఇరానే భాష తెలిపారు.అదే సమయంలో స్థానిక ఎమ్మెల్యే వరదరాజు రెడ్డి పై ఆయన ఘాటైన విమర్శలు గుప్పించారు. ప్రభుత్వం ఏర్పడి 16 నెలలు గడిచినా ప్రొద్దుటూరులో ఒక్క అభివ ృద్ధి పని కూడా పూర్తికాలేదు. రాష్ట్ర ప్రభుత్వంనుంచి ఎలాంటి నిధులు తెచ్చుకోలేకపోయారు. రైతులు యూరియా కోసం తంటాలు పడుతున్నా ఎమ్మెల్యే మాత్రం మౌనం వహిస్తున్నారు అని ఆరోపించారు.కౌన్సిల్ సమావేశం వాయిదా పడిపోయి ఉంటే ప్రొద్దుటూరు ఎగ్జిబిషన్ వేలంపాట కూడా జరగకుండా పోయేదని తెలియచేసారు. పట్టణ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ, ప్రజా అభివ ృద్ధే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని ఇరానే భాష స్పష్టం చేశారు.

## శ్రీశైలం మల్లన్న సేవ లో ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నూకసాని



**పల్లె వెలుగు శ్రీశైలం:-** నంద్యాల జిల్లా శ్రీశైలం ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ కుటుంబ సమేతంగా శ్రీశైలక్షేత్రంలో శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శ్రీశైల దేవస్థానం ఈవో శ్రీ ఎం. శ్రీనివాసరావు తో కలిసి, ఏపీ టూరిజం ఆధ్వర్యంలో హరిత రిసార్ట్‌లో జరుగుతున్న పునర్నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందరరేగా చైర్మన్ మారియు %జు.రా% భక్తులకు మెరుగైన వసతులు, ఆధునిక సౌకర్యాలు కల్పించేందుకు అవసరమైన సూచనలు, మార్గదర్శకాలు అందించారు. ఈ కార్యక్రమంలో యూనిట్ మేనేజర్ శ్రీ పవన్ కొణిదెల %ఇ.జు% శ్రీనివాస్ యాదవ్ గారు , రామక ృష? రెడ్డి గారు ,టూరిజం శాఖ అధికారులు, రిసార్ట్ సిబ్బంది పాల్గొన్నారు.



## శ్రీశైలం జలాశయం క్రస్ట్ గేట్లు మరోసారి ఎత్తిన అధికారులు

### శ్రీశైలం డ్యాం కు భారీగా పెరుగుతున్న వరద

### 7 గేట్లను 10 అడుగుల మేర ఎత్తి నీటిని విడుదల చేస్తున్న అధికారులు



**పల్లె వెలుగు, శ్రీశైలం ప్రాజెక్టు :** నంద్యాల జిల్లా శ్రీశైలం డ్యామ్ కు భారీవరద ప్రవాహం కొనసాగుతుంది. దీంతో ప్రాజెక్టు 7 గేటు ను 10 అడుగుల మేర ఎత్తి నాగార్జునసాగర్ నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు డ్యామ్ అధికారులు. ఎగువ పరివాహక ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలతో శ్రీశైలం జలాశయానికి వరద నీరు వచ్చి చేరుతుంది. దీనితో శ్రీశైలం జలాశయం నిండు కుండలా మారింది. ఎగువన ఉన్న జూరాల ప్రాజెక్టు నుంచి 1,62,610 క్యూసెక్కులు నీరు వచ్చి చేరుతుంది, అలాగే సుంకేసుల నుంచి 61,306 క్యూసెక్కులు, హంద్రీనీవా నుంచి 250 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతుంది. మొత్తంగా ఇన్ ఫ్లో 2,24,166 క్యూసెక్కులు గా కొనసాగుతుంది. దీంతో ప్రాజెక్టు 7 రేడియల్ క్రస్ట్ గేట్లను 10 అడుగుల మేర ఎత్తి నాగార్జునసాగర్ కు నీటిని విడుదల చేస్తున్నారు అధికారులు. శ్రీశైలం ప్రాజెక్టు గరిష్ట స్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా ప్రస్తుతం 884.10 అడుగులకు చేరుకుంది. శ్రీశైలం ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటినిల్వ సామర్థ్యం 215.8070 టి.ఎం.సి. లు కాగా ప్రస్తుతం 210.51333 టి.ఎం.సి లు గా ఉంది. ప్రాజెక్ట్ కుడి, ఎడమ జల విద్యుత్ కేంద్రాలలో విద్యుత్ ను ఉత్పత్తి చేస్తున్నారు. ప్రాజెక్టు నుంచి 2,59,914 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

## వాగులు పొంగుతున్నాయి జాగ్రత్త..



**మహానంది, పల్లె వెలుగు** అల్పపీడనం ప్రభావంతో ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాల పట్ల పాలేరు వాగు పారుతోందని, రాకపోకలు సాగించే వాహనదారులు, ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని మహానంది ఎస్సై ఎన్. రామ్మోహన్ రెడ్డి సూచించారు. శనివారం మహానంది ఫారం సమీపంలోని పాలేరు వాగు ప్రవహిస్తున్న ప్రాంతాన్ని ఆయన పరిశీలించారు.ఆయన మాట్లాడుతూ.. పాలేరు వాగుతో పాటు రాళ్లవాగు, బుక్కాపురం వద్ద చెరువు అలుగు ద్వారా నీరు బయటికి వెళ్లే సమయంలో, కూడా జాగ్రత్తలు పాటించాలన్నారు. రాత్రి సమయంలో అధికంగా నీరు ప్రవాహం ఉంటుందని, ఆ సమయంలో దాటడానికి ప్రయత్నించవద్దని తగు సూచనలు చేశారు.

## నంద్యాల జిల్లా నూతన ఎస్పీగా సునీల్ షెరాన్.



**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాల నూతన ఎస్పీగా సునీల్ షెరాన్ బాధ్యతలు చేపట్టబోతున్నారు. ఎస్పీ ల బదిలీలపై రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు పూర్తి చేసి 14 జిల్లాలకు కొత్త ఎస్పీలు, 7 జిల్లాలకు ఎస్పీలుగా కొత్త అధికారులు, మరో 7 జిల్లాలకు ఇతర జిల్లాల నుంచి బదిలీల ప్రక్రియ పూర్తి చేసింది. నంద్యాల జిల్లా ఎస్పీ ఆదిరాజ్ సింగ్ రానా ను బదిలీ చేయగా, నంద్యాల జిల్లా నూతన ఎస్పీగా సునీల్ షెరాన్ నియమించినట్లు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు సమాచారం.

## అయోధ్య, వారాణసీలకు ఆర్టీసీ ప్యాకేజీలు!

### అధికారులకు సంస్థ ఎండీ సజ్జనార్ ఆదేశాలు

ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలైన అయోధ్య, వారాణసీ తదితర ప్రాంతాలకు టూర్ ప్యాకేజీలను వెంటనే అందుబాటులోకి తేవాలని టీఎసఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ అధికారులను ఆదేశించారు. ఆర్టీసీ ఇటీవల ప్రవేశపెట్టిన టూర్ ప్యాకేజీలకు ప్రజల నుంచి మంచి స్పందన వస్తున్నందున కొత్త ప్యాకేజీలను త్వరలోనే అందుబాటులోకి తేవాలని కోరారు. హైదరాబాద్ బాగ్ లింగంపల్లిలోని ఆర్టీసీ కళాభవన్‌లో శనివారం రాష్ట్రస్థాయి విలేజ్, కాలనీ బస్ ఆఫీసర్ల సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా సజ్జనార్ మాట్లాడుతూ.. ఆర్టీసీ సేవలను మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని అధికారులకు సూచించారు. 'యాత్రదానం'లో భాగంగా అనాథలు, నిరాశ్రయులైన వ ృద్ధులు, దివ్యాంగులు, విద్యార్థులను విహారయాత్రలకు తీసుకెళ్లేందుకు డిపోల వారీగా కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు.

## ఆత్మకూరు టౌన్ లో వెంగల్ రెడ్డి నగర్ నందు గ్రామసభ నిర్వహణ.

### ఆత్మకూరు డిఎస్పి రామంజినాయక్ , సీఐ రాము.



**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాల జిల్లాలోని అన్ని స్టేషన్ల పరిధిలో గ్రామసభలు /పల్లె నిద్ర నిర్వహించాలన్న నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్ ఆదేశాలమేరకు ఆత్మకూరు డిఎస్పి రామంజి నాయక్ ఆధ్వర్యంలో ఆత్మకూరు ఇన్స్పెక్టర్ రాము మరియు సిబ్బందితో ఆత్మకూరు టౌన్ లో వెంగల్ రెడ్డి నగర్ నందు గ్రామసభ నిర్వహించడమైనది.ఈ సందరరేగా డిఎస్పి మాట్లాడుతూ సైబర్ క్రైమ్ నేరాలు నియంత్రించాలంటే ముందుగా ప్రజలు స్వీయ నియంత్రణ పాటించాలని, ఎవరైనా సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయినట్లయితే 1930 కి ఫోన్ చేసి తక్షణ సహాయం పొందవచ్చునని తెలియజేశారు.రోడ్డు ప్రమాదాల నియంత్రణలో భాగంగా ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత మరియు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, మోటర్ సైకిల్ పై ప్రయాణించే వారు తప్పనిసరి హెల్మెట్లు ధరించాలని, హెల్మెట్లు ధరించకపోతే అనుకోని విధంగా ఏదైనా ప్రమాదం జరిగితే చనిపోయి ప్రమాదం ఉందని తెలియజేశారు. బాల్య వివాహాల గురించి తెలియజేసి యుక్త వయసు వచ్చేవరకు బాగా చదువుకోవాలని బాల్యవివాహాలు చేసుకోకూడదని, వాళ్ళ వివాహాలు చేసుకోవడం వలన అనారోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని తెలియజేయడమైనది. దొంగతనాలు గురించి తెలియజేసి మీ దగ్గర బంగారు ఆభరణాలు విలువైన వస్తువులు డబ్బులు ఉన్నట్లయితే బ్యాంకు నందు లాకర్లో ఉంచుకోవాలని వారికి తెలియజేయడమైనది. ఎవరికైనా సమస్యలు ఉన్నట్లయితే ముందుగా పోలీస్ స్టేషన్ కు గాని డిఎస్పీ సర్ ఆఫీసుకి గాని పచ్చి పోలీస్ అధికారులను సంప్రదించాలని తెలియజేయడమైనది

## ముస్లిం హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో నిత్యావసర వస్తువుల పంపిణి .



**పల్లె వెలుగు నంద్యాల రూరల్.** నంద్యాల పట్టణంలోని 17వ వార్డ్ విశ్వనగర్ కు చెందిన ఓ నిరుపేద మహిళా వివాహ కార్యక్రమానికి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో,మేము ఉన్నాము అంటూ ముస్లిం హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో శనివారం పేద ముస్లిం మహిళలకు నిత్యావసర వస్తువులను అందజేశారు. ముస్లిం హక్కుల పోరాట సమితి ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు కరాటే మాభాష, గౌరవ అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్, సయ్యద్ హసన్ లను ముస్లిం మహిళ సంప్రదించడంతో వెంటనే స్పందించిన ముస్లిం హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో దాతల ఆర్థిక సహకారం ద్వారా వివాహానికి అవసరమైన నిత్యావసర వస్తువులను అందజేసి ఆదుకోవడం జరిగింది.ఈ సందరరేగా ముస్లిం హక్కుల పోరాట సమితి నాయకులు మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో నిరుపేద ముస్లిం కుటుంబాలకు అండగా వుంటామని తెలిపారు. పేద ముస్లింలు ఎవరైనా విద్యా, వైద్యం,పెళ్లి, ఆర్థిక ఇబ్బందులు ఉన్న ముస్లింలు ముస్లిం హక్కుల పోరాట సమితినీ ఆశ్రఇస్తే , దాతల ఆర్థిక సహకారం ద్వారా పేద ముస్లింలను ఆదుకోవడం జరుగుతుందని తెలిపారు.

## శ్రీవాసపురం వెంకటేశ్వర స్వామి కి ఘనంగా పూజలు



**రుద్రవరం. పల్లె వెలుగు :** రుద్రవరం సమీపంలో వెలసిన శ్రీ వాసాపురం వెంకటేశ్వర స్వామి ఆలయంలో భక్తుల రద్దీతో స్వామికి ఘనంగా పూజలు నిర్వహించారు. శనివారం సందరరేగా ఆలయ ప్రధాన అర్చకులు వారణాసి గోపి శర్మ ఆధ్వర్యంలో వెంకటేశ్వర స్వామికి కుంకుమార్చన, ధూప దీప నైవేద్యాలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజా కార్యక్రమానికి కర్నూలు, నంద్యాల, కడప, ప్రకాశం జిల్లాల నుంచి భక్తులు వేలాదిగా తరలివచ్చి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఆలయంలో తువ్వ పల్లి గ్రామానికి చెందిన కోలాటం బ ృందం చేసిన ప్రదర్శన భక్తులను ఆకట్టుకుంది. పూజా కార్యక్రమానికి హాజరైన భక్తులకు ఆలయ నిర్వాహకులు అల్పాహారము ఏర్పాటు చేశారు.

## నిత్యాన్నదాన పథకానికి విరాళాలు

**మహానంది, పల్లె వెలుగు** మహానంది పుణ్యక్షేత్రంలో నిత్యం భక్తుల కోసం అమలవుతున్న నిత్యాన్నదాన పథకానికి భక్తురాలు విరాళాలు అందజేశారు. శనివారం ఆత్మకూరు వాస్తవ్యులు తోట కేశవ వరప్రసాద్ రూ. 30,000 వేలు, హైదరాబాద్ వాస్తవ్యులు శేషశాయివంశి రూ. 5,150 వేలు,నంద్యాల వాస్తవ్యులు మద్దిలేటి రాజు,రమాదేవిలు రూ. 5000 వేలు విరాళంగా ఆలయ పర్యవేక్షకులు అంబటి శశిధర్ రెడ్డికి అందజేశారు.విరాళంగా అందజేసిన దాతను అభినందించి, బాండు, స్వామివారి ప్రసాదాలు అందజేశారు.



## కర్నూలు నూతన కలెక్టర్‌ను కలిసిన ఎస్పీ

### మర్యాదపూర్వకంగా శుభాకాంక్షలు తెలిపిన ఎస్పీ విక్రాంత్ పాటిల్



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కర్నూలు జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ ఏ.సిరిని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. నగరంలోని స్థానిక స్టేట్ గెస్ట్ హౌస్‌లో జరిగిన ఈ భేటీలో ఎస్పీ విక్రాంత్ పాటిల్... నూతన కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు అభివ ృద్ధి కార్యక్రమాలపై పరస్పరం సహకరించుకోవడం గురించి వారు చర్చించినట్లు సమాచారం.

## జాతీయ లోక్ అదాలత్‌లో 8,122 కేసుల పరిష్కారం

### ఉమ్మడి కర్నూలు జిల్లాల్లో 20 బెంచీల ఏర్పాటుబీ రైతులకు రూ. 84 లక్షల పరిహారం




**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ ఆదేశాల మేరకు శనివారం ఉమ్మడి కర్నూలు, నంద్యాల జిల్లాల్లో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ విజయవంతమైంది. జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ప్రధాన న్యాయమూర్తి జి.కబర్ధి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మొత్తం 8,122 కేసులను పరిష్కరించారు.ట్ట జిల్లా వ్యాప్తంగా మొత్తం 20 బెంచీలను ఏర్పాటు చేసి, కేసులను పరిష్కరించినట్లు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి తెలిపారు. ముఖ్యంగా, శ్రీశైలం ప్రాజెక్టు భూసేకరణలో నష్టపోయిన 60 మంది రైతుల వారసులకు రూ. 83,96,374ల పరిహారాన్ని జిల్లా జడ్జి జి. కబర్ధి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మొదటి అదనపు జిల్లా జడ్జి కమలాదేవి, ఆరవ అదనపు జిల్లా జడ్జి వాసు, సీబీఐ కోర్టు జిల్లా జడ్జి శోభా రాణి, కర్నూలు బార్ అధ్యక్షుడు హరినాథ్ చౌదరి, శాశ్వత లోక్ అదాలత్ చైర్మన్ వెంకట హరినాథ్, రిటైర్డ్ అదనపు జిల్లా జడ్జి లక్ష్మినరసింహారెడ్డి, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి మల్లేశ్వరి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి సరోజనమ్మ, జూనియర్ సివిల్ జడ్జి కిరణ్ కుమార్, కోర్టు మానిటరింగ్ సీఐ రామానాయుడు, న్యాయవాదులు, పాల్గొన్నారు.

## కర్ణాటక మద్యం ధ్వంసం..

### పలు కేసులలో పట్టుకున్న కర్ణాటక మద్యం రోడ్లపైనే ధ్వంసం..... ఎక్సైజ్ సీఐ పి.భార్గవ రెడ్డి..



**పల్లె వెలుగు కోసిగి:** మండల పరిధిలోని ఎక్సైజ్ డిపార్ట్మెంట్ లో పలు కేసులలో పట్టుకున్న కరా?టక మద్యం నేడు డిప్యూటీ కమిషనర్, ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ శ్రీదేవి ఉత్తర్వులు మేరకు అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్, ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ రామక ృషా?రెడ్డి ఆధ్వర్యంలో దాదాపు 63 కేసులలో పట్టుబడిన కరా?టక మద్యం సుమారు 804 లీటర్ల మధ్యాన్ని పంచాయతీ దారుల సమక్షంలో అలాగే ఎక్సైజ్ మరియు కోసిగి పోలీసుల సమక్షంలో ధ్వంసం చేయడం జరిగింది..దీని విలువ సుమారు నాలుగు లక్షల 40 వేల రూపాయలు ఉన్నది.ఈ డమాలిష్ కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ పి. భార్గవ రెడ్డి, వారి సిబ్బంది,కోసిగి పోలీస్ స్టేషన్ ఎస్సై హనుమంత రెడ్డి వారి సిబ్బంది పాల్గొన్నారు.......



## ప్రజల ముంగిటే తపాల సేవలు.. పోస్టల్ యస్పీ జనార్ధన్ రెడ్డి



**పల్లె వెలుగు కోసిగి:** తపాల శాఖలో నూతన టెక్నాలజీ పరిజ్ఞానంతో రూపొందించిన ఐయంఏ 2.%వా% ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో సైతం ప్రజల ముంగిటే తపాల సేవలను అందివ్వడం జరుగుతుందని కర్నూలు జిల్లా పోస్టల్ యస్పీ శ్రీ జనార్ధన్ రెడ్డి గారు తెలిపారు.మంత్రాలయం మండలం తుంగభద్ర ఉప తపాల కార్యాలయంను సందర్శించి,బిపియంలు,ఎబిపియంలతో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా యస్పీ జనార్ధన్ రెడ్డి గారు పాల్గొన్నారు.ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ, ఇప్పటికే తక్కువ ప్రిమియం, ఎక్కువ బోనస్ తో తపాల బీమా,ఐపిపిబి ద్వారా ఖాతాలు తెరవడం, ఏఇపియస్ ద్వారా విత్ డ్రా చేయడం,%+×+% పాలసీలు, %చీూజ×% లింక్ చేయడం వంటి సేవలు అందివ్వడంతో పాటు 2.0 ద్వారా ఇంకా మెరుగైన సేవలను అంటే మీ దగ్గరికే వచ్చి స్పీడ్ పోస్ట్ బుక్ చేయడం,%వఎశీ%,పలు పథకాలకు సంబంధించిన సేవలు అందివ్వడానికి మా తపాల శాఖ వారు అందుబాటులో ఉంటారని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు సబ్ డివిజన్ అధికారి నాగరాజు,యస్పీయం రమేష్,యంఓ దివాకర్, రంగారెడ్డి,గోవిందు,శంకర్ రెడ్డి,పునీత్,మౌనిక,అమ ృత, తేజస్విని,యశ్వంత్,క ృష?, సుమన్,ఖాదర్ భాషా, తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు


# శ్రీరామచంద్ర ప్రభువుల వారు నడయాడిన నేల ప్రొద్దుటూరు ను జిల్లా చేయాలి

## ప్రొద్దుటూరు జిల్లా సాధన సమితి సభ్యులు



**మైదుకూరు సెప్టెంబర్ 13 పల్లె వెలుగు** మైదుకూరు లోని యంపిడిఓ ఆఫీస్ ఆవరణ యందు ప్రొద్దుటూరు జిల్లా సాధన సమితి జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులచే మైదుకూరు తాలూకా ఏపీయన్జీజీఓ అసోసియేషన్ ప్రెసిడెంట్ జి.చంద్రమౌళి ప్రధాన కార్యదర్శి యం.రాఘవయ్య గవర్నమెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ తాలూకా అధ్యక్షులు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు జిల్లా సాధనకు మద్దతుగా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో కన్వీనర్ డాక్టర్ నాగ దస్తగిరి రెడ్డి మాట్లాడుతూ ప్రొద్దుటూరు జిల్లా సాధన సమితికి మద్దతు తెలియజేయ వలసిందిగా కోరారు. సి వి సురేష్ మాట్లాడుతూ చారిత్రాత్మకంగా ప్రొద్దుటూరు యొక్క కీర్తిని,చరిత్రను తెలియచేస్తూ ప్రొద్దుటూరు శ్రీ రామ చంద్రా ప్రభువుల వారు నడయాడిన నేల, స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రముఖ పాత్ర వహించినది అని చెబుతూ ప్రొద్దుటూరు జిల్లా చేయవలసిన ఆవశ్యకతను వివరించారు. ప్రొద్దుటూరు ఎన్జీవో ప్రెసిడెంట్ రఘురామి రెడ్డి మాట్లాడుతూ ప్రొద్దుటూరు జిల్లా చేయడం వల్ల ప్రభుత్వానికి అదనపు భారము ఏమి పడదని ఉదాహరణలతో తెలిపారు. ఎస్సార్ వి జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ ప్రొద్దుటూరు జమ్మలమడుగు మైదుకూరు నియోజకవర్గాలతో జిల్లా ఏర్పడితే అటు పారిశ్రామికంగా అభివ ృద్ధి చెందుతుంది మరియు వ్యవసాయ పరంగా బాగా అభివ ృద్ధి చెందుతుంది అలానే జీవ,ప్రక ృతి వైవిధ్యం ఘనమైన సాంస్క ృతిక రాజకీయ వారసత్వం కలిగిన ప్రొద్దుటూరు ను జిల్లాగా ప్రభుత్వం ప్రకటించాలని డిమాండ్ చేశారు. స్పందన రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ తాను కూడా మైదుకూరు నియోజకవర్గ వాసినని ప్రొద్దుటూరు మైదుకూరు మధ్య దూరం కడపతో పోలిస్తే చాలా తక్కువ అని అంతేకాక మైదుకూరు వాసులు ఎక్కువగా ప్రొద్దుటూరు వైపు మొగ్గు చూపుతారని కాబట్టి పరిపాలన సౌలభ్యం కోసం ప్రొద్దుటూరు జిల్లా ఏర్పాటు తప్పనిసరి అని తెలిపారు. భాస్కర్ రావు మాట్లాడుతూ ప్రొద్దుటూరు కంటే చిన్న పట్టణాలు జిల్లాలుగా మారుతున్నాయని మనం పోరాడకపోతే రాజకీయంగా సామాజికంగా వెనుకబడవలసి వస్తుందని తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో %జీూజ% నాయకులు గజ్జల వెంకటేశ్వర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, ఎన్ వి శివారెడ్డి, వెంకటేష్, శశిధర్ రెడ్డిసుజాత ,సాదక్ భాషా, షఫీ , స్వరూప్ తదితరులు పాల్గొన్నారు. ఇంకా ఈ సమావేశంలో అధ్యక్షులు చంద్రమౌళి మాట్లాడుతూ ప్రొద్దుటూరు జిల్లా సాధన సమితి జాయింట్ యాక్షన్ కమిటీగా ఏర్పడడం స్వాగతిస్తున్నామని ఇప్పుడు ప్రొద్దుటూరు జిల్లాగా ప్రకటించడం అత్యవసరమని చెప్పారు. ప్రధాన కార్యదర్శి యం. రాఘవయ్య మాట్లాడుతూ ప్రొద్దుటూరు జిల్లా చేయడానికి అన్ని అనుకూలతలు ఉన్నాయని ప్రొద్దుటూరు తర్వాత పట్టణాలుగా ఏర్పడిన అనేక పట్టణాలు ఈరోజు జిల్లాలుగా మారుతున్నాయని మరి ప్రొద్దుటూరు జిల్లాగా చేయకపోవడం శోచనీయమన్నారు.. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఈనెల 14న భారత్ వికాస్ పరిషత్ నంద్యాల శాఖ నూతన కమిటీ ప్రమాణస్వీకారం.




**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాల పట్టణంలోని స్థానిక మున్సిపల్ పార్క్ఆయుష్ యోగ కేంద్రం నందు ఈనెల 14వ తేదీ ఉదయం 10 గంటలకు ఆర్ఎస్ఎస్ కు అనుబంధం సంస్థ అయిన భారత్ వికాస్ పరిషత్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం ఏర్పాటు చేయడమైనదని, ప్రస్తుత ప్రెసిడెంట్ జి.రామచంద్ర రెడ్డి తెలిపారు. ప్రెసిడెంట్ గా ఖండే ఆనంద్ గురూజీ, సెక్రటరీ కె.వీరాంజనేయ ప్రసాద్, ట్రెజరర్ పాలూరు రాజు, ఆర్గనైజింగ్ సెక్రటరీ కె.ఎస్.ఆర్ ఆంజనేయులు మరియు 21 మంది మెంబర్ లుగా 14వ తేదీన నంద్యాల శాఖ నూతన కమిటీ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేయనునట్లు తెలిపారు. ఈ సందరరేగా రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ భారత్ వికాస్ పరిషత్ అనేది ఒక స్వఛరేద సేవా సంస్థ, 1963 లో స్థాపించబడిందని తెలిపారు. భారత్ వికాస్ పరిషత్ ముఖ్య ఉద్దేశం సంస్కార, సేవా, సంపర్క, ప్రాజెక్ట్ ద్వారా సమాజానికి సేవలందిస్తుంది. సంస్కార యోజన ద్వారా పిల్లలు, యువత, కుటుంబం, సీనియర్ సిటిజన్ల కోసం అభివ ృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తుందని అన్నారు. వాటిలో ప్రధానమైనవి – పిల్లల సంస్కార శిబిరం, జాతీయ సంస్క ృత పాటల పోటీ, భారతదేశాన్ని తెలుసుకో, యువ సంస్కార శిబిరం, కుటుంబ సంస్కార శిబిరం, దివ్యాంగుల సంక్షేమం, పునరావాసం, గిరిజన అభివ ృద్ధి, గ్రామం, పట్టణ –మురికివాడల అభివ ృద్ధి, సామూహిక సాధారణ వివాహం, సేవా పథకం ద్వారా మహిళలు, పిల్లలకు న్యాయ సలహా, మొదలైనవి. ఈ సంస్థ ఎప్పటికప్పుడు సంస్క ృతి వారోత్సవాలు, వ్యవస్థాపక దినోత్సవం, ప్రతిభా సమ్మాన్, సెమినార్లు వంటి కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమానికి అందరూ విచ్చేసి జయప్రదం చేయవలసిందిగా కోరారు.

# డా.బి.ఆర్.అంబేద్కర్ భవన సాధన కోసం పోరాడుదాం





## డా. బాబూ జగ్జీవన్ రామ్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

## డిసెంబర్ లో 5 వేల మందితో "దళితుల ఆత్మ గౌరవ సభ"

## దళితుల ఆత్మీయ సమ్మేళన సభలో దళిత నేతలు

**ఎమ్మిగనూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 13** డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ భవనం కోసం ప్రభుత్వం కేటాయించిన స్థలంలో "అంబేద్కర్ భవన్" నిర్మాణం కోసం దళితులంతా ఏకమై పార్టీలకతీతంగా ఉద్యమించాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) జిల్లా అధ్యక్షులు యస్.దేవసహాయం, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భవన సాధన కమిటి చైర్మన్ కదిరికోట ఆదెన్న, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి జి. ఆనంద్ చైతన్య మాదిగలు పేర్కొన్నారు. శనివారం ఎమ్మిగనూరు పట్టణంలో కురి? కళ్యాణ మండపం నందు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భవన సాధన కమిటి ఆధ్వర్యంలో "దళితుల ఆత్మీయ సమ్మేళన సభ"ను నిర్వహించారు. ఈ సభకు ఎమ్మిగనూరు నియోజకవర్గ నలుమూలల నుండి దళితులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సభలో నాయకులు మాట్లాడుతూ... సాంఘిక సంక్షేమ శాఖ %+ూ.మీూ.చీశీ: 35 ూబొ (దీబఱ% –1) డిపార్ట్ మెంట్ ప్రకారం అంబేద్కర్ భవన నిర్మాణానికి రూ.50 లక్షలు గ్రాంట్ ఉండడంతో ఈ నిధులు సరిపోవడం లేదన్నారు. దళితులకు సరిపడే భవనం నిర్మించాలంటే ప్రభుత్వం రూ.2 కోట్లు నిధులు మంజూరు చేయాలని కోరారు. ఎమ్మిగనూరు పట్టణంలో రిక్రియేషన్ క్లబ్ ఎదురుగా పార్క్ రోడ్డు డివైడర్ నందు భారత మాజీ ఉప ప్రధాని, దళితుల ఆశాజ్యోతి, స్వాతంత్ర్య సమర యోధులు డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ గారి విగ్రహాన్ని ఏర్పాటుకు 2012 లో మున్సిపల్ కౌన్సిల్ తీర్మానం నెంబర్:153 ఆమోదించిందని దీని మేరకు మహానీయుడు జగ్జీవన్ రామ్ కాంస్య విగ్రహాన్ని నెలకొల్పాలని కోరారు. అలాగే పెండింగ్ లో ఉన్న డాక్టర్ బా బూ జగ్జీవన్ రామ్ కాలనీ ముఖద్వారం (ఆర్చి) నిర్మాణం,దామోదరం సంజీవయ్య కాలనీ బోర్డు పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్సీ 59 ఉపకులాలలో ఒకరైన బేడ, బుడగ జంగాలకు అడ్డుగా ఉన్న 144 జీవో రద్దు కోసం ఢిల్లీ యాత్ర చేపడతామన్నారు. భారతదేశంలో దళిత, గిరిజనులకు అంబేద్కర్, జగ్జీవన్ రామ్ లు రెండు కళ్ళు లాంటి వాళ్ళని ఈ సందరరేగా గుర్తు చేశారు. అంబేద్కర్ భవన నిర్మాణం ఏర్పాటు కోసం స్థానిక శాసనసభ్యులు డాక్టర్ బి.వి. జయ నాగేశ్వర రెడ్డి ప్రత్యేక ద ృష్టి సారించాలని కోరారు. మా డిమాండ్ల సాధన కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబునాయుడు గారిని, రాష్ట్ర ఐ.టి, విద్యాశాఖ మాత్యులు నారా లోకేష్ ని కలిసి విన్నవిస్తామన్నారు. టిడిపి ఎస్సీ సెల్ ఎమ్మిగనూరు నియోజకవర్గ అధ్యక్షులు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ హాలహర్వి దావీదు ఈ కార్యక్రమానికి ఈ రెండు అంశాలను ఎమ్మెల్యే ద ృష్టికి తీసుకెళ్లి దళితుల అభ్యున్నతికి క ృషి చేస్తానని హామీ ఇచ్చారు. కళాకారులు కత్తి రంగన్న, కరుణాకర్ పాడిన పాటలు సబికులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. డిసెంబర్ లో 5 వేల మందితో "దళితుల ఆత్మగౌరవ సభ" డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవన నిర్మాణం కోసం రూ.2 కోట్లు నిధులు మంజూరు,

డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ కాంస్య విగ్రహం ఏర్పాటులో ఏమాత్రం జాప్యం జరిగినా డిసెంబర్ మొదటి వారంలో ఎమ్మిగనూరు పట్టణంలో డా. బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం దగ్గర 5 వేల మంది దళితులతో "దళితుల ఆత్మగౌరవ సభ" ను నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో దళిత రచయితల సంఘం (ద.ర.సం) వ్యవస్థాపకులు ఆరెకంటి భాస్కర్, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గంజహళ్లి మహదేవ్ మాదిగ, ఇలాడి జయమ్మ మాదిగ, కెవిపిఎస్ నాయకులు సప్పోగు తిమ్మన్న, సుమాల అంతోని, కలుగోట్ల మాల రాజా రమేష్, సుమాల మెకానిక్ రాజు, ఆంధ్రప్రదేశ్ డప్పు కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులు గోనెగండ్ల కరుణాకర్,మాల మహానాడు నాయకులు మాజీ కౌన్సిలర్ మాల మధుబాబు, మాల సత్య, పూలే అంబేద్కర్ ఐడియాలజీ కోఆర్డినేటర్ ఏసీ దేవదానం, బేడ బుడగ జంగం నాయకులు సంకుల మహాలింగప్ప, రుద్రాక్షల బజారి, రుద్రాక్షల దస్తగిరి, క లుగొట్ల నడిపన్న, టిడిపి నాయకులు హాలహర్వి ప్రభుదాసు, ముగతి నరసన్న, నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ నాయకులు కదిరికోట వెస్లీ సునీల్, న్యాయవాది హిజి కియా, దళిత నాయకులు గుడికల్ స్వామి దాసు, ముగతి దేవపాల్, పొణకల దిన్నె లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.






# సంజీవరాయ స్వామి సేవలో సీఐ



**రాజుపాలెం మండలం సెప్టెంబర్ 13 పల్లె వెలుగు** జిల్లాలో ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రమైన వెల్లాలా శ్రీ చెన్నకేశవ సంజీవరాయ స్వామిని శనివారం ప్రొద్దుటూరు రూరల్ సీఐ నాగభూషణం,ఎస్సై వెంకటరమణ దర్శించుకున్నారు ఆలయ ఈవో వెంకటరమణ ఉత్సవ కమిటీ సభ్యులు లక్ష్మీనారాయణ రెడ్డిలు సిఐకి సాదర స్వాగతం పలికి స్వామివారి శేష వస్త్రంతో సన్మానించారు సంజీవరాయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఇటీవల కొత్తగా ప్రొద్దుటూరు రూరల్ సీఐగా బాధ్యతలు చేపట్టిన నాగభూషణం సంజీవరాయ స్వామి సేవలో పాల్గొన్నారు

# వరద నీటితో కుందు ప్రవాహం

## నదిని పరిశీలించిన రూరల్ సిఐ



**రాజుపాలెం మండలం సెప్టెంబర్ 13 పల్లె వెలుగు** నంద్యాల ప్రాంతంలో కురిసిన వర్షాల కారణంగా కుందునదిలో ప్రవాహం ఎక్కువైంది శనివారం పుణ్యక్షేత్రమైన వెల్లాల సమీపంలోని కుందు నదిపై నిర్మించిన పాతవంతెనను ప్రొద్దుటూరు రూరల్ సిఐ నాగభూషణం రాజుపాలెం ఎస్సై వెంకటరమణ పరిశీలించారు నది సమీపానికి ఎవరు వెళ్లకుండా జాగ్రత్తలు తెలియజేయాలని సిఐ పోలీస్ సిబ్బందికి సూచించారు గత రెండు రోజులుగా కుందునదిలో నీటి ప్రవాహం ఎక్కువగా ప్రవహిస్తుంది పరివాక ప్రాంతంలో కుందు వరద నీరు పంట పొలాల్లోకి వచ్చాయని రైతులు తెలిపారు సాయంత్రానికి కుంద ఉన్నది వరద ప్రవాహం తగ్గుముఖం పట్టింది నంద్యాల జిల్లా పై తట్టు ప్రాంతాల్లో వర్షాలు తగ్గుముఖం పడితే కుందు ప్రవాహం సాధారణ స్థితికి చేరుకుంటుందని ఇరిగేషన్ అధికారులు తెలిపారు

## వృద్ధ కుటుంబాన్ని పరామర్శించిన తహసిల్దార్ శ్రీనివాసులు...

**నందవరం పల్లె వెలుగు సెప్టెంబర్ 13** నందవరం మండల పరిధిలోని కనకవీడు గ్రామంలో ఆస్తి కోసం కన్న తల్లిదండ్రులను మోసం చేసిన ఆరుగురు కొడుకుల వ ృద్ధురాలు విషయంలో తాసిల్దార్ శ్రీనివాసులు మాట్లాడుతూ కనకవీడు గ్రామనివాసులుము కుమ్మరి ఉరుకుందమ్మ ఆమెకు 6గురు కుమారులు ఇళ్ళకు కనకవీడు గ్రామం. సింధు నూరు గ్రామంలో ప్రేక్షకు ఆస్తి 45 ఎకరాలు, స్థలం, ఉన్నది వాళ్ళే కుమా ఒక్కొక్కరి చొప్పున 7 ఎకరములు, పొలం అలాగే 10 సెంట్లు ఖాళీస్థలం ఇవ్వడం జరిగినది. మేము స్వతాగా కుమారులు మీద ఆధార పడకుండా జీవనం గడిపే వాళ్ళము కాకపోతే మాకు వయస్సు మీద పడడం వలన 3 సం నుంచి ఆరోగ్యం పరిస్థితులు అనుకూలించటం లేదని వ ృద్ధురాలు కుటుంబం తెలియజేశారు మాకు 6మంది కుమారాలు అన్నం పెట్టడం లేదు అని తెలియజేశారు తాసిల్దార్ శ్రీనివాసులు విచారించగా వాళ్లు చెప్పిన ప్రకారంగా కింద పడి హాస్పటల్లో స్టేట్మెంట్ తీసుకోవడం జరిగింది రెండు మూడు రోజులు తర్వాత కూడా ఆరోగ్య పరిస్థితిలో ఎలా ఉన్నాయో తెలుసుకోవడానికి మళ్లీ మా రెవెన్యూ వారి తరఫున వచ్చి ఎంక్వయిరీ చేసి వాళ్ళ కుమారుల దగ్గర తగినంత న్యాయం చేస్తామని తెలియజేశారు తద్వారా ఏం చేయాలనేది మళ్లీ అనారోగ్యంతో అట్లా కంటిన్యూ అయితే వాళ్లకి ఉన్న పరిస్థితిని బట్టి మేము కొడుకుల ద్వారా మేము న్యాయం చేసేలా ప్రయత్నం చేస్తాం ఎందుకంటే వారి కొడుకులు ఎక్కడ కూడా మా తల్లిదండ్రులను ఇబ్బంది పెట్టె అంత అవసరం పెట్టదలచుకోలేదు ఏ రకంగా వారి జీవితం ముందుకు సాగే ప్రకారంగా ఒప్పందం రాసుకున్నారు వారికి ఇబ్బంది లేకుండా ఒక నిర?యం తీసుకున్నారు కొడుకులందరూ కలిసి ఒక పరిణయం తీసుకున్నారని వ ృద్ధ దంపతులకు అయితే రిలీఫ్ అయితే వచ్చింది వాళ్లు రాసుకున్న ఒప్పందం ప్రకారం అయితే రాసుకోవడం జరిగింది అని వ ృద్ధ దంపతులు న్యాయం చేకూరుస్తామని తాసిల్దార్ శ్రీనివాసులు తెలియజేశారు.



# మర్కస్ మసీద్ కమిటీ సభ్యుల చేతులమీదుగా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ కు సన్మానం

## ఎమ్మెల్యే అఖిలప్రియ సారథ్యంలో అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందుతున్నారులి శిరివెళ్ల మర్కస్ మసీద్ కమిటీ అధ్యక్షులు , అడ్వకేట్ పి.ఎం.డి. ఉస్మాన్ భాషలి

## ప్రతి ఒక్కరి బాధ్యతతోనే సమాజాభివృద్ధి సాధ్యం

**ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ**



**శిరివెళ్ళ:- పల్లె వెలుగు** మండల కేంద్రంలోని మర్కస్ మసీద్ కమిటీ సభ్యులు ఆళ్లగడ్డలోని స్థానిక టిడిపి కార్యాలయాన్ని సందర్శించి ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ , టీడీపీ నాయకులు భార్గవ్ రామ్, భూమా జగత్ విఖ్యాత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందరరేగా మర్కస్ మజీద్ కమిటీ అధ్యక్షుడు, అడ్వకేట్ పి.ఎం.డి. ఉస్మాన్ భాష ప్రమాణ స్వీకారం చేసుకున్న సందరరేగా, ఆయా నేతలను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం బోకేలను అందజేస్తూ, తమ ఆప్యాయతను వ్యక్తం చేశారు.ముస్లిం సమాజం అభివ ృద్ధి, సామాజిక ఐక్యత, మత సామరస్యాన్ని కాపాడడంలో ఎమ్మెల్యే అఖిలప్రియ చేస్తున్న క ృషిని కమిటీ అధ్యక్షుడు , అడ్వకేట్ పి.ఎం.డి. ఉస్మాన్ భాష ప్రత్యేకంగా ప్రశంసించారు.లి ఆమె నాయకత్వంలో ఆళ్లగడ్డ నియోజకవర్గం లోని అన్ని వర్గాల ప్రజలు సమానంగా అభివ ృద్ధి చెందుతున్నారని భావిస్తూ, భవిష్యత్తులో మరింత సహకారం అందించాలని కోరారు. ఈ సందరరేగా కమిటీ అధ్యక్షుడు, అడ్వకేట్ పి.ఎం.డి. ఉస్మాన్ భాష మాట్లాడుతూ... "ప్రాంత ప్రజల అభ్యున్నతికి ఎల్లప్పుడూ పక్షపాత రహితంగా సేవలు అందించే నాయకురాలు మన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అని తెలిపారు.ఆమె సానుకూల ధోరణి కారణంగానే నేడు అన్ని వర్గాలకు సమాన ప్రాధాన్యం లభిస్తోందన్నారు. భవిష్యత్తులో కూడా ఈ ఆప్యాయత కొనసాగాలని కోరుకుంటున్నాము" అని తెలిపారు.లిఈ సందరరేగా ఎమ్మెల్యే అఖిలప్రియ మాట్లాడుతూ... "సమాజ అభివ ృద్ధి అనేది ప్రతి ఒక్కరి భాగస్వామ్యంతోనే సాధ్యమవుతుందని, ముస్లిం సమాజం చూపిస్తున్న మద్దతు నాకు మరింత బాధ్యత కలిగిస్తుందని అన్నారు.లి విద్య, ఉపాధి, సంక్షేమ పథకాల ద్వారా అందరికీ సమాన అవకాశాలు అందించే దిశగా క ృషి చేస్తానని" హామీ ఇచ్చారు.లిఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ శ్రీకాంత్ రెడ్డి, మర్కస్ మసీద్ అధ్యక్షులు, కమిటీ సభ్యులు నంద్యాల అబూబకార్ సిద్దిక్, జిక్రియా బ్రదర్స్, అల్లా బకాస్, వషీం, మునాప్ (ఉపాధ్యాయుడు), ఫరూక్, ఇమ్రాన్ పాల్గొన్నారు.ిడిపి నాయకులు కూడా పెద్ద సంఖ్యలో హాజరై సన్మాన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పల్లెల్లో అంతర్గత రోడ్లతో రవాణా సౌకర్యం మెరుగు





**- గ్రామీణాభివృద్ధి లక్ష్యంగా ప్రతి గ్రామంలో మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తా..**

**- చిట్యాల మండలంలో వివిధ గ్రామాల్లో పర్యటించిన ఎమ్మెల్యే జీఎస్సార్ ..**

**- సుమారు రూ.903 లక్షల వ్యయంతో గ్రావెల్, బీటీ రోడ్లు మరియు నాపాక దేవాలయ అభివృద్ధి నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే జీఎస్సార్..**

**భూపాలపల్లి సెప్టెంబర్ 13 పల్లె వెలుగు ప్రతినిధి:** నియోజకవర్గంలోని పల్లెల్లో రవాణా సౌకర్యాలను బలోపేతం చేసేందుకు అంతర్గత రహదారుల పనులు వేగవంతం చేస్తున్నామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు.శనివారం భూపాలపల్లి నియోజకవర్గంలోని చిట్యాల మండలం లోని వివిధ గ్రామాల్లో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పర్యటించారు. సుమారు రూ.903 లక్షల వ్యయంతో వివిధ గ్రామాల్లో గ్రావెల్ రోడ్లు, బీటీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. ముందుగా ఒడితల గ్రామంలో ఒడితల నుండి మొరంచవాగు వరకు రూ.50 లక్షలు మరియు ఆర్ అండ్ బీ రోడ్డు ఒడితల నుండి బద్దిపోచమ్మ ఆలయం వరకు రూ.50 లక్షలతో రోడ్డు నిర్మాణ పనులు, జడల్ పేట గ్రామంలో జడల్ పేట నుండి పాసిగడ్డ తండా వరకు రూ.162 లక్షలు రోడ్డు నిర్మాణ పనులు, రామచంద్రాపూర్ గ్రామం నుండి శాంతినగర్ వరకు రూ.30 లక్షలతో రోడ్డు నిర్మాణ పనులు, పంచాయతీ రాజ్ రోడ్డు గుంటూరుపల్లి నుండి చిట్యాల రోడ్డు వరకు రూ.144 లక్షలు రోడ్డు నిర్మాణ పనులు, చింతకుంటరామయ్యపల్లి గ్రామం నుండి శాంతినగర్ వరకు రూ.100 లక్షలతో రోడ్డు నిర్మాణ పనులు, నైన్ పాక గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇంటిని పరిశీలించారు. నాపాక దేవాలయం నుండి మామిడితోట వరకు రూ.40 లక్షలు, ఎస్సీ కాలనీ నుండి మొరంచ బ్రిడ్జి వరకు రూ.20 లక్షలు, చెంచుకాలనీ నుండి పాశిగడ్డ తండా వరకు రూ.207 లక్షలతో రోడ్డు నిర్మాణ పనులు, నాపాక సర్వతోభద్ర ఆలయంలో ఎమ్మెల్యే మొక్క నాటి నీరు పోశారు. అనంతరం రూ.100 లక్షలతో ఆలయంలో వివిధ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నేతలు, అధికారులతో కలిసి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ... గ్రామీణ రహదారులు బాగుంటేనే ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని, అందుకోసం ప్రభుత్వ నిధులతో పాటు ఇతర పథకాల ద్వారా కూడా రహదారి పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి రోడ్డు సౌకర్యం అందే వరకు కృషి చేస్తానని ఎమ్మెల్యే చెప్పారు. అభివృద్ధి అన్నది పట్టణాలకు మాత్రమే పరిమితం కాకుండా, పల్లెల్లో కూడా సమానంగా ఉండాలి అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే వెంట పలువురు ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, పోలీసులు, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్తులు ఉన్నారు.

# చెంచుపల్లి గ్రామస్తులకు ప్రభుత్వ భూమిలో ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి ఇస్తా





**- పేద ప్రజల అభ్యున్నతే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ లక్ష్యం..**

**- సంక్షేమ పథకాలను ప్రతి అర్హుడి దాకా తీసుకు వెళ్లేందుకు కృషి చేస్తా..**

**- చెంచుపల్లి లో రూ.143 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జీఎస్సార్..**

**- 16 మంది రేషన్ కార్డు లబ్ధిదారులకు రేషన్ కార్డులు అందజేసిన ఎమ్మెల్యే..**

**భూపాలపల్లి సెప్టెంబర్ 13 పల్లె వెలుగు ప్రతినిధి** :కొత్తపల్లిగోరి మండలం చెంచుపల్లి గ్రామస్తులకు ప్రభుత్వ భూమిలో ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి ఇస్తానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.శనివారం సాయంత్రం కొత్తపల్లిగోరి మండలం చెంచుపల్లి గ్రామంలో ఐటీడీఏ నిధులు రూ.143.19 లక్షలతో చెంచుపల్లి నుండి ఆర్ అండ్ బీ రోడ్డు రేగొండ మండల కేంద్రం వరకు నూతన బీటీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే స్థానిక కాంగ్రెస్ నేతలతో కలిసి ముఖ్య అతిథిగా హాజరై, టెంకాయ కొట్టి అట్టి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం అక్కడ ఏర్పాటుచేసిన వేదికపై గ్రామానికి చెందిన మొత్తం 16 మంది రేషన్ కార్డు లబ్ధిదారులకు రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల సమగ్రాభివృద్దే ధ్యేయంగా నిరంతరం కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం ప్రతి పథకం నిజమైన లబ్ధిదారులకు చేరేలా కృషి చేస్తానని అన్నారు. ప్రజల కోసం రూపొందించిన సంక్షేమ పథకాలు పారదర్శకంగా అమలు అవుతూ, అర్హులందరికీ న్యాయం జరిగేలా అధికారులతో సమన్వయం చేస్తానన్నారు. చెంచుపల్లి గ్రామం ప్రభుత్వ భూమిలో చెంచుపల్లి గ్రామ అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి ఇస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. పదేళ్లపాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ కొత్త రేషన్ కార్డుల కోసం కార్యాలయాల చుట్టూ ప్రజలను చెప్పులరిగేలా తిప్పించుకొని ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రచార ప్రభుత్వం ఏర్పడ్డాక పేదలకు రేషన్ కార్డులు ఇస్తుంటే, అది చూసి ఓర్చుకోలేక ప్రభుత్వంపై తప్పుడు విమర్శలు చేస్తున్నారని ఎమ్మెల్యే మండిపడ్డారు. అధికారంలో ఉన్నప్పుడు మహిళల, పేదల సంక్షేమం గుర్తుకు రానివారు, అధికారం కోల్పోయాక మహిళలు పేదల సంక్షేమం గురించి సన్నాయి నొక్కులు నొక్కుతుండడం విడ్డూరంగా ఉందన్నారు. చేతిలో చిల్లిగవ్వ లేకుండా గత ప్రభుత్వ పాలనలో ఆర్టీసీ బస్సుల్లో మహిళలు తిరిగే పరిస్థితి లేకుండేదని, కానీ, అత్యవసర పరిస్థితుల్లో ఫ్రీగా బస్సు ఎక్కి తిరిగే పరిస్థితి ప్రస్తుతం మహిళలకు ప్రజా ప్రభుత్వం కల్పించిందన్నారు. ఫ్రీ జర్నీ పథకమే కాకుండా, మహిళా సంఘాల ద్వారా బ్యాంకు లీకేజీ రుణాలు అందజేస్తూ, ఆర్టీసీ బస్సులకు ఓనర్లను చేయడమే కాకుండా, పెట్రోల్ బంకులకు ఓనర్లను కూడా చేస్తున్నామన్నారు. ప్రభుత్వం ఇస్తున్న రుణాలను వృధా చేయకుండా, మంచిగా సద్వినియోగం చేసుకొని, అభివృద్ధి పథంలో స్వయం సహాయక సంఘాల నడుపు కోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట కొత్తపల్లిగోరి, రేగొండ మండల ప్రజా ప్రతినిధులు, పలువురు కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు ఉన్నారు.

# అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి.





**రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ,కర్మాగార, గనులు భూగర్భశాఖా మంత్రి గడ్డం వివేకానంద.**

**మంచిర్యాల బ్యూరో సెప్టెంబర్ 13, పల్లె వెలుగు** రాష్ట్ర అభివృద్ధిలో భాగంగా చెన్నూర్ నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భశాఖామంత్రి గడ్డం వివేకానంద తెలిపారు. శనివారం జిల్లాలోని చెన్నూర్ మున్సిపల్ పరిధిలో రోడ్డు నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, చెన్నూరు మండల తహసిల్దార్ మల్లికార్జున లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ..... ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని తెలిపారు. ఈ క్రమంలో చెన్నూర్ మున్సిపల్ పరిధిలోని 14వ వార్డులోని పోలబోయిన రమేష్ ఇంటి నుండి పోలోజి సత్యం ఇంటి వరకు అంచనా విలువ 6 లక్షల 80 వేల రూపాయల డి.ఎం.ఎఫ్.టి. నిధులతో అంతర్గత సి.సి. రోడ్డు నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ప్రజా సంక్షేమంలో భాగంగా ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ ఆరోగ్యశ్రీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతు భరోసా పథకాలతో పాటు మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా స్వయం సహాయక సంఘాలకు రుణ సదుపాయం కల్పించడంతో పాటు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకు రాయితీ గ్యాస్ సిలిండర్ అందించడం జరుగుతుందని తెలిపారు. చెన్నూరు నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని, అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అనంతరం చెన్నూర్ మండల కేంద్రంలో గల గోదావరి పుష్కర ఘాట్ ను పరిశీలించారు. 2027 లో జరగనున్న గోదావరి పుష్కరాల సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టిందని తెలిపారు. పుష్కర ఘాట్ ప్రాంతంలో త్రాగునీరు, పారిశుధ్యం, తాత్కాలిక గదులు, వాహనాల పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ, అత్యవసర వైద్య సేవలు ఇతర అన్ని అంశాలను పరిగణలోకి తీసుకుంటూ ఏర్పాట్లు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వృద్ధులు పుష్కర ఘాట్ వరకు వెళ్లేందుకు ప్రత్యేక ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఇతరులు ఎవరైనా వాహన పార్కింగ్ ప్రాంతంలో వాహనాలు నిలిపి నడక ద్వారా పుష్కర ఘాట్ కు చేరుకునే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పుష్కరాల నిర్వహణలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# కేటీకే 6 ఇంక్లైన్ లో ప్రమాదం

**రూఫ్ బోల్ట్ కూలడంతో ప్రమాదం**

**రాదండి మండేయ్యు అనే కార్మికుడికి తీవ్ర గాయాలు**

**హాస్పిటల్ కు తరలింపు..- చికిత్స చేస్తున్న వైద్యులు**



**భూపాలపల్లి సెప్టెంబర్ 13 పల్లె వెలుగు ప్రతినిధి:** భూపాలపల్లి ఏరియాలోని కేటీకే 6 ఇంక్లైన్లో టాప్ రూఫ్ బోల్ట్ కోలడంతో రాదండి మండేయ్యు (57) ఎంప్లాయి నెంబర్ 02351685 అనే సింగరేణి కార్మికుడు తీవ్ర గాయాలైన సంఘటన జిల్లా కేంద్రంలో చోటుచేసుకుంది. వెంటనే గమనించిన సింగరేణి అధికారులు ఆ రూపు బోల్ట్ కూలిన కార్మికుని హుటాహుటిన భూపాలపల్లి సింగరేణి ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. కేటీకే 6లో15 లెవెల్ వన్ సిమ్ లో విధులు నిర్వహిస్తున్న మొండయ్యపై ఒక్కసారిగా పై కప్పు నుండి 6 ఫీట్ల బండ ఆయన పై పడడంతో ఎడమ కాలు పూర్తిగా విరిగిపోయింది. మోకాలు, తొంటి విరగటం జరిగింది. ప్రమాద విషయం తెలుసు కున్న సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్,మోటపలుకుల రమేష్ లు పరామర్శించి జరిగిన సంఘటన విషయాలను డాక్టర్లతో అడిగి తెలుసుకున్నారు.

## గణపతి నవగ్రహ శివలింగం ప్రతిష్టాపనకు నగదు అందజేత

**ప్రతిష్టాపనకు కంకర ఇటుక ను తెప్పించిన ఆలయ కమిటీ**



**భూపాలపల్లి సెప్టెంబర్ 13 పల్లె వెలుగు ప్రతినిధి:** గణపురం మండల కేంద్రంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి ఆలయంలో శనివారం ఆలయ అర్చకులు ముసునూరి నరేష్ ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.అదేవిధంగా గణపురం మండల కేంద్రానికి చెందిన తాళ్లపల్లి సాయి వర్ధన్ గౌడ్ హర్షవర్ధన్ గౌడ్ వారి తాత గారు లక్ష్మయ్య గౌడ్ కీర్తిశేషులు జ్ఞాపకార్థ ఆలయానికి 10.116 రూపాయలను ఆలయ కమిటీ అధ్యక్షులు తాళ్లపల్లి గోవర్ధన్ గౌడ్ కి అందజేయడం జరిగింది. తాళ్లపల్లి గోవర్ధన్ గౌడ్ మాట్లాడుతూ ఈ సంవత్సరం కార్తీకమాసంలో జరగనున్న గణపతి నవగ్రహ శివలింగం నంది ప్రతిష్టాపన మహోత్సవానికి భక్తులు ఎంతో ఉత్సాహంగా ఆలయానికి సహాయ సహకారాలు అందిస్తూ ఈ ప్రతిష్టాపన మహోత్సవాన్ని విజయవంతం చేయాలని సీతారామచంద్రస్వామి వారి అనుగ్రహంతో ముందుకు సాగుతున్నాము దానిలో భాగంగా ఆలయంలో ప్రతిష్టాపన కొరకు కంకర ఇటుకను ఆలయంలో ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బండారు శంకర్ బటిక స్వామి మూల శ్రీనివాస్ గౌడ్ బూర రాజగోపాల్ మాదాసు అర్జున్ మాదాసు మొగిలి దైవాల భద్రయ్య పాండవుల భద్రయ్య ఉయ్యాల బిక్షపతి తదితర భక్తులు పాల్గొన్నారు.

## వార్డన్ నిర్లక్ష్యం.. ఇద్దరు విద్యార్థుల విద్యుత్ షాక్ త్రుటిలో తప్పిన ప్రాణాపాయం



**భూపాలపల్లి సెప్టెంబర్ 13 పల్లె వెలుగు ప్రతినిధి**: భూపాలపల్లి మండలం గొల్లబుద్ధారం ఎస్టి హాస్టల్లో శనివారం హాస్టల్ వార్డెన్ నిర్లక్ష్యంతో ఇద్దరు విద్యార్థులకు తృటిలో ప్రాణాపాయం తప్పింది.హుటాహుటిన భూపాలపల్లి వంద పడల ఆసుపత్రికి తరలించారు.గొల్ల బుద్ధారం ఎస్టి హాస్టల్లో వార్డెన్ రాంగోపాల్ రెడ్డి విద్యార్థులను చెట్టు ఎక్కి కొమ్మలు కొట్టాలని చెప్పగా వారు కొమ్మలు కొడుతున్న క్రమంలో ఇద్దరి విద్యార్థులు విద్యుత్ షాక్ కు తగిలింది.ఈ ప్రమాదం లో 9వ తరగతి చదువుతున్న రాజేందర్ విద్యార్థికి గాయాలు కాగా బాలుడిని జిల్లా కేంద్రంలోని ప్రధాన ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు స్వల్ప గాయాలపాలైన మరో విద్యార్థిని హాస్టల్లోనే ఉంచారు.వార్డెన్ రాంగోపాల్ రెడ్డి ఎస్సీ ఎస్టీ విద్యార్థులతో ఇలాంటి ప్రమాదకరమైన పనులు చేయించడం ఖండిస్తూ వార్డెన్ రాంగోపాల్ రెడ్డిని దక్షణమే సస్పెండ్ చేయాలని విద్యార్థి, తల్లిదండ్రులు ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

## రబీ సి.ఎం.ఆర్. లక్ష్యాలను అక్టోబర్ 31వ తేదీలోగా పూర్తి చేయాలి. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్.



**మంచిర్యాల బ్యూరో సెప్టెంబర్ 13, పల్లె వెలుగు** 2024-25 రబీ సీజన్ కు సంబంధించిన సి.ఎం.ఆర్. లక్ష్యాలను అక్టోబర్ 31వ తేదీలోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ లతో కలిసి అధికారులు, రైస్ మిల్లర్ల సంఘం ప్రతినిధులు, రైస్ మిల్లర్లతో సి.ఎం.ఆర్. లక్ష్యాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..... 2024-25 రబీ సీజన్ కు సంబంధించిన సి.ఎం.ఆర్. లక్ష్యాలను అక్టోబర్ 31వ తేదీలోగా పూర్తి చేసే విధంగా అధికారులు, రైస్ మిల్లర్లు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. రైస్ మిల్లర్లు తమకు కేటాయించిన ధాన్యాన్ని ప్రతి రోజు మిల్లింగ్ చేసి సి.ఎం.ఆర్. చేయాలని, గడువులోగా సి.ఎం.ఆర్. లక్ష్యాలు పూర్తి చేయని రైస్ మిల్లులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, రైస్ మిల్లర్ల సంఘం ప్రతినిధులు, రైస్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.



## ప్రైవేట్ పాఠశాలలకు కొమ్ముకాస్తున్న జిల్లా విద్యాశాఖ అధికారిని సస్పెండ్ చేయాలి.



**మంచిర్యాల బ్యూరో సెప్టెంబర్ 13, పల్లె వెలుగు** మంచిర్యాల జిల్లా కేంద్రంలో ప్రైవేట్ విద్యా సంస్థలకు కొమ్ముకాస్తున్నటువంటి జిల్లా విద్యాశాఖ అధికారిని సస్పెండ్ చేయాలని కోరుతూ ఈరోజు ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ....ఈరోజు రెండవ శనివారం ప్రభుత్వ సెలవు అయినప్పటికీ జిల్లా విద్యాశాఖ అధికారి ప్రోత్బలంతో ప్రైవేట్,కార్పొరేట్ పాఠశాలలు నడిపించడం పూర్తిగా ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కడమే అని, జిల్లా విద్యాశాఖ అధికారి ప్రభుత్వ పాఠశాల విద్యపై సవతి తల్లి ప్రేమ చూపిస్తూ ప్రైవేటు పాఠశాలలకు ఇష్టారీతిగా వ్యవహరించడం సిగ్గుచేటు అని అన్నారు. ప్రతి రెండవ శనివారం ప్రైవేట్ పాఠశాలలకు సెలవు ప్రకటించాలని ప్రభుత్వం పదేపదే చెబుతున్నప్పటికీ, ప్రభుత్వ అధికారులు మాత్రం పట్టించుకోకుండా కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలలకు తొత్తుగా మారారని వారు విమర్శించారు. ప్రైవేట్ పాఠశాలలకు కొమ్ము కాస్తున్న జిల్లా విద్యాశాఖ అధికారిపై చట్టరిత్యా చర్యలు తీసుకోని సస్పెండ్ చేయాలని ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు చిప్పకుర్తి శ్రీనివాస్, జుమ్మిడి గోపాల్, జాగిరి రాజేష్, బచ్చలి ప్రవీణ్, వడ్లకొండ సంజయ్ మాదిగ, అభిరామ్, తదితరులు పాల్గొన్నారు.

## ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా గద్దర్ వర్ధంతి.



**మంచిర్యాల బ్యూరో సెప్టెంబర్ 13, పల్లె వెలుగు** ఈరోజు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ప్రజా యుద్ధనౌక గద్దర్ గారి వర్ధంతి కార్యక్రమాన్ని తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక ( %టఎఖఎ% ),మాదిగ స్టూడెంట్ ఫోరమ్ ( %మీాఖీ% )ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ...తెలంగాణ ఉద్యమాన్ని తన ఆట పాటలతో గల్లి నుంచి ఢిల్లీ వరకు ఉర్రూతలూగించిన మహనీయుడు గద్దర్ అని అన్నారు.అనేక విప్లవ,సామాజిక ఉద్యమాల్లో భాగమై బాధిత,పీడితుల పక్షాన పోరాటం చేసిన గొప్ప వ్యక్తి గద్దర్ అని కొనియాడారు.బహుజన తెలంగాణ కోసం గద్దర్ అహర్నిశలు శ్రమించాడని అలాంటి బహుజన తెలంగాణ కోసం కవులు కళాకారులు మేధావులు బహుజన సమాజం మొత్తం ఏకమై పోరాటం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రవీణ్,అనురాగ్,విజయ్,సుమన్ లు పాల్గొన్నారు.

## గుంతల దారి ... సర్దుకుపో బాటసారీ



**వెల్దండ సెప్టెంబర్ 13 పల్లె వెలుగు దినపత్రిక:** వెల్దండ మండల కేంద్రం నుండి గుండాలకు వెళ్లే రహదారిపై ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు రోడ్డంతా గుంతల మయమై వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నిత్యం రద్దీగా ఉండే ఈ రోడ్డు గుంతలలో వర్షపు నీరు నిండి రాత్రి సమయంలో ఎక్కడ గుంత ఉందో అర్థం కావడం లేదు అంటున్నారు. ఈ దారిపై విద్యార్థులు, ఉపాధ్యాయులు వివిధ గ్రామాల నుంచి వచ్చే వాహనదారులు వర్షపు నీరు నిండిన గుంతలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అడుగడుగునా గుంతలతో రహదారి అధ్వానంగా తయారయిందని వాహన చోదకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి మరమ్మతులు చేసి గుంతలు పూడ్చాలని వెల్దండ గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా రెండవ శనివారం పాఠశాల నడపడం ఏంటి? పిడి ఎస్ యు




**కల్వకుర్తి సెప్టెంబర్ 13 పల్లె వెలుగు దినపత్రిక:** కల్వకుర్తిలో వివిధ ప్రైవేట్ స్కూల్స్ శ్రీ చైతన్య, బ్రిలియంట్, బచ్ పన్ పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా సెలవు దినమైన రెండవ శనివారం నాడు పాఠశాల నిర్వహించడం సమంజసం కాదని పిడిఎస్ యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో బందు చేయించడం జరిగింది . ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ విద్యార్థులు మార్కులను సాధించే యంత్రాలు కాదని వారికి స్వేఛతో కూడిన విద్యను అందించాలని , సెలవు దినాలను స్వేఛగా గడిపే సమయం ఇవ్వాలని, విద్యార్థులపై అధిక భారాన్ని మోపి మానసిక ఒత్తిడికి గురి చేయరాదన్నారు. మానసికంగా , శారీరకంగా బలంగా ఉండేలా విద్యార్థులను తీర్చిదిద్దాలన్నారు. అధిక మొత్తంలో పాఠశాల ఫీజులు వసూలు చేసి తల్లిదండ్రులను ఇబ్బందులకు గురి చేయరాదన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లోనూ 25% పేద విద్యార్థులకు సీట్లను కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు నేనావాత్ కార్తీక్, వడ్త్రా వత్. రామ్ చరణ్, సాయి చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## 20 లక్షల సెంట్రింగ్ డబ్బాలు దొంగతనం అల్వాల్ కాంట్రాక్టర్ల ఆవేదన

**మేడ్చల్ సెప్టెంబర్ 13 పల్లె వెలుగు ప్రతినిధి బబికాంత్** అల్వాల్ జిహెచ్ఎంసి సర్కిల్ పరిధిలో సెంట్రింగ్ కాంట్రాక్టర్లు వరుస దొంగతనాలతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సెంట్రింగ్ కాంట్రాక్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు జి.వై. కృష? తెలిపారు. గత రెండు నెలలుగా వరుస దొంగతనాలు జరుగుతున్నాయి. ఇప్పటివరకు సుమారు రూ.20 లక్షల విలువ చేసే సెంట్రింగ్ డబ్బాలు దొంగతనాలకు గురయ్యాయి. ఇలాగే కొనసాగితే మాకు ఆత్మహత్య తప్ప మార్గం ఉండదు అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.




## బీసీ బిడ్డల ఆశాజ్యోతి టైగర్ కృష్ణన్న

### సబ్బండవర్గాల అభివృద్ధికే కృష్ణయ్య పోరాటం.

### ఘనంగా టైగర్ కృష్ణన్న జన్మదిన వేడుకలు.!

### జాతీయ బీసీ సేన రాష్ట్ర అధ్యక్షులు బర్క కృష్ణన్న

### భారీగా తరలివెళ్లిన షాద్ నగర్ నియోజకవర్గం బీసీ సేన సభ్యులు



**షాద్ నగర్,సెప్టెంబరు 13:పల్లె వెలుగు** బిసి జాతిపిత,బీసీ బిడ్డల ఆశాజ్యోతి టైగర్,పార్లమెంట్ రాజ్యసభ సభ్యుడు,జాతీయ బీసీ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ఆర్.క ృష?య్య జన్మదిన వేడుకలు హైదరాబాద్ లోని ఆయన స్వగ ృహంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.బీసీ సేన జాతీయ అధ్యక్షులు బర్క క ృష?న్న,జిల్లా బీసీ సేన అధ్యక్షులు సదర్ శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలలో రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు మేకల వెంకటేష్,ప్రధాన కార్యదర్శి జువ్వ సుధాకర్,షాద్ నగర్ అసెంబ్లీ బీసీ సేన అధ్యక్షులు కత్తి చంద్రశేఖరప్ప,నియోజకవర్గం కార్యదర్శి భూషణ్ నరేష్, అసెంబ్లీ సోషల్ మీడియా మొలగసి నరసింహులు, షాద్ నగర్ టౌన్ మహిళా అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి,ఫరూక్ నగర్ మహిళ అధ్యక్షురాలు జక్కుల జలజ, మండల ఉపాధ్యక్షురాలు స్రవంతి,చౌదరిగుడా మండల అధ్యక్షురాలు జయ శ్రీకాంత్ గౌడ్,అధ్యక్షులు రాజు హాజరైయ్యి కేక్ కటింగ్ చేసి, భారీ గజమాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా జాతీయ బీసీ సేన అధ్యక్షులు బర్క కృష? మాట్లాడుతూ,,ఆర్.కృష?య్య 50సంవత్సరాల నుంచి బడుగు,బలహీన వర్గాల అభివ ృద్ధికి నిరంతరం పోరాటం చేస్తూ ఎన్నో విజయాలు సాధించారని తెలిపారు.దేశ చరిత్రలోనే బహుజనుల కొరకు పోరాడుతున్న ఏకైక వ్యక్తి ఆర్.క ృష?య్య అని చెప్పారు.సంక్షేమ హాస్టల్లు గురుకుల పాఠశాలలో సన్నబియ్యం పెట్టియడంలో ఆర్.క ృష?య్య అన్న పాత్ర కీలకమన్నారు.అదేవిధంగా చట్టసభల 50శాతం రిజర్వేషన్లు కావాలని నిరంతరం పోరాడుతున్న ఏకైక వ్యక్తి ఆర్.క ృష?య్య అని గుర్తు చేశారు.ఈ జన్మదిన వేడుకలలో జిల్లేడు చౌదరి గూడ మండల ఉపాధ్యక్షులు పుర్రె రాజు,అమ ృతం,చౌదర్ గూడా గ్రామ అధ్యక్షులు సి శ్రీకాంత్, ఎలుక కూడా గ్రామ అధ్యక్షులు కే యాదయ్య,బి.బంధయ్య,సి.యాదయ్య,కే.విజయ్ కుమార్ భారీగా బీసీ సేన నాయకులు పాల్గొన్నారు...

## అనారోగ్యంతో చికిత్స పొందుతున్న వ్యక్తికి ఎల్ ఓసిచెక్ మంజూరు చేసిన -ఎమ్మెల్యే



**వెల్దండ సెప్టెంబర్ 13 పల్లె వెలుగు దినపత్రిక** : వెల్దండ మండల పరిధిలోని పోచమ్మ గడ్డ తండాకు చెందిన రాత్లావత్. లక్పతి %ం/శీ% ధర్మ అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాదులోని నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విషయాన్ని పోచమ్మ గడ్డ తండా మాజీ సర్పంచ్ పంతు నాయక్ స్థానిక ఎమ్మెల్యే ద ృష్టికి తీసుకుపోగా వెంటనే స్పందించి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి రూ.3,00,000 మూడు లక్షల రూపాయల ఎల్ ఓ సి చెక్కును లక్పతి నాయక్ చికిత్స కొరకు మంజూరు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంతు నాయక్ తో పాటు రాజు నాయక్, గణపతి నాయక్, గోవర్ధన్ నాయక్, హరిలాల్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ముఖ్య నాయకుల సన్నాహక సమావేశం



**నాగర్ కర్నూల్ సెప్టెంబరు 13:పల్లె వెలుగు** అచ్చంపేట నియోజకవర్గం సన్నహక సమావేశంలో అందులో జిల్లా అధ్యక్షులు నరేందర్ రావు గారు బాలరాజ్ గారిని మరియు భరత్ గారిని సన్మానించడం జరిగినది. ఇట్టి సమావేశం ఇరువర్గాలు ఏకం కావడానికి మరియు అచ్చంపేట నియోజకవర్గం పార్టీని ముందుకు తీసుక పోవడానికి క ృషి చేస్తాము అని తెలపడం జరిగినది...నిన్న జాతీయ ఉపాధ్యక్షురాలు అరుణ గారు మరియు రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రెటరీ చంద్రశేఖర్ జి గారు, రాష్ట్ర అధ్యక్షులు రాంచేందర్ రావు గారి ఆధ్వర్యంలో మాజీ పార్లమెంట్ సభ్యులు రాములు గారు మరియు అచ్చంపేట మాజీ శాసనసభ్యులు గువ్వల బాలరాజు గారు నాగర్ కర్నూల్ జిల్లా మరియు అచ్చంపేట నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ భవిష్యత్ కార్యాచరణ గురించి చర్చించడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వేముల నరేందర్ రావు గారు మాట్లాడుతూ ఈ నెల 17వ తేదీ న ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారి జన్మదిన సందర్భంగా సేవా పక్షం పేరిట 15 రోజుల కార్యక్రమాల గురించి చర్చించడం జరిగింది.ఇందులో భాగంగా 17వ తేదీ రోజు శ్రీ గువ్వల బాలరాజు గారు అధికారికంగా అచ్చంపేట నియోజకవర్గానికి విచ్చేస్తున్న సందర్భంగా జరగబోయే కార్యక్రమాలను పెద్ద ఎత్తున దాదాపు 8000 వేల మందితో అట్టహాసంగా విచేస్తున్న శుభస%శీ%దర్భముగా అలాగే బైకు ర్యాలీ పెద్ద ఎత్తున నిర్వహించాలని ఇందులో భాగంగా పార్టీ శ్రేణులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనవలసిందిగా తెలిపారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధులు సోలంకి శ్రీనివాస్ కట్ట సుధాకర్ సీనియర్ నాయకులు మంగ్య నాయక్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేందర్ గౌడ్ బాలాజీ , రేనయ్య మాజీ జెడ్పిటిసి ధర్మ నాయక్ , రామక ృష? రెడ్డి, ఆంజనేయులు, నిల బాయి, అఖిల్, మహేశ్వరం, మరియు మండల అధ్యక్షులు, ముఖ్య నాయకులు,అచ్చంపేట బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## మత్స్యశాఖ మహిళా సంఘాలకు ప్రభుత్వం చేయూత

### రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భశాఖ మంత్రి గడ్డం వివేకానంద





**సెప్టెంబర్ 13, 2025:** ప్రభుత్వం మహిళల ఆర్థిక అభివ ృద్ధికి ప్రాధాన్యతనిస్తూ జిల్లాలోని మత్స్యశాఖ మహిళా సంఘాలకు చేయూత అందించడం జరుగుతుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్శాఖ మంత్రి గడ్డం వివేకానంద తెలిపారు. శనివారం జిల్లాలోని భీమారం మండల కేంద్రంలో గల మత్స్య పారిశ్రామిక సహకార సంఘం భవనంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా మత్స్యశాఖ అధికారి అవినాష్ లతో కలిసి మత్స్యకారులకు ప్రొసీడింగ్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని రంగాలను అభివ ృద్ధి చేయడంతో పాటు మహిళలు ఆర్థికంగా అభివ ృద్ధి చెందే విధంగా ఇందిరా మహిళా శక్తి పథకం, మహాలక్ష్మి, ఇందిరమ్మ ఇండ్లు ఇతర కార్యక్రమాల ద్వారా ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని భీమారం మండల కేంద్రంలో మత్స్యశాఖ మహిళా సహకార సంఘాన్ని ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని, ప్రతిపాదిత మహిళా సహకార సంఘాన్ని తెలంగాణ సహకార సంఘాల చట్టం 1964 ప్రకారం నిబంధనలకు లోబడి రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 132 సంఘాలు నమోదు అయి ఉన్నాయని, సంఘ సభ్యులు ఎవరైనా ప్రమాదవశాత్తు చనిపోతే ప్రభుత్వం 5 లక్షల రూపాయల వరకు ప్రమాద భీమా సౌకర్యం కల్పించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో మత్స్యకారుల మహిళా సంఘాలకు ప్రభుత్వం 21 వేల కోట్ల రూపాయలు కేటాయించిందని తెలిపారు. రేషన్ కార్డుదారులకు రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేసేందుకు 12 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసిందని తెలిపారు. ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివ ృద్ధి కొరకు ప్రభుత్వం నిరంతరం క ృషి చేస్తుందని, అధికార యంత్రాంగం సమన్వయంతో సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి లబ్ధిదారులకు అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం 134 మంది మత్స్యకార సహకార సంఘ సభ్యులకు ప్రొసీడింగ్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**మంచిర్యాల జిల్లా పౌరసంబంధాల అధికారిచే జారీ చేయనైనది**



## బొగ్గు గనుల వేలంపాటను అడ్డుకున్న కార్మిక సంఘాలు, సింగరేణి కార్మికులకు క్షమాపణ చెప్పాలి.

### “ సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్” (బిఎంఎస్)





**మంచిర్యాల బ్యూరో సెప్టెంబర్ 13, పల్లె వెలుగు** సింగరేణి బొగ్గు గనుల వేలంపాటపై రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న తాజా నిర?యాన్ని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ హర్షాతిరేకంగా స్వాగతిస్తోంది. ఈ వేలంపాటల్లో పాల్గొనడం ద్వారానే సంస్థకు ఉన్న గనులను రాకపోవచ్చిన ముప్పు నుండి కాపాడుకోవచ్చునని మేము దీరెకాలంగా పోరాటం చేస్తూ వచ్చాము. 2021లోనే బీఎంఎస్ జాతీయ నాయకులు కొత్తకాపు లక్ష్మారెడ్డి నేత ృత్వంలో మా ప్రతినిధి బ ృందం, కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి ని కలసి, వేలంపాటల్లో సింగరేణి యాజమాన్యం తప్పనిసరిగా పాల్గొనాలి అనే విజ్ఞప్తి చేస్తూ మెమొరాండం సమర్పించింది. కేంద్ర మంత్రి కూడా “సింగరేణి వేలంపాటలో పాల్గొంటే, గనులు సింగరేణికే ఇవ్వడాన్ని పరిగణనలోకి తీసుకుంటాము” అని స్పష్టంగా హామీ ఇచ్చారు. అయితే, కొన్ని రాజకీయ ప్రేరణ గల కార్మిక సంఘాలు, కేంద్ర ప్రభుత్వంపై వ్యతిరేకత పేరుతో ఈ వేలంపాటను అడ్డుకొని, సంస్థకు సుమారు రూ.60 వేల కోట్ల నష్టం కలిగించే పరిస్థితికి తోడ్పడ్డాయి. ముఖ్యంగా టీబీజీకేఎస్, ఎఐటీయూసీ, ఐఎన్టీయూసీ, సీఐటీయూ, హెచ్ఎంఎస్ వంటి సంఘాలు రాజకీయ ప్రయోజనాల కోసం కార్మికుల నిష్కల్మషమైన విశ్వాసాన్ని వాడుకొని, సింగరేణి భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టాయి. ఈ సంఘాల ప్రవర్తన వల్ల సంస్థ యాజమాన్యం వేలంపాటల్లో పాల్గొనకుండా రాగలిగిందనే తేల్చటం తప్పు కాదు. దీని మూలంగా సింగరేణి సంస్థకు గనుల తస్కరణతో పాటు, కార్మికుల భవితవ్యంపై తీవ్ర ప్రభావం పడింది. కార్మికుల పట్ల నిజమైన బాధ్యత ఉన్న సంఘాలవైపు కాకుండా, రాజకీయ పార్టీల శిఖరాల వద్ద కూర్చొని నిర?యాలు తీసుకుంటున్న సంఘాల కారణంగా ఈ నష్టం చోటుచేసుకుంది.ఇప్పుడు అయినా, ఈ సంఘాలు తమ తప్పుడు నిర?యాల పట్ల సింగరేణి కార్మికులకు క్షమాపణ చెప్పాలి. సంస్థ శ్రేయస్సు కోసం రాజకీయాలకతీతంగా పనిచేయాల్సిన సమయం ఇదే.మేము ప్రభుత్వం తీసుకున్న తాజా నిర?యాన్ని స్వాగతిస్తూనే, యాజమాన్యానికి అభినందనలు తెలియజేస్తున్నాము. ఈ నిర?యం సంస్థ మనుగడను కాపాడడమే కాక, కార్మికుల భవిష్యత్తుకు భరోసా కలిగించగలదన్న నమ్మకం మాకు ఉంది.ఇప్పటికైనా కార్మిక సంఘాలు తమ విధానాలను పునఃసమీక్షించి, రాజకీయ ప్రయోజనాల కోసం కాకుండా, కార్మికుల శ్రేయస్సు కోసం క ృషి చేయాలని బీఎంఎస్ గట్టిగా డిమాండ్ చేస్తుంది.

# శీతాకాలంలో నల్లమలలో సీతాఫలం

## కొల్లాపూర్ నల్లమల్లలో సీతాఫలం పండ్లకు చింత లేదు
## తోటల పెంపకానికి ప్రభుత్వం ప్రోత్సహించాలి
## సీతాఫలం రామ ఫలం లక్ష్మణ ఫలం

**నాగర్ కర్నూల్ ప్రతినిధి: సెప్టెంబర్13(పల్లె వెలుగు)** సీజన్ కొద్దీ ప్రకృతిలో ఎన్నో రుచికరమైన వివిధ రకాల పండ్లు లభిస్తున్నప్పటికీ నల్లమల్ల అటవీ ప్రాంతం కొల్లాపూర్ నాగర్ కర్నూల్ అచ్చంపేట ప్రాంతాలలో విరివిగా నల్లమల్ల విస్తరించడంతో ఆ ప్రాంతంలో శీతాకాలం ప్రారంభ దశలో సీతాఫలం పండ్లు విరివిగా లభిస్తున్నాయి. పుష్కలమైన వర్షాలు వర్షాభావ పరిస్థితుల వల్ల నల్లమల్ల అటవీ ప్రాంతం పచ్చని చెట్లతో కళకళలాడుతూ అనేక రకాల పండ్లు నల్లమల్ల అటవీ ప్రాంతంలో లభిస్తున్నప్పటికీ అందులో ముఖ్యంగా సీతాఫలం ప్రతి సంవత్సరం శీతాకాలం ప్రారంభ దశలో నాగర్ కర్నూల్ జిల్లాలోని నల్లమల్ల అటవీ ప్రాంతంలో ముఖ్యంగా కొల్లాపూర్ అచ్చంపేట ప్రాంతాలలో ఈ పండ్లు ప్రక ృతి సిద్ధంగా సహజంగా అడవులలో వ్యవసాయ పొలాలలో లభిస్తాయి. ఈ ప్రాంతంలో అనేక ఉద్యానవన తోటలకు వ్యవసాయ భూములు అణువుగా ఉన్నప్పటికీ ప్రభుత్వాల చిన్న చూపు అసమర్థత నిర్లక్ష్యం వల్ల నల్లమల్ల ప్రాంతంలో అనేక ఉద్యానవన తోటలు పండ్ల తోటలకు ప్రోత్సహం కరువై అనేక కుటుంబాలు ఉపాధి కోల్పోయి వీధిన పడుతున్నాయి. ముఖ్యంగా ప్రపంచ దేశాలలో శాస్త్రవేత్తలు ఈ ప్రాంతంలో పర్యటించిన చరిత్ర కూడా ఉంది ముఖ్యంగా కొల్లాపూర్ నియోజక వర్గంలో మామిడి పండ్ల తోటలకు ఎంతో ప్రసిద్ధి చెందిన ఈ ప్రాంతం నుంచి మామిడి దిగుబడిని ఇతర దేశాలు ఎగుమతి చేసుకున్న చరిత్ర కూడా ఉన్నప్పటికీ అనేక దేశాల చెందిన శాస్త్రవేత్తలు ఈ ప్రాంతంలో మామిడి తోటలు పరిశీలించారు. దాదాపు కొన్ని లక్షల ఎకరాల భూముల లో రైతులు మామిడి తోటలను పెంచుకొని జీవిస్తున్నప్పటికీ ప్రభుత్వాల ప్రోత్సాహం సహకారం లేకపోవడం వల్ల మామిడి తోటలో మామిడి పంట దిగుబడి కాలేక రైతులు దిగులు చెందుతున్నారు. ఈ నేపథ్యంలో ఒకపక్క మామిడి తోటలు మరోపక్క సీతాఫలం టోటల్ వేసుకోవడానికి ఈ భూములు అనుకూలంగా ఉన్నప్పటికీ ఇప్పటివరకు ప్రభుత్వం రైతులను ప్రోత్సహించకుండా నిరుత్సాహం పరుస్తూ పండ్ల తోటల పెంపకాల పట్ల చిన్నచూపు చూస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. ఎంతో పోషక విలువలు కలిగిన మామిడి పండ్లు సీతాఫలం పండ్లు ఈ ప్రాంతంలో విరివిగా లభిస్తున్నప్పటికీ పట్టించుకునే నాథుడు దిక్కులేడు. మానవుని ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే మామిడి పండ్లతో పాటు సీతాఫలం పండ్లు మానసియొక్క జీర? క్రియను ముఖ్యంగా హైపోథైరాయిడ్ చిగుళ్ల వాపు. మోకాళ్ళ నొప్పులు.తదితర రోగాలను నయం చేసే గుణం కలిగిన సీతాఫలం పండ్ల తోటల పెంపకానికి ప్రభుత్వం ఎందుకు ముందుకు రావడంలేదని రైతులు ప్రశ్నిస్తున్నారు. ఈ ప్రాంతంలో లభించే మామిడి పండ్లు సీతాఫలం పనులు ప్రతి సంవత్సరం మానవుని ఆరోగ్యాన్ని భద్రత భరోసా కల్పించే ఈ పండ్లకు ప్రభుత్వం బాధ్యతగా పనిచేయడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నల్లమల్ల అటవీ ప్రాంతంలో జీవిస్తున్న చెంచులు సీతాఫలం తో పాటు అడవుల్లో దొరికే వివిధ రకాల వనమూలికలు చెట్ల దినుసులు అమ్ముకొని ఉపాధి పొందుతున్నప్పటికీ గిరిజన గిరిపుత్రులకు గిరిజన సంక్షేమ శాఖ అధికారులు కూడా గిరిజనులకు ఉపాధి చూపించలేకపోతున్నారని నల్లమల్ల అడవి ప్రాంతంలో జీవిస్తున్న అనేకమంది చెంచును ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వివిధ రకాల ఆయుర్వేదం మందుల తయారీకి ఉపయోగపడే చెట్ల దినుసులు పండ్లు నల్లమల్ల అటవీ ప్రాంతంలో లభిస్తున్నప్పటికీ ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం వల్లనే ప్రజలు క్రిమిసంహారక మందులతో తయారవుతున్న ఆహారాన్ని తీసుకొని మధ్యలోనే అనేక రోగాలకు గురవుతున్నారని ముఖ్యంగా క్యాన్సర్. డయాబెటిస్. రోగాలు ప్రజలను వెంటాడుతున్నాయని ఈ రోగాలను తగ్గించే ఆయుర్వేద



మందులు సహజంగా ప్రక ృతిలో లభిస్తున్న అనేక రకాల పండ్లను ప్రజలు తినలేక పోతున్నారు. ఎక్కువ శాతం నల్లమల్ల అటవీ ప్రాంతం ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోని నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ అచ్చంపేట నియోజకవర్గం కొన్ని వేల కిలోమీటర్ల వరకు విస్తరించింది. ఈ నల్లమల అడవులలో మానవుని జీవితానికి కావాల్సిన ప్రతి ముఖ్యమైన ప్రక ృతి సిద్ధమైన ఆహారం లభిస్తుంది. అయినప్పటికీ ప్రభుత్వాలు మారిన పాలకులు మారిన అంగట్లో అన్ని ఉన్నా అల్లుని నోట్లో శని ఉన్నట్లు ప్రభుత్వాల అసమర్థత వల్ల నల్లమల్ల అటవీ ప్రాంతంలో లభిస్తున్న వివిధ రకాల వనరులు పండ్లను పండ్ల తోటలను కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వాలపై ఎంతైనా ఉందని ఇప్పటికైనా ప్రభుత్వం గమనించి నల్లమల్ల అటవీ ప్రాంతంలో శాస్త్రీయంగా పరిశోధనలు జరిపి ఈ ప్రాంత ప్రజలకు రైతులకు ఉపాధి కల్పించే అనేక రకాల పండ్లతోటలను ఆయుర్వేద వనమూలికలను స్టాల్స్ రూపంలో విక్రయించాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

## పెండింగ్ లో ఉన్న ఫీజ్ రియింబర్స్ మెంట్, వెంటనే విడుదల చేయాలి.

### ఎమ్మెస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు. వడ్లకొండ సంజయ్ మాదిగ.



**మంచిర్యాల బ్యూరో సెప్టెంబర్ 13, పల్లె వెలుగు** గత 3 సంవత్సరాల నుంచి పెండింగ్ లో ఉన్న ఫీజ్ రియంబర్స్ మెంట్ స్కాలర్ షిప్ లు వెంటనే విడుదల చేయాలనీ మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఐబీ చౌరస్తా లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా వడ్లకొండ సంజయ్ మాదిగ మాట్లాడుతూ.....ఫీజ్ రియింబర్స్ స్కాలర్ షిప్ రాక ప్రైవేట్ కళాశాలలో ఫీజ్ లు కట్టలేక పేద మధ్యతరగతి విద్యార్థులు ఇబ్బందిలు పడుతున్నారని అన్నారు.గత %దీ=ూ% ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తపై నిర్లక్ష్యం వహించిందనిమరి ఇప్పుడున్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వమైన విద్యార్థుల పట్ల చిత్తశుద్ధితో ఫీజ్ రియింబర్స్ మెంట్ స్కాలర్ షిప్ లు వెంటనే విడుదల చేయాలని కోరారు. లేనిపక్షంలో జిల్లావ్యాప్తంగా మాదిగ స్టూడెంట్ ఫోరం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమలో ఎంఎస్ఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

## రోడ్డు విస్తరణ పనుల కారణంగా ఓ.ఆర్ఆర్ సర్వీస్ రోడ్డు బంద్

### వాహనదారులు ప్రత్యామ్నాయంగా సింప్లెక్స్ నుండి ఎన్ హెచ్ 44 దారి గుండా వెళ్లాలి

### శంషాబాద్ ట్రాఫిక్ సిఐ ప్రమోద్ కుమార్




**శంషాబాద్,సెప్టెంబర్ 13,( పల్లె వెలుగు ప్రతినిధి )** రాజేంద్రనగర్ నియోజకవర్గం హిమాయత్ సాగర్ సర్వీస్ రోడ్డు అయినా రాజేంద్రనగర్ నార్త్ టోల్ ప్లాజా నుండి రాజేంద్రనగర్ సౌత్ టోల్ ప్లాజా 1.8 కిలోమీటర్ మేర సర్వీసు రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్న కారణంగా శంషాబాద్ నుండి కిస్మత్పూర్, రాజేంద్రనగర్ గచ్చిబౌలి వ్యపు వెళ్లే ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డు మూసి వేయడం జరిగిందనిశంషాబాద్ ట్రాఫిక్ సిఐ ప్రమోద్ కుమార్ తెలిపారు. వాహనదారులు ప్రత్యామ్నాయ రోడ్డు అయినా సింప్లెక్స్ నుండి ఎన్ హెచ్ 44 దారి గుండా వెళ్లాలి. కార్లు మరియు హెవీ వెహికల్స్ ఉన్న వాహనదారులు గచ్చిబౌలి వెళ్లేవారు తొండుపల్లి టోల్ ప్లాజా నుంచి వెళ్లగలరని అదేవిధంగా ద్విచక్ర మరియు ఆటో వాహనదారులు ఎన్ హెచ్ 44 నుండి అరాంఘర్ మెహదీపట్నం నుంచి గచ్చిబౌలి వెళ్లాలని సూచించారు.





# రాష్ట్రంలో ఉప ఎన్నికలు ఖాయం



## గద్వాల కోటపై గులాబీ జెండా ఎగురవేస్తాం
## పదిమంది ఎమ్మెల్యేలు రాజీనామా చేయక తప్పదు
## గద్వాల బిఆర్ఎస్ గర్జన సభలో కేటీ రామారావు వెల్లడి

**నాగర్ కర్నూల్ ప్రతినిధి సెప్టెంబర్13(పల్లె వెలుగు):** తెలంగాణ రాష్ట్రంలో రాబోయే తొమ్మిది నెలల్లో ఉప ఎన్నికలు రావడం ఖాయమని పార్టీ ఫిరాయించిన పదిమంది ఎమ్మెల్యేలు రాజీనామా చేయక తప్పదని తెలంగాణ భారత సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. శనివారం జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో భారత రాష్ట్ర సమితి నిర్వహించిన నడిగడ్డ టిఆర్ఎస్ గర్జన సభ లో ఆయన ప్రసంగిస్తూ టిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన పదిమంది ఎమ్మెల్యేలపై సుప్రీంకోర్టు సీరియస్ గా ఉందని తొందరలోనే పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలు రాజీనామా చేయడం ఖాయమని జరగబోయే ఉప ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ రాష్ట్ర సమితి ప్రభంజనం మారుమోగుతుందని అన్నారు. గద్వాల ఎమ్మెల్యే బండ్ల క ృష?మోహన్ రెడ్డి పై కేటి రామారావు నిప్పులు చెరిగారు గత ఎన్నికల ముందు టిఆర్ఎస్ పార్టీ నుంచి గెలుపొందిన బండ్ల క ృష?మోహన్ రెడ్డి ఊసరవెల్లి రాజకీయాలు చేస్తున్నాడని ఇప్పటికీ టిఆర్ఎస్ పార్టీలో ఉన్నట్లు దంకా బజాయిస్తూ ప్రజలను మోసం చేస్తున్నాడని ఆయన తీవ్రస్థాయిలో విమర్శించారు. టిఆర్ఎస్ పార్టీ వీడి కాంగ్రెస్ పార్టీలో చేరిన బండ్ల క ృష?మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్లో చెక్కభజన చేస్తున్నాడని ఈ నియోజకవర్గ ప్రజలు ఎమ్మెల్యే క ృష?మోహన్ రెడ్డి తీరుపై మండిపడుతున్నారని ఆయన అన్నారు. ఇప్పటికీ కాంగ్రెస్ పార్టీలో చేరినప్పటికీ ప్రజలకు లీకలు ఇస్తూ టిఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతున్నానని నియోజకవర్గ అభివ ృద్ధి కోసం ముఖ్యమంత్రితో కలవడం జరిగిందని చెప్పుకోవడం వల్ల క ృష?మోహన్ రెడ్డికి సిగ్గుచేటని అన్నారు. ఈ గద్వాల నియోజకవర్గం బండ్ల క ృష?మోహన్ రెడ్డి చేరికతో ఏ విధంగా అభివ ృద్ధి చెందిందో చూపించాలని ఆయన డిమాండ్ చేశారు. కథ ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీ పథకాలు రైతు భరోసా పథకం కింద ఎకరాకు 15 వేల రూపాయలు బండ్ల క ృష?మోహన్ రెడ్డి ఎందుకు ఇప్పించలేదని నియోజక వర్గ అభివ ృద్ధి కోసం మాత్రమే ముఖ్యమంత్రితో కలుస్తున్నట్లు చెప్పుకుంటున్న ఎమ్మెల్యే గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు ఎందుకు అమలు చేయలేదని వాటిని ఈ నియోజకవర్గ ప్రజలకు ఎప్పుడు అందిస్తాడని కే.టి.రామారావు ప్రశ్నించారు. మహిళలకు నెలకు 2500 రూపాయలు. ఆసరా పెన్షన్లను నాలుగువేల రూపాయలు. కళ్యాణ లక్ష్మి. షాదీ ముబారక్ కింద వివాహం చేసుకున్న మహిళలకు తులం బంగారం ఉచిత ఆరు గ్యారెంటీ పథకాలు ఎక్కడ ఉన్నాయని ప్రశ్నించారు. రాష్ట్రంలో కోటి 67 లక్షల మంది మహిళలు కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన హామీల కోసం ఎదురుచూస్తున్నారని వాటిని బండ్ల క ృష?మోహన్ రెడ్డి ముఖ్యమంత్రితో అమలు చేయించాలని ఆయన డిమాండ్ చేశారు. అన్ని రంగాలలో మారముల ప్రాంతం వెనుకబడ్డ గద్వాల ఈ ప్రాంతాన్ని గత టీఆర్ఎస్ 10 సంవత్సరాల పాలనలో అభివ ృద్ధి పథంలో నడిపించడం జరిగిందని ఈ నియోజకవర్గంలో గట్టు ఎత్తిపోతల పథకం తుమ్మిళ్ల ఎత్తిపోతల పథకం చేపట్టి ఈ ప్రాంత రైతాంగానికి 2 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే ఈ పథకాలను పూర్తి చేశామని అన్నారు. కేవలం గట్టు ఎత్తిపోతల పథకం 40% పనులు పూర్తయినా కూడా మిగతా పనులు కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు చేపట్టలేకపోతుందని ఆయన దుయ్యబట్టారు. గద్వాల నియోజకవర్గాన్ని జోగులంబ గద్వాల జిల్లాగా చేసిన ఘనత టిఆర్ఎస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావుకి దక్కిందని అన్నారు. గద్వాల జోగులాంబ జిల్లా లో మెడికల్ కళాశాల తో పాటు నర్సింగ్ కళాశాల. జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ కార్యాలయాలు. అనేక అభివ ృద్ధి పనులు దాదాపు 1275 డబల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మించిన ఘనత గత టిఆర్ఎస్ ప్రభుత్వానికి దక్కిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకుండా గత ప్రభుత్వం చేపట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు మూడు రంగులు వేసి ఇందిరమ్మ పేరు పెట్టి ఇందిరమ్మ గ ృహ నిర్మాణాలు చేపట్టినట్లు చెప్పుకోవడం సిగ్గుచేటని అన్నారు. తమ ప్రభుత్వంలో ఇచ్చిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు కాంగ్రెస్ రంగు పులిమిన నైజాం దొంగలు కాంగ్రెస్ ఉన్నారని అన్నారు. అంతేకాక ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి 18 లక్షల ఎకరాలకు సాగునీరు అందించడం జరిగిందని వెనుకబడ్డ పాలమూరు జిల్లాలో ఎక్కడ చూసినా పచ్చని పైర్లతో పంట పొలాలు కలకలలాడుతున్నాయని అన్నారు. ఈ ప్రభుత్వం వచ్చి దాదాపు రెండు సంవత్సరాల కాలం గడిచినా కూడా ఇప్పటివరకు ఒక్క హామీ కూడా అమలు చేయలేదని ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వస్తుందని భావించిన ఈ ప్రభుత్వం భయపడి స్థానిక సంస్థల ఎన్నికలు కూడా నిర్వహించడం లేద%ూ

## సూపర్ సిక్స్ హిట్‌తో వైసీపీలో వణుకు



సూపర్ సిక్స్ సూపర్ హిట్ కావడంతో వైసీపీలో వణుకుపుడుతోందని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేమూరి ఆనంద్ సూర్య అన్నారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడారు. కూటమి పాలనలో అమలు చేస్తున్న పథకాలతో అన్ని వర్గాల ప్రజలు సంతోషంలో ఉన్నారని, వైసీపీ హయాంలో పథకాల పేరుతో దోపిడీ చేసి, నిధులను తాడేపల్లి ప్యాలెసకు తరలించుకుపోయారని విమర్శించారు. వైసీపీ హయాంలో నిరుద్యోగం 24 శాతానికి చేరి దేశంలోనే ఏపీ ప్రథమ స్థానంలో నిలిస్తే, కూటమి పాలనలో అభివ ృద్ధి, సంక్షేమంలో ఏపీ దేశంలోనే నంబర్ వన్ స్థానంలో ఉందన్నారు.

# తేనెటీగల పెంపకం ద్వారా ఉపాధి అవకాశాలు



## - సింగరేణి సంస్థ దత్తత గ్రామంలో మహిళలకు తేనెటీగల పెంపకాన్ని ప్రోత్సహించడం అభినందనీయం..
## - మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు తేనెటీగల పెంపకంలో శిక్షణ..
## - తేనెటీగలతో కూడిన బాక్సుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే

### గండ్ర సత్యనారాయణ రావు..

**భూపాలపల్లి సెప్టెంబర్ 13 పల్లె వెలుగు ప్రతినిధి:** తేనెటీగల పెంపకం ద్వారా ఉపాధి అవకాశాలతో పాటు పర్యావరణానికి మేలు చేయడమే కాకుండా, మహిళలను ఆర్థికంగా బలపడేలా చేస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.శనివారం సాయంత్రం భూపాలపల్లి మంజూరునగర్ లోని సింగరేణి ఇల్లందు క్లబ్ లో ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ - భూపాలపల్లి ఏరియా వారి ఆధ్వర్యంలో సింగరేణి జీఎం రాజేశ్వర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన తేనెటీగల పెంపకం పై శిక్షణ మరియు తేనెటీగలతో కూడిన బాక్సుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సింగరేణి సీ అండ్ ఎండీ బలరాం, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మరియు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ హాజరయ్యారు. ముందుగా అతిథుల చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఈ కార్యక్రమాన్నుద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ... భూపాలపల్లి లో సింగరేణి సంస్థ దత్తత గ్రామమైన గడ్డిగానిపల్లిలో మహిళలకు సింగరేణి భూపాలపల్లి ఏరియా వారి ఆధ్వర్యంలో తేనెటీగల పెంపకంపై శిక్షణనిచ్చి ప్రోత్సహించడం అభినందనీయమని అన్నారు. మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఈ యెక్క తేనెటీగల పెంపకంలో శిక్షణ ఇవ్వడం గొప్ప విషయమన్నారు. ఈ చక్కని కార్యక్రమం ద్వారా మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడం, వారిని ఆర్థికంగా స్వాలంబన వైపు నడిపించడం సింగరేణి సంస్థ సీఎస్ఆర్ లక్ష్యమన్నారు. తేనెటీగల పెంపకం మరియు శిక్షణ కోసం రూ.24 లక్షలు సింగరేణి సంస్థ సీఎస్ఆర్ ద్వారా కేటాయించినట్లు ఎమ్మెల్యే గుర్తు చేశారు. అదేవిధంగా, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు సింగరేణి సంస్థ స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ ద్వారా చదువుకున్న వారికి 36 రకాల ఉచిత కోర్సుల్లో శిక్షణ కూడా ఇస్తున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు. అనంతరం గడ్డిగానిపల్లికి చెందిన శిక్షణ పూర్తి చేసుకున్న మొత్తం 100 మంది మహిళలకు తేనెటీగలతో కూడిన బాక్సులను పంపిణీ చేశారు.









# కిర్క్ హత్యలో కార్ల్ మార్క్స్ ప్రమేయం

అమెరికా కళాశాలల్లో అల్లరిమూకలు కాల్పులు జరిపిన వార్తలు తరచూ వింటుంటాం. ఇది అలాంటి హత్య కాదు. అమెరికన్లేగాక ఈ వార్త తెలిసిన వారంతా దీన్ని ఒకానొక హత్యా సంఘటనగా తేలిగ్గా తీసిపడేయడం లేదు. దాన్నొక భిన్న సైద్ధాంతిక శిబిరాల ఘర్షణగా చూస్తున్నారు. వివిధ దేశాలపై, వివిధ సమూహాలపై ట్రంప్ అనుసరిస్తున్న కక్షసాధింపు విధానాల మీద జరుగబోయే ప్రతిచర్యలకు ఇదొక మచ్చుతునక అంటున్నారు. ఇది ఇంతటితో ఆగదని కూడ కొందరు అంటున్నారు. చార్లీ కిర్క్ మీద కాల్పులు జరిపిన విద్యార్థిని పోలీసులు గుర్తించారు, అరెస్టు చేశారు. అతని పేరు టేలర్ రాబిన్‌సన్. 22 ఏళ్ల యువకుడు. హంతకుడ్ని చూసి ఉథా గవర్నర్ స్పెన్సర్ కాక్స్ షాక్‌కు గురయ్యాడు. రాబిన్‌సన్ కుటుంబంతో అతనికి సన్నిహిత సంబంధాలున్నాయి. మంచి కుటుంబంబీ మంచి అబ్బాయిబీ కానీ ఇంతలో ఇలా ఎలా రాడికల్‌గా మారిపోయాడు అంటూ ఆశ్చర్యపోయాడు. అమెరికాలో కూడా కమ్యూనిస్టు తీవ్రవాదుల్ని రాడికల్స్ అంటారు. చార్లీ కిర్క్ క్రైస్తవ మతవాదిబీ అతివాద జాతీయవాది. సులువుగా చెప్పుకోవాలంటే అమెరికాలో పురాతన అమెరికన్లు, సనాతన క్రైస్తవులు మాత్రమే ఉండాలని ప్రగాఢంగా నమ్మేవాడు. 2016 అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ "అమెరికాకు పూర్వ వైభవాన్ని పునరుద్ధరిద్దాం" (%మీుఎవ ూఎవతీఅఋ +తీమ్ఞ్ ూస్త్రుఅఅ -- హీూ+ూ%) అనే నినాదాన్ని ఇచ్చాడు. ఉదారవాదాన్ని తిరస్కరించడం, ప్రపంచీకరణను వ్యతిరేకించడం, అమెరికాకు వలసల్ని అడ్డుకోవడం, అన్నింటా అమెరికా ప్రయోజనాలే ముఖ్యం అనడం ఇందులో ముఖ్యమైన అంశాలు. రోనాల్డ్ రీగన్ 1980లలోనే ఇలాంటి నినాదాలు ఇచ్చాడు. అయితే, ట్రంప్ వాటికి మరింత పదునుపెట్టాడు. ట్రంప్ విధానాలను ఛార్లీ గట్టిగా అందిపుచ్చుకున్నాడు. వాటిని దేశమంతటా విస్తృతంగా ప్రచారం చేయడానికి 'టర్నింగ్ పాయింట్ యూఎస్ఏ' అనే సంస్థను నెలకొల్పాడు. 2020 నవంబరు నెలలో జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో డెమోక్రాట్ జో బైడెన్ చేతిలో ట్రంప్ ఓడిపోయాడు. అయినా ప్రెసిడెంట్ ఎలెక్ట్‌కు అధికారాన్ని అప్పచెప్పి గద్దె దిగడానికి ట్రంప్ ఒప్పుకోలేదు. 2021 జనవరి 6న వాషింగ్టన్ డీసీలో తన అనుచరులైన అల్లరిమూకలతో ఒక కపట దాడిని నిర్వహించాడు. ఆ అల్లర్లలో కిర్క్ కీలక పాత్ర పోషించి ట్రంప్‌కు మరింత దగ్గర అయ్యాడు. ట్రంప్ రెండోసారి శ్వేతభవన నివాసి కావడంతో కిర్క్ మరింత రెచ్చిపోయాడు. చార్లీకి ఉదారవాదం అస్సలు పడదు. ఒక్కసారి అందులో పడితే కొట్టుకుపోతాం అనేది అతని ప్రగాఢ నమ్మకం. ఉదారవాదం అంటే ఇతర మతాలను, ఇతర దేవుళ్ళను గౌరవించాలి. మహిళల్ని ఆదరించాలి. అతనికి గర్భస్రావం, విడాకులు కూడా నచ్చవు. ఎల్‌జీబీటీ క్యూ హక్కులు అస్సలు నచ్చవు. ఉదారవాదాలకు మూలం కార్ల్ మార్క్స్ అని అతని అక్కసు. తన ప్రత్యర్థుల్ని 'సాంస్కృతిక మార్క్సిస్టులు' అని తిట్టేవాడు. ఇదో విచిత్ర పదబంధం. మార్క్సిజం ఆర్థిక మూలాలను మాత్రమే పట్టించుకుంటుంది గానీ సాంస్కృతిక అంశాలను పట్టించుకోదని మన దేశంలో నయా అంబేద్కరిస్టులు కొందరు విమర్శిస్తుంటారు. కిర్క్ మార్క్సిజాన్ని ఒక పెద్ద ఉపద్రవంగా పరిగణించేవాడు. ఒకసారి మార్క్సిజం వలలో పడితే ఆర్థిక, రాజకీయ, సామాజిక, సాంస్కృతిక అంశాలన్నింటిలోనూ రాజీపడాల్సి వస్తుందని అతను భావించేవాడు. ప్రపంచవ్యాప్తంగా అమెరికా బలపడాలంటే ఫాసిజం, నాజీజం వంటి సిద్ధాంతాలను పునరుద్ధరించాల్సిందే అని నమ్మేవాడు. 'సాంస్కృతిక బోల్షివిక్కు' అనే మాటను హిట్లర్ కాలపు జర్మనీలో ఒక తిట్టుగా వాడేవారు. ఇప్పుడు అమెరికాలో ట్రంప్ అనుయాయులు తమ ప్రత్యర్థుల మీద ఇదే మాటను ప్రయోగిస్తున్నారు. ట్రంప్ బలహీనపడుతున్న దశలో చార్లీ కిర్క్ చెలరేగిపోతుండడం చాలా మందికి చికాకు తెప్పించింది. ఆ మేరకు అమెరికా యువతరంలో అతని మీద ఏవగింపు కూడా పెరుగుతూ వచ్చింది. రాబిన్‌సన్ చాలాకాలంగా కిర్క్ కదలికల్ని గమనిస్తున్నట్టు విచారణలో తేలింది. కిర్క్ సనాతన భావాల్ని అతను అసహ్యించుకునేవాడట. అతన్ని 'ఫాసిస్టు' అనేవాడట. ట్రంప్ కన్నా ముందు వీడి ఆట కట్టించాలి అనే భావంతో ఉండేవాడట. కిర్క్ హత్యకు వాడిన తుపాకీతో పాటు కొన్ని బుల్లెట్లను కూడ రాబిన్‌సన్ నుంచి ఫెడరల్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఒక బుల్లెట్ కేసింగ్ మీద 'రేయ్ ఫాసిస్ట్! అందుకో' అని రాసి ఉంది. ఇంకో కేసింగ్ మీద 'బెల్లా సియావో' అని రాసి ఉంది. ముస్సోలిని ఫాసిస్టు పాలన రోజుల్లో అతనికి వ్యతిరేకంగా బాధితులు పాడుకున్న ఇటాలియన్ పాట పల్లవి అది. అంటే ఛార్లీ కిర్క్‌ను రాబిన్‌సన్ ఎంతగా అధ్యయనం చేశాడో అతని మీద ఎంతగా కసితో రగిలిపోయాడో అర్థం అవుతోంది. రెండవ ప్రపంచ యుద్ధకాలంలో ఇటలీలో ఫాసిజాన్నీ, జర్మనీలో నాజీజాన్నీ కార్ల్ మార్క్స్ అభిమానులు అంతం చేశారు. ఇప్పుడు అమెరికా ఫాసిస్టుల మీద కూడా సాంస్కృతిక మార్క్సిస్టులే తిరగబడుతున్నారు మరి.



## ఆదివాసీలకు అక్షర జ్ఞానం అందించలేని కూటమి ప్రభుత్వం సిగ్గుపడాలి



ఆదివాసీలకు అక్షర జ్ఞానం అందించలేని కూటమి ప్రభుత్వం సిగ్గుపడాలి అని పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల వ్యాఖ్యానించారు. శనివారం ఈమేరకు ఆమె ఎక్స్ వేదికగా స్పందించారు. 'గిరిజన విద్యకు మహర్దశ, పెద్దపీట లాంటి ఆరాటేపు మాటలకే ప్రభుత్వం పరిమితమైంది. గిరిజన సంక్షేమంపై మీరు వేసింది కత్తిపీట. మంత్రులుగా మహర్దశ మీకు కానీ... గిరిజన బిడ్డలకు కాదు. పాఠశాలలు తెరచుకుని మూడు నెలలు దాటినా... ఏజెన్సీ ప్రాంతాల్లోని బడులలో కనీసం ఒక్క ఉపాధ్యాయుడు లేడంటే రాష్ట్రంలో ప్రభుత్వం ఉన్నట్లా? లేనట్లా? విద్యాశాఖ పనిచేస్తున్నట్లా? నిద్దరపోతున్నట్లా? గిరిపుత్రుల విద్యోన్నతికి కూటమి ప్రభుత్వం తిలోదకాలు ఇచ్చింది. వెలుగుల పేరుతో గిరిజన విద్యార్థుల జీవితాల్లో చీకట్లు నింపుతోంది. ఉపాధ్యాయులు లేక, చదువులు సాగక రాష్ట్రంలో గిరిజన విద్య కుంటుపడింది. డీఎస్సీ నియామకాలు జరిగేంతవరకూ ఆదివాసీ బిడ్డలకు చదువులు దూరం చేయడం తగదు. పాడేరు, అరకు ఏజెన్సీ ప్రాంతాల్లో దాదాపు 70 పాఠశాలల్లో ఇదే పరిస్థితి నెలకొంది. ఖాళీలను భర్తీ చేసేంతదాకా విద్యా వలంటీర్లను నియమించి గిరిపుత్రుల చదువులు సాగేలా చర్యలు తీసుకోవాలని మంత్రి లోకేశ్‌ను కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుంది' అని షర్మిల పేర్కొన్నారు.

## సీఎం రేవంత్‌రెడ్డితో బీసీ కమిషన్ సభ్యుల భేటీ!



ఏడాది కాలంగా తెలంగాణ బీసీ కమిషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యకలాపాలను కమిషన్ చైర్మన్ నిరంజన్ సీఎం రేవంత్ రెడ్డికి వివరించారు. చైర్మన్ నిరంజన్‌తో పాటు కమిషన్ సభ్యులు రాపోలు జయప్రకాశ్, బాలలక్ష్మి శనివారం జూబ్లిహిల్స్‌లోని నివాసంలో సీఎం రేవంత్‌రెడ్డితో భేటీ అయ్యారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించేందుకు అవలంబించాల్సిన వ్యూహం పట్ల ఈ సందర్భంగా వారు సీఎంతో చర్చించినట్లు సమాచారం.

# అమరావతిపై వైసీపీకి ద్వేషం తగ్గలేదు: రాజధాని రైతులు

వచ్చే ఎన్నికల్లో వైసీపీ మళ్లీ అధికారంలోకి వస్తే.. పార్టీ అధినేత వైఎస్ జగన్ విశాఖపట్నం వెళ్లరని.. రాజధాని అమరావతి నుంచే పాలన చేస్తారంటూ ఆ పార్టీ సమన్వయకర్త సజ్జల రామకృషా?రెడ్డి తాజాగా వ్యాఖ్యలు చేశారు. దీనిపై రాజధానికి భూములు ఇచ్చిన రైతులు శనివారం అమరావతిలో స్పందించారు. అమరావతిపై వైసీపీ నేతలు ఇంకా విషం కక్కుతున్నారంటూ వారు మండిపడ్డారు. మరో సారి వైసీపీ మాటలు నమ్మి మోసపోమంటూ రాజధాని రైతులు కుండబద్దలు కొట్టారు.సీఆర్డీఏ చట్ట పరిధిలో అభివృద్ధి కాదని ఇతర ప్రాంతాల్లో ప్రభుత్వ భవనాలు కడతామనటం మరో చిచ్చు పెట్టే ప్రయత్నమేనని వారు అభిప్రాయపడ్డారు. పరిపాలనకు ప్రస్తుతం ఉన్న సచివాలయం సరిపోతుందని.. కొత్త భవనాలు అనవసరం అంటూ చేసిన వ్యాఖ్యలతో ఇంకా అమరావతిపై ఆ పార్టీ నేతల్లో ద్వేషం తగ్గలేదన్న విషయం స్పష్టమైందని రాజధాని రైతులు ఈ సందర్భంగా స్పష్టం చేశారు.ప్రస్తుతం ఉన్న సచివాలయం, హైకోర్టు భవనాలనే నిన్నటి వరకూ గ్రాఫిక్స్ అంటూ వైసీపీ నేతలు ఎద్దేవా చేశారని రైతులు పేర్కొన్నారు. అలాంటిది ఆయా భవనాలు సరిపోతాయంటూ ప్రస్తుతం వారు పేర్కొనడం ఎంత వరకు సబబూ అని అమరావతి రైతులు ప్రశ్నించారు. సీఆర్డీఏ చట్టం ప్రకారం అమరావతిని అభివృద్ధి చేస్తూ.. రైతులకు న్యాయం చేస్తానన్న మాటకు కట్టుబడి సీఎం నారా చంద్రబాబు నాయుడు ముందుకెళ్తున్నారని తెలిపారు.11 సీట్లకు పరిమితమైన వైసీపీ పార్టీకి చెందిన నేతలు.. ఏడాదిన్నర తర్వాత బయటకు వచ్చి అమరావతి నుంచే పాలన ఉంటుంది.. కొత్త భవనాలు అవసరం లేదంటూ వైసీపీ నేతలు చేస్తున్న వ్యాఖ్యలు దేనికి సంకేతమంటూ వారు సందేహం వ్యక్తం చేశారు. భూ త్యాగాలు చేసిన రైతుల్ని మరోసారి నట్టేట ముంచుతామని చెప్పిస్తున్న జగన్ రెడ్డి వైఖరిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని రైతులు కుండబద్దలు కొట్టారు. కల్లబొల్లి మాటలతో మళ్లీ ఎన్నికలకు సిద్ధమవ్వాలనుకుంటున్న వైసీపీకి వచ్చే ఎన్నికల్లో వచ్చేది కేవలం సింగిల్ డిజిట్టే మాత్రమేనంటూ రాజధాని రైతులు ఈ సందర్భంగా జోస్యం చెప్పారు.

**అసలు పాయింట్ ఇది..** 2014లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాలుగా విడిపోయింది. దీంతో ఆంధ్రప్రదేశ్‌కు రాజధాని లేని రాష్ట్రంగా మారింది. అదే సమయంలో ఎన్నికలు సైతం జరగడంతో.. ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు సారథ్యంలో ప్రభుత్వం ఏర్పాటు అయింది. అనంతరం రాజధానిని ఏపీలోని అన్ని జిల్లాలకు సమాన దూరంలో ఉండే విధంగా గుంటూరు జిల్లాలోని తూళ్లూరు ప్రాంతంలో ఏర్పాటు చేశారు. దాదాపు 29 గ్రామాల ప్రజలు, రైతులు.. సీఎం చంద్రబాబు పిలుపు మేరకు వేలాది ఎకరాల భూమిని రాజధాని కోసం ఇచ్చారు.దీంతో ప్రధాని మోదీ చేతుల మీదగా.. రాజధాని అమరావతి నిర్మాణం చేపట్టారు. ఈ రాజధాని నిర్మాణానికి వైసీపీ అధినేత వైఎస్ జగన్ సైతం అసెంబ్లీ వేదికగా మద్దతు తెలిపారు. ఇంతలో 2019 ఎన్నికలు వచ్చాయి. ఈ ఎన్నికల్లో ఏపీ ఓటరు వైసీపీకి పట్టం కట్టాడు. దాంతో వైఎస్ జగన్ ప్రభుత్వం ఏర్పాటు అయింది. అనంతరం ఏపీకి మూడు రాజధానులంటూ వైఎస్ జగన్ అసెంబ్లీ సాక్షిగా ప్రకటించారు. దీంతో రాజధానికి భూములు ఇచ్చిన రైతులు తీవ్ర ఆందోళన చెందారు. అందులో భాగంగా వారంతా ఆందోళనలు, నిరసనలు, ధర్నాలతోపాటు మహా పాదయాత్ర సైతం చేపట్టారు.కానీ వైఎస్ జగన్ ప్రభుత్వం మాత్రం వెనక్కి తగ్గలేదు. అంతేకాకుండా రాజధాని రైతులు చేపట్టిన అన్ని దీక్షలను జగన్ ప్రభుత్వం ఉక్కు పాదంతో అణచివేసింది. ఇంతలో మళ్లీ ఎన్నికలు వచ్చాయి. ఈ ఎన్నికల్లో బీజేపీ, టీడీపీ, జనసేన కలిసి పోటీ చేశాయి. దీంతో ఈ కూటమికి ఏపీ ఓటరు పట్టం కట్టాడు. దాంతో కూటమికి 164 సీట్లు వచ్చాయి. వైసీపీకి కేవలం 11 స్థానాలు మాత్రమే వచ్చాయి. ప్రతిపక్ష హోదా సైతం ఆ పార్టీకి దక్కలేదు. దీంతో తమకు ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీకి వస్తానంటూ వైసీపీ అధినేత వైఎస్ జగన్ స్పష్టం చేశారు. ఆ హోదా కోసం ఆయన ఏపీ హైకోర్టును ఆశ్రయించారు.

ఆయనతోపాటు ఆ పార్టీ ఎమ్మెల్యేలు సైతం అసెంబ్లీకి రాకుండా డుమ్మా కొట్టేశారు. అలాంటి వేళ.. వైసీపీ మళ్లీ అధికారంలోకి వస్తే.. రాజధాని అమరావతి నుంచే వైఎస్ జగన్ పాలన చేస్తారంటూ ఆ పార్టీ సమన్వయ కర్త సజ్జల రామకృషా?రెడ్డి వ్యాఖ్యలు చేయడంతో రైతుల ఆగ్రహం కట్టలు తెంచుకొంది.

## అపరిష్కృత కేసులకు అందరూ బాధ్యులే

చాలా కాలంగా వివిధ కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసులు పరిష్కారం కాకపోవడానికి అందరం బాధ్యులమని జిల్లా పోర్ట్ ఫోలియో జడ్జి, హైకోర్టు జడ్జి జస్టిస్ కె.లక్ష్మణ్ అన్నారు. న్యాయవాదులు, న్యాయమూర్తులు, కక్షిదారులు కేసుల పరిష్కారానికి సమాన బాధ్యత తీసుకోవాలని సూచించారు. వరంగల్‌లో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా వచ్చారు. ఈ సందర్భంగా మోటార్ ప్రమాద బీమా కేసులను పరిష్కరించారు. అనంతరం హైకోర్టు జడ్జి మాట్లాడుతూ.. మధ్యవర్తిత్వం ద్వారా కేసుల పరిష్కారానికి కక్షిదారులు సహకరించాలని కోరారు. ఈమేరకు వరంగల్ జిల్లా న్యాయసేవాధికార సంస్థ భవనం ఎదుట మధ్యవర్తిత్వం ద్వారా జరిగే లాభాలకు సంబంధించిన బ్యానర్‌ను ఆవిష్కరించారు.

# చుక్క నీటినీ వదలొద్దు



**కృష్ణా జలాల్లో ఇంతకాలం జరిగిన అన్యాయానికి అడ్డుకట్ట వేయా**

**గరిష' వాటా సాధనకు పట్టుబట్టాలి**

**ఆధారాలన్నీ ట్రిబ్యునల్‌కు అందించాలి**

**రాష్టానికి మొత్తం 904 టీఎంసీలు రావాలి**

**299 టీఎంసీలకు ఒప్పుకొని గత సర్కారు తెలంగాణకు తీరని అన్యాయం చేసింది**

**కృష్ణా ట్రిబ్యునల్‌లో తెలంగాణ వాదనలపై ఉన్నతాధికారులకు సీఎం దిశానిర్దేశం**

**23, 24, 25 తేదీల్లో ట్రిబ్యునల్లో విచారణ**

"నికర జలాలైనా, మిగులు జలాలైనా, వరద జలాలైనా సరే.. తెలంగాణకు చెందాల్సిన నీటి వాటాలో చుక్క నీరు కూడా వదులుకునేది లేదు. కృషా? జలాల్లో గరిష' నీటి వాటాను సాధించుకునేందుకు పట్టుబట్టాలి. అందుకు అవసరమైన ఆధారాలన్నీ వెంటనే సిద్ధం చేసి, న్యాయ నిపుణులకు అందించాలి. కృషా? జలాల్లో తెలంగాణకు రావాల్సిన ప్రతి నీటి బొట్టును దక్కించుకోవాలి. రాష్ట్రానికి రావాల్సిన న్యాయమైన వాటాను సాధించి తీరాలి" అని న్యాయ నిపుణులు, నీటి పారుదల శాఖ అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈనెల 23, 24, 25 తేదీల్లో న్యూఢిల్లీలో కృషా? జలాల వివాద ట్రిబ్యునల్ విచారణలో తెలంగాణ తుది వాదనలు వినిపించాల్సి ఉంది. ఈ నేపథ్యంలో శనివారం సీఎం రేవంత్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది సీఎస్ వైద్యనాథన్, కేంద్ర జలవనరుల సంఘం మాజీ చైర్మన్ కుశ్వీందర్ వోహ్రా, నీటిపారుదల శాఖ సలహాదారు ఆదిత్యనాథ్‌దాస్, నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా, సీఎంవో కార్యదర్శి మాణిక్కరాజ్ కన్నన్, ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, ఈఎన్‌సీ అంజద్ హుస్సేన్‌తో ఆయన సమీక్ష నిర్వహించారు. ట్రిబ్యునల్ ఎదుట అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రయోజనాలను కాపాడేందుకు బలమైన వాదనలు వినిపించాలని అధికారులను ఆదేశించారు. మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి విచారణకు హాజరవుతారని చెప్పారు. "ఇంత కాలం కృషా? జలాల్లో జరిగిన అన్యాయానికి అడ్డుకట్ట వేయాలి. మనకు రావాల్సిన ప్రతి నీటి బొట్టును దక్కించుకునేలా సమర్థంగా వాదనలు వినిపించాలి. ఉమ్మడి రాష్ట్రం నుంచి ఇప్పటి వరకు కృషా? నదిపై ఉన్న ప్రాజెక్టులు, నిర్మించ తలపెట్టిన ప్రాజెక్టులు, అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టులు, నిర్లక్ష్యంగా వదిలేసిన ప్రాజెక్టుల వివరాలన్నీ ట్రిబ్యునల్ ముందుంచండి. ఉమ్మడి రాష్ట్రంలో జారీ చేసిన జీవోలు, మెమోలు, డాక్యుమెంట్లన్నీ సిద్ధంగా ఉంచుకోండి. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఉన్న ప్రాజెక్టుల వివరాలన్నీ ట్రిబ్యునల్‌కు అందించండి" అని న్యాయ నిపుణులకు దిశానిర్దేశం చేశారు.

**తీరని ద్రోహం చేసిన కేసీఆర్ సర్కార్** కృషా? జలాల్లో తెలంగాణకు రావాల్సిన నీటి వాటాలను సాధించకపోగా ఏపీకి 512 టీఎంసీలను కట్టబెట్టి, రాష్ట్రానికి 299 టీఎంసీల వాటాకు ఒప్పుకొని గత ప్రభుత్వం తీరని అన్యాయం చేసిందనే అంశం సమావేశంలో చర్చకు వచ్చింది. ఉమ్మడి ఏపీకి కేటాయించిన 811 టీఎంసీల్లో తెలంగాణ వాటాగా 299 టీఎంసీలు చాలని అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఒప్పుకొన్న విషయాన్ని ట్రిబ్యునల్ ముందు ఏపీ ప్రస్తావించిందని న్యాయ నిపుణులు సీఎంకు వివరించారు. దాంతో, ఉమ్మడి రాష్ట్రంలో కృషా? జలాల వినియోగంలో తెలంగాణ ప్రయోజనాలను పట్టించుకోకపోవటంతోనే ఈ పరిస్థితి వచ్చిందని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. గత పదేళ్లపాటు అధికారంలో ఉన్న కేసీఆర్ ప్రభుత్వం కృషా? జలాల్లో న్యాయంగా రావాల్సిన కోటాను సాధించటంలో దారుణంగా విఫలమైందని తెలిపారు. కృషా?పై తలపెట్టిన పాలమూరు-రంగారెడ్డి, డిండి ఎత్తిపోతల పథకాలను పెండింగ్‌లో పెట్టిందని, నీటి వాటాల విషయంలో తీరని ద్రోహం చేసిందని మండిపడ్డారు. దిగువ రాష్ట్రాల హక్కులతోపాటు నదీ వాటాల పంపిణీ న్యాయ సూత్రాల ప్రకారం కొత్తగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రానికి కృషా? జలాల్లో మొత్తంగా 904 టీఎంసీల వాటా రావాల్సి ఉందని, అందుకు అనుగుణంగా వాదనలు సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా, ఉదాసీనంగా వ్యవహరించటంతో ఏపీ ప్రభుత్వం కృషా? జలాలను అక్రమంగా తరలించుకుపోయిందని, ఆ విషయాన్ని ట్రిబ్యునల్ ముందుకు తీసుకు రావాలని చెప్పారు.

**శ్రీశైలం నిండకముందే నీటి తరలింపు** శ్రీశైలం రిజర్వాయర్ నిండకముందే పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటరీ నుంచి కృషా? జలాలను ఏపీ ఇతర బేసిన్‌లకు తరలించుకుపోతోందని సీఎం రేవంత్ చెప్పారు. రాయలసీమ ఎత్తిపోతల పథకం పూర్తి చేసుకొని అన్ని ప్రాజెక్టుల ద్వారా శ్రీశైలం నుంచి రోజుకు 10 టీఎంసీలను తరలించేలా ఏర్పాట్లు చేస్తోందని, ఎక్కడ పడితే అక్కడ కాల్వల సామర్థ్యం పెంచుకోవటంతోపాటు పట్టిసీమ, పులిచింతల, చింతలపూడి వరకు అక్రమంగా నీటిని తరలిస్తున్న అంశాలన్నీ ఆధారాలతో సహా ట్రిబ్యునల్‌కు నివేదించాలని, అందుకు సన్నద్ధంగా ఉండాలని దిశానిర్దేశం చేశారు. కృషా? నీటిని శ్రీశైలం నుంచి ఏపీ అక్రమంగా మళ్లించటంతో శ్రీశైలం, నాగార్జున సాగర్‌తోపాటు పులిచింతల వద్ద ఉన్న జల విద్యుత్తు ప్రాజెక్టులు మూత పడే ప్రమాదం ముంచుకువచ్చిందన్నారు. తక్కువ ఖర్చుతో ఉత్పత్తయ్యే జల విద్యుత్తు ఉత్పత్తికి ఏపీ చర్యలతో విఘాతం కలుగుతోందన్నారు. ఈ విషయాలనూ ట్రిబ్యునల్ దృష్టికి తీసుకెళ్లాలన్నారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com